

విశాఖలో చంద్రబాబు కుటుంబం భూదోపిడీకి తెరలేపింది

# అఖండ భూమి

AKANDA BHOOMI TELUGU DAILY

ఎడిటర్ : యం. ఈశ్వరయ్య — సంచలన దినపత్రిక



'కత్తి చంద్రబాబుది.. పొడుస్తున్నది రేవంత్‌రెడ్డి'

ప్రచురణ:కర్నూలు,ఆంధ్రప్రదేశ్ సంపుటి : 03 సంచిక : 346 ఎడిటర్ : ఎం ఈశ్వరయ్య పేజిలు : 08, ఆదివారం 01-02-2026 సెల్ : 9440912389, 9490315559 వెల రూ. 2 రూ/

Published From kurnool : Circulated at Srikakulam,VishakaPatanam,Vijayanagaram, East Godavari, West Godavari, Krishna, Guntur, Prakasam, Nellore, Chittoor, Kurnool,


## ఏపీపై ప్రత్యేక దృష్టి సారించాలి



❖పార్లమెంటులో ప్రవేశపెట్టనున్న కేంద్ర బడ్జెట్ 2026-27పై ఏపీ రాష్ట్ర గంపెడాశలు పెట్టుకుంది.

❖ఈ క్రమంలో మాజీ రాజ్యసభ సభ్యుడు విజయసాయి రెడ్డి కేంద్ర బడ్జెట్ అంశంపై సోషల్ మీడియా వేదికగా స్పందించారు.

పార్లమెంటులో ప్రవేశపెట్టనున్న కేంద్ర బడ్జెట్ 2026-27పై ఏపీ రాష్ట్ర గంపెడాశలు పెట్టుకుంది. ఈ క్రమంలో మాజీ రాజ్యసభ సభ్యుడు విజయసాయి రెడ్డి కేంద్ర బడ్జెట్ అంశంపై సోషల్ మీడియా వేదికగా స్పందించారు.ఏపీ ప్రయోజనాలను కాపాడే పలు కీలక డిమాండ్లను కేంద్ర ప్రభుత్వం ముందు ఉంచారు. రేపు ప్రవేశపెట్టనున్న బడ్జెట్ లో ఏపీపై ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు. మిగతా 2లో

## పొగడ్తలు కాదు..

# పని కావాలి

**నా వైపు నుంచి ఎలాంటి రాజకీయ సిఫార్సులు రావు**

**పనిలో అలసత్వం, నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవు**

గత ప్రభుత్వం పంచాయతీరాజ్ శాఖను పూర్తిగా నాశనం చేసింది

వేల కోట్ల ప్రజాధనాన్ని దుర్వినియోగం చేశారు

ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా అధికారులు పనిచేయాలి

"నా వైపు నుంచి ఎలాంటి రాజకీయ ఒత్తిడులు గానీ, సిఫార్సులు గానీ ఉండవు. కష్టపడి పనిచేసే అధికారులకు ఎలాంటి ఇబ్బందులు ఉండవు... ప్రతి అధికారి నిబంధనలకు లోబడి మాత్రమే పని చేయాలి" అని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, పంచాయతీరాజ్ శాఖ మంత్రి పవన్ కల్యాణ్ అధికారులకు స్పష్టం చేశారు.

పనిలో అలసత్వాన్ని, నిర్లక్ష్యాన్ని ఏ మాత్రం సహించేది లేదని, నిర్దేశిత లక్ష్యాలను చేరుకోవడంలో విఫలమైనా కఠినంగా వ్యవహరిస్తామని ఆయన గట్టిగా హెచ్చరించారు.

గత ప్రభుత్వంలో పనిచేసిన కొంతమంది అధికారులు ఇంకా పాత నాయకులతో సంబంధాలు కొనసాగిస్తున్న విషయం తమ దృష్టికి వచ్చిందని, ప్రభుత్వ పాలసీల అమలులో అలసత్వం వహిస్తే ఉపేక్షించేది లేదని తేల్చి చెప్పారు.



పంచాయతీల్లో స్వపరిపాలనకు చోటు లేకుండా చేసి, ఆర్థిక క్రమశిక్షణ లేకుండా వేల కోట్ల ప్రజాధనాన్ని దుర్వినియోగం చేసింది. జల్ జీవన్ మిషన్ లక్ష్యాలను నీరుగార్చి, రూ.4 వేల కోట్లు దుర్వినియోగం చేశారు.

"నా వైపు నుంచి ఎలాంటి రాజకీయ ఒత్తిడులు గానీ, సిఫార్సులు గానీ ఉండవు. కష్టపడి పనిచేసే అధికారులకు ఎలాంటి ఇబ్బందులు ఉండవు... ప్రతి అధికారి నిబంధనలకు మిగతా 2లో

## అంబటి వెంటనే బహిరంగ క్షమాపణ చెప్పాలి



▶▶అవి బాధ్యతారహిత, అనుచిత వ్యాఖ్యలని ఫైర్

▶▶విమర్శలు హద్దులు దాటొద్దని ప్రజాప్రతినిధులకు హితవు

ముఖ్యమంత్రి చంద్రబాబుపై మాజీ మంత్రి అంబటి రాంబాబు చేసిన వ్యాఖ్యలపై రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. అంబటి వ్యాఖ్యలు మిగతా 2లో

## కుప్పకూలిన గని.. 200 మంది దుర్మరణం

మధ్య ఆఫ్రికా దేశం కాంగోలో ఘోర ప్రమాదం చోటు చేసుకుంది.



మధ్య ఆఫ్రికా దేశం కాంగోలో ఘోర ప్రమాదం చోటు చేసుకుంది. తూర్పు ప్రాంతంలోని ప్రఖ్యాత రుబాయా కొల్టాన్ గని కుప్పకూలింది. మిగతా 2లో

## కెనడా విమానాలపై 50% టారిఫ్‌లు

కెనడాపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి టారిఫ్‌ల బాంబు పేల్చారు.




వాషింగ్టన్: కెనడాపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి టారిఫ్‌ల బాంబు పేల్చారు. అమెరికాలో విక్రయించే కెనడా విమానాలపై ఏకంగా 50 శాతం సుంకాలు మిగతా 2లో

## బహుళధ్రువ ప్రపంచం కోసం పాటుపడదాం

బ్రిటన్ ప్రధాని స్టార్మర్‌కు పిలుపునిచ్చిన జిన్‌పింగ్

వైషమ్యాలను మరచి స్నేహగీతం ఆలపించేందుకు చైనాకు విచ్చేసిన బ్రిటన్ ప్రధాని కీర్ స్టార్మర్‌కు చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్ సాదర స్వాగతం పలికారు.



బీజింగ్/లండన్: వైషమ్యాలను మరచి స్నేహగీతం ఆలపించేందుకు చైనాకు విచ్చేసిన బ్రిటన్ ప్రధాని కీర్ స్టార్మర్‌కు చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్ సాదర స్వాగతం పలికారు. బహుళ ధ్రువ ప్రపంచం కోసం మిగతా 2లో

హిందువుల ప్రాణాలు తీసేందుకే లడ్డూల్లో విష రసాయనాలు..

## వైసీపీ మహాపాపం చేసింది



❄హిందువుల ప్రాణాలతో చెలగాటమాడేందుకే ఈ కుట్ర అని సంచలన ఆరోపణ

❄వైసీపీ హయాంలో 20 కోట్ల లడ్డూలు కల్తీ నెయ్యితో తయారయ్యాయని వెల్లడి

❄రూ.250 కోట్ల అవినీతి జరిగిందని, నెయ్యిలో జంతు కొవ్వు కూడా ఉందని వ్యాఖ్య

❄జగన్, వైసీపీ నేతలు హిందూ సమాజానికి క్షమాపణ చెప్పాలని డిమాండ్

తిరుమల శ్రీవారి లడ్డూ ప్రసాదంలో ప్రాణాంతక రసాయనాలు కలిపారని, హిందువుల ప్రాణాలతో చెలగాటమాడేందుకు గత వైసీపీ ప్రభుత్వం పథకం ప్రకారమే ఈ కుట్రకు పాల్పడిందని టీటీడీ చైర్మన్ బొల్లినేని రాజగోపాల్ నాయుడు (బీఆర్ నాయుడు) సంచలన ఆరోపణలు చేశారు. మిగతా 2లో

## వాళ్లు చేసిన తప్పులే

# వెంటాడుతుంటాయి

**పెన్షన్ల ద్వారా సంక్షేమం అందిస్తున్నాం..**

**అమరావతిపై దార్శనికత.. అభివృద్ధిపై ధీమా**

**ఆరోగ్య సేవల్లో 'సంజీవని' విప్లవం**

**దాతృత్వానికి నిలువుటద్దం**

**పదేళ్లలో అమరావతి, గుంటూరు, విజయవాడ కలిసిపోతాయి: సీఎం చంద్రబాబు**

గుంటూరు జీజీహెచ్‌లో మాతాశిశు కేంద్రాన్ని ప్రారంభించిన సీఎం చంద్రబాబు

ఆర్థిక అసమానతలు తగ్గించేందుకే పీ4 కార్యక్రమాన్ని తీసుకొచ్చినట్లు వెల్లడి

రాష్ట్రవ్యాప్తంగా ప్రజల ఆరోగ్య రికార్డుల డిజిటలైజేషన్ కోసం 'సంజీవని' ప్రాజెక్టుకు శ్రీకారం

ఎంత ఎత్తుకు ఎదిగినా పుట్టిన గడ్డను మర్చిపోకుండా ప్రవాసాంధ్రులు అందిస్తున్న సేవలు ఎంతో స్ఫూర్తిదాయకమని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు.

గుంటూరు ప్రభుత్వ సమగ్ర ఆసుపత్రి (జీజీహెచ్)లో పూర్వ విద్యార్థుల సహకారంతో నిర్మించిన 'కానూరి-జింఖానా' మాతాశిశు సంరక్షణ కేంద్రాన్ని ఆయన శుక్రవారం ప్రారంభించారు.


ఈ కేంద్రం నిర్మాణం కోసం గుంటూరు మెడికల్ కాలేజీ పూర్వ విద్యార్థులు ఏకంగా రూ.100 కోట్లు విరాళంగా సమకూర్చగా, ప్రభుత్వం పరికరాలు, ఫర్నిచర్ కోసం మరో రూ.27 కోట్లు వెచ్చించింది.

'సంపాదించిన దానిలో కొంత సమాజ సేవకు కేటాయించినప్పుడు కలిగే సంతృప్తి మాటల్లో చెప్పలేనిది.

సమాజంలో ఇంకా మంచితనం మిగిలే ఉందని ప్రవాసాంధ్రులు నిరూపించారు.

సాధారణంగా దశాబ్దాల క్రితం విదేశాలకు వెళ్లి స్థిరపడిన వారు జన్మభూమిని మరచిపోతారు. కానీ మీరు చదువుకున్న కళాశాలను గుర్తుపెట్టుకుని 1981లోనే జింఖానా సంస్థను ఏర్పాటు చేసి ఇంత పెద్ద ఎత్తున సాయం చేయడం అభినందనీయం.

రాష్ట్రంలో ఆర్థిక అసమానతలను తగ్గించే లక్ష్యంతోనే తాను 'పీ4' (ప్రజా భాగస్వామ్యంతో పేదరికంపై గెలుపు) కార్యక్రమాన్ని తీసుకొచ్చానని ముఖ్యమంత్రి వివరించారు.



"గుంటూరు, మంగళగిరి, విజయవాడ కార్పొరేషన్లు కలిసిపోతాయి. 182 కిలోమీటర్ల ఔటర్ రింగ్ రోడ్డు రానుంది. అమరావతిని ప్రపంచ స్థాయి నగరంగా నిర్మించాలన్నది నా లక్ష్యం.

ఎంత ఎత్తుకు ఎదిగినా పుట్టిన గడ్డను మర్చిపోకుండా ప్రవాసాంధ్రులు అందిస్తున్న సేవలు ఎంతో స్ఫూర్తిదాయకమని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. గుంటూరు ప్రభుత్వ సమగ్ర ఆసుపత్రి (జీజీహెచ్)లో పూర్వ విద్యార్థుల సహకారంతో నిర్మించిన 'కానూరి-జింఖానా' మాతాశిశు సంరక్షణ కేంద్రాన్ని ఆయన శుక్రవారం ప్రారంభించారు. ఈ కేంద్రం నిర్మాణం కోసం గుంటూరు మెడికల్ కాలేజీ పూర్వ విద్యార్థులు మిగతా 2లో

## నేను చంద్రబాబును తిట్టలేదు.. అంబటి రాంబాబు వివరణ



⌘సీఎం చంద్రబాబుపై మాజీ మంత్రి అంబటి రాంబాబు చేసిన వివాదాస్పద వ్యాఖ్యలు తీవ్ర దుమారం రేపుతున్నాయి.

⌘నేను చంద్రబాబును తిట్టలేదు. నన్ను తిట్టారనే నేను తిరిగి తిట్టాను

⌘ఈ వ్యవహారంలో అరెస్ట్ చేసినా నాకేం ఇబ్బంది లేదు.

సీఎం చంద్రబాబుపై మాజీ మంత్రి అంబటి రాంబాబు చేసిన వివాదాస్పద వ్యాఖ్యలు తీవ్ర దుమారం రేపుతున్నాయి.తాజాగా ఈ వ్యవహారంపై అంబటి రాంబాబు వివరణ ఇచ్చారు. శనివారం మధ్యాహ్నం రాంబాబు మీడియాతో మాట్లాడుతూ.. 'నేను చంద్రబాబును తిట్టలేదు. నన్ను తిట్టారనే నేను తిరిగి తిట్టాను.ఈ వ్యవహారంలో అరెస్ట్ చేసినా నాకేం ఇబ్బంది లేదు. ఎవరికీ భయపడే వ్యక్తిని కాదు. మిగతా 2లో

## పొగాకు రైతుల సమస్యలను

# కేంద్రం దృష్టికి తీసుకెళ్తాం

**పొగాకు రైతులకు మాజీ సీఎం వైఎస్ జగన్ భరోసా**

వైఎస్ జగన్‌కు వినతి పత్రం అందిస్తున్న పొగాకు రైతులు

పొగాకు రైతుల సమస్యలను కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి హామీ ఇచ్చారు.

తాడేపల్లిలోని వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో వైఎస్ జగన్‌ను ఏలూరు జిల్లా చింతలపూడి నియోజకవర్గం జంగారెడ్డిగూడెం మండలానికి చెందిన పొగాకు రైతులు కలిశారు.



పొగాకు రైతుల సమస్యలను కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని వైఎస్సార్‌సీపీ అధినేత, మిగతా 2లో

## వృద్ధి మంత్రం.. పొదుపు సూత్రం..




కేంద్ర బడ్జెట్ 2026-27ను ప్రవేశపెట్టనున్న నిర్మలా సీతారామన్

రక్షణ, మౌలిక సదుపాయాలు, మూలధన వ్యయంపై దృష్టి సారించే అవకాశం

వృద్ధికి ఊతమిస్తూనే ఆర్థిక క్రమశిక్షణ పాటించడంపై ప్రభుత్వం దృష్టి

ప్రధాని మోదీ ప్రభుత్వంలో ఇది 15వ బడ్జెట్.. నిర్మలా సీతారామన్‌కు 9వది

కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఫిబ్రవరి 1న పార్లమెంటులో మిగతా 2లో

## 2022లోనే కల్తీపై సీఎఫ్‌టీఆర్‌ఐ

# నివేదిక ఇచ్చినా తొక్కిపెట్టారు

**దోషులను వదిలిపెట్టే ప్రసక్తే లేదు**

కల్తీ నెయ్యి వ్యవహారంలో వైసీపీ గుట్టురట్టు... ఇవిగో ఆధారాలు

టీటీడీ నెయ్యి కల్తీకి వైసీపీ ప్రభుత్వమే కారణమన్న పయ్యావుల

నెయ్యిలో జంతువుల కొవ్వు ఉన్నట్లు ఎన్డీడీబీ రిపోర్ట్ నిర్ధారించిందని వెల్లడి



తిరుమల లడ్డూ ప్రసాదం తయారీలో వాడిన నెయ్యిలో జంతువుల కొవ్వు కలిపారన్న ఆరోపణలపై ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ సంచలన విషయాలు వెల్లడించారు. ఈ కల్తీ వ్యవహారానికి పునాది వేసింది మిగతా 2లో

## కుప్పకూలిన గని.. 200 మంది దుర్మరణం

ఈ ప్రమాదంలో 200 మందికిపైగా దుర్మరణం పాలయ్యారు.ప్రాంత గవర్నర్ లుబుంబా కాంబెరే ముయిసా వెల్లడించిన వివరాల ప్రకారం.. బుధవారం గని కూలిన సమయంలో అక్కడ పనిచేస్తున్న కార్మికులు, పిల్లలు, మార్కెట్ మహిళలు మట్టిలో కూరుకుపోయారు. కొంతమంది తీవ్ర గాయాలతో బయటపడగా.. వాళ్లకు ఆసుపత్రుల్లో చికిత్స అందుతోంది. వర్షాకాలంలో నేల బలహీనంగా ఉండటమే ఈ ప్రమాదానికి కారణమని అధికారులు పేర్కొన్నారు.గవర్నర్ సలహాదారు ఒకరు వెల్లడించిన సమాచారం ప్రకారం.. ఇప్పటివరకు కనీసం 227 మంది మృతదేహాలను బయటకు తీశారు. సహాయక చర్యలు కొనసాగుతున్నందున ఆ సంఖ్య మరింత పెరిగేలా కనిపిస్తోంది.రుబాయా గని ప్రపంచంలో సుమారు 15 శాతం కొల్టాన్ ఉత్పత్తి చేస్తుంది. ఈ ఖనిజాన్ని టాంటాలమ్‌గా మార్చి మొబైల్ ఫోన్లు, కంప్యూటర్లు, ఏరోస్పేస్ భాగాలు, గ్యాస్ టర్బైన్లు వంటి ఆధునిక సాంకేతిక పరికరాల్లో విస్తృతంగా ఉపయోగిస్తారు. అయితే ఈ మైన్‌లో తవ్వకాలకు మెషిన్ల సాయం తీసుకోకుండా.. స్థానికులకు డాలర్ల ఎర వేసి జరిపిస్తుంటారు. ఈ క్రమంలో తరచూ ప్రమాదాల బారిన పడుతుంటారు.2024 నుండి ఈ గని ఎఎఫ్‌సీ/ఎం23 అనే రెబల్ గ్రూప్ ఆధీనంలో ఉంది. ఐక్యరాజ్యసమితి ప్రకారం, ఈ గ్రూప్ గని సంపదను దోచుకొని తమ తిరుగుబాటుకు నిధులు సమకూర్చుకుంటోంది.

## కెనడా విమానాలపై 50% టారిఫ్‌లు

బాదుతానని ప్రకటించారు. తన సోషల్ మీడియా వేదిక ట్రూత్‌సోషల్ పోస్టులో ఈ మేరకు పేర్కొన్నారు. జార్జియాకు చెందిన అమెరికా కంపెనీ గల్ఫ్‌స్ట్రీమ్ ఏరోస్పేస్‌కు చెందిన జెట్ విమానాలను సర్టిఫై చేసేందుకు కెనడా నిరాకరించిందంటూ ఆయన ఈ మేరకు బెదిరింపులకు దిగారు.కెనడా నిర్ణయానికి ప్రతిచర్యగా బొంబార్డియర్‌తో పాటు ఆ దేశానికి చెందిన అన్ని కంపెనీల విమానాలనూ తాము కూడా డీసర్టిఫై చేస్తామని హెచ్చరించారు. బొంబార్డియర్ విమానాల గుర్తింపు రద్దు తక్షణం అమల్లోకి వస్తుందని కూడా ప్రకటించారు. బొంబార్డియర్, గల్ఫ్‌స్ట్రీమ్ ఒకరకంగా ఆగర్భ శత్రువులు. ట్రంప్ ప్రకటనపై మాంట్రియల్‌కు చెందిన బొంబార్డియర్ కంపెనీ వెంటనే స్పందించింది. ఆయన హెచ్చరికలపై కెనడా ప్రభుత్వంతో చర్చిస్తున్నట్టు చెప్పింది.కెనడాపై కొంతకాలంగా ట్రంప్ కత్తులు నూరుతున్నారు. ముఖ్యంగా కెనడా ప్రధాని మార్క్ కార్నీకి, ఆయనకు నడుమ సంబంధాలు బాగా బెడిసికొట్టాయి. కార్నీని ట్రంప్ తరచూ 'కెనడా గవర్నర్' అని సంబోధిస్తూ హేళన చేస్తున్నారు.

## బహుళధ్రువ ప్రపంచం కోసం పాటుపడదాం

సమష్టిగా పాటుప డదామని స్టార్మర్‌కు జిన్‌పింగ్ పిలుపు నిచ్చారు. ఎనిమిదేళ్ల తర్వాత బ్రిటన్ ప్రధాని ఒకరు చైనాలో పర్యటించడం ఇదే తొలిసారి. గురువారం బీజింగ్‌లోని గ్రేట్ హాల్ ఆఫ్ పీపుల్‌లో ఇరునేతలు సమావేశమై ద్వైపాక్షిక చర్చలు జరిపారు. ఈ సందర్భంగా జిన్‌పింగ్ మాట్లాడారు."అన్ని దేశాలు కట్టుబాటు చూపినప్పుడే అంతర్జాతీయ చట్టాలు అత్యంత ప్రభావవంతంగా అమలవు తాయి. ప్రధా నమైన దేశాలు ఈ కట్టుబాటు విషయంలో ముందుండి ఇతర దేశాలకు ఆదర్శప్రాయంగా ఉండాలి. ఆ దేశాలే కట్టుతప్పితే ఇక ప్రపంచంలో ఆటవిక పాలనే రాజ్యమేలుతుంది" అని పరోక్షంగా ట్రంప్ వైఖరిని జిన్‌పింగ్ తూ ర్పారబట్టారు. " చైనా ఏ స్థాయిలో ఎదిగినా సరే ప్రపంచంలోని ఏ దేశానికి ప్రమాదకరంగా పరిణమించబోదు" అని జిన్‌పింగ్ స్పష్టంచేశారు.

## హిందువుల ప్రాణాలు తీసేందుకే లడ్డూల్లో విష రసాయనాలు.. వైసీపీ మహాపాపం చేసింది

స్పెషల్ ఇన్వెస్టిగేషన్ టీమ్ (సిట్) దాఖలు చేసిన ఫైనల్ చార్జ్‌షీట్‌తో ఈ బండారం బట్టబయలైందని, ఇది స్లో పాయిజన్ ఇచ్చి హిందువులను హతమార్చే ప్రయత్నమేనని ఆయన తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. కల్తీ నెయ్యితో లడ్డూలు తయారుచేసి మహాపాపానికి ఒడిగట్టిన వైఎస్ జగన్, వైసీపీ నేతలు హిందూ సమాజానికి తక్షణమే క్షమాపణ చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు.ఆయన మీడియాతో మాట్లాడుతూ, సిట్ నివేదికలో తమకు క్లీన్‌చిట్ వచ్చిందని వైసీపీ నేతలు సిగ్గులేకుండా ప్రచారం చేసుకుంటున్నారని మండిపడ్డారు. వాస్తవానికి, 2019 నుంచి 2024 మధ్య కాలంలో టీటీడీకి సరఫరా అయిన సుమారు 60 లక్షల కిలోల నెయ్యి కల్తీ అని సిట్ చార్జ్‌షీట్‌లో స్పష్టంగా పేర్కొందని తెలిపారు. ఈ రూ.250 కోట్ల విలువైన కల్తీ నెయ్యితో సుమారు 20 కోట్ల లడ్డూలను తయారు చేసి భక్తులకు పంపిణీ చేశారని, కోట్ల మంది హిందువుల మనోభావాలను దారుణంగా దెబ్బతీశారని ఆవేదన వ్యక్తం చేశారు. ఉత్తరాఖండ్‌కు చెందిన బోలే బాబా ఆర్గానిక్ డెయిరీ అనే సంస్థకు కనీస పాల సేకరణ సామర్థ్యం లేకపోయినా, కేవలం ఒకరిద్దరికి లబ్ధి చేకూర్చేందుకే నిబంధనలు మార్చి కాంట్రాక్ట్ కట్టబెట్టారని ఆరోపించారు."చుక్క పాలు లేకుండా లక్షల కిలోల నెయ్యి ఎలా వస్తుంది? పామాయిల్, ప్రాణాంతక రసాయనాలు, జంతు కొవ్వు (టాలో) కలిపి సింథటిక్ నెయ్యి తయారు చేసి శ్రీవారి ప్రసాదంలో వాడారు. ఎన్‌డీడీబీ (చీణణదీ) నివేదికతో పాటు సిట్ రిపోర్ట్‌లోనూ నెయ్యిలో జంతు కొవ్వు ఉన్నట్లు స్పష్టంగా ఉంది. ఇది హిందువులపై జరిగిన దాడి కాదా?" అని బీఆర్ నాయుడు ప్రశ్నించారు. ఈ కుట్ర వెనుక వైసీపీ పెద్దల హస్తం ఉందని, అన్యమతస్థులు తిరుమల ప్రతిష్ఠను దిగజార్చేందుకు ప్రయత్నించగా, గత పాలకులు వారికి సహకరించారని ఆరోపించారు.

## నేను చంద్రబాబును తిట్టలేదు.. అంబటి రాంబాబు వివరణ

ఈ కేసులో ముందస్తు బెయిల్ కూడా తీసుకోను. కానీ నా టైం వచ్చినప్పుడు ఎవరినీ వదలను.చంద్రబాబుపై తప్పకుండా ప్రతీకారం తీర్చుకుంటా. నాపై దాడి చేసేందుకు టీడీపీ శ్రేణులు వచ్చినా పోలీసులు అడ్డుకోలేదు. ఇదంతా దృష్టిలో పెట్టుకుంటాను' అని అంబటి రాంబాబు సంచలన వ్యాఖ్యలు చేశారు. మరోవైపు అంబటి రాంబాబుపై మంత్రి పార్థసారథి, టీడీపీ సీనియర్ నేత వర్ల రామయ్య ఆగ్రహం వ్యక్తం చేశారు.సీఎం చంద్రబాబు తండ్రిని ఉద్దేశించి అంబటి చేసిన వ్యాఖ్యలు అత్యంత దుర్మార్గమని పార్థసారథి విమర్శించారు. అంబటి రాంబాబు వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించే పరిస్థితి ఏర్పడింది. బేషరతుగా రాంబాబు క్షమాపణలు చెప్పాలి అని డిమాండ్ చేశారు.వాళ్లను దేవుడు కరుణించినా.. తాము వదిలిపెట్టమని మాజీ మంత్రి అంబటి రాంబాబు(హెచ్చరించారు. తిరుమల లడ్డూ నెయ్యి లో జంతువుల కొవ్వు కలవలేదని కోర్టుకు సీబీఐ నివేదిక సమర్పించిన నేపథ్యంలో సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పై ఆయన ఆగ్రహం వ్యక్తం చేవారు.చంద్రబాబు అవినీతిలో పవన్ కల్యాణ్‌కు భాగం లేదని చెప్పగలరా అని ప్రశ్నించారు. పవన్ వేషాలు సినిమాల్లో చూపించాలని, రాజకీయాల్లో కాదన్నారు. .

## ఏపీపై ప్రత్యేక దృష్టి సారించాలి

ముఖ్యంగా రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు వెన్నెముకగా ఉన్న వరి, పొగాకు, కోకో పండించే రైతులకు ప్రత్యేక ఉపశమన చర్యలు ప్రకటించాలని విన్నవించారు.మౌలిక సదుపాయాలపరంగా విశాఖపట్నం, విజయవాడ మెట్రో ప్రాజెక్టులకు భారీగా గ్రాంట్లు కేటాయించాలని సూచించారు. అలాగే ఏపీని సమీప మెట్రో నగరాలతో అనుసంధానించేలా హై-స్పీడ్ రైలు కనెక్టివిటీని ఏర్పాటు చేయాలని విజయసాయి రెడ్డి డిమాండ్ చేశారు. వీటితో పాటు రాష్ట్రంలో నిరుద్యోగ సమస్యను రూపుమాపి, ఆర్థిక వృద్ధిని వేగవంతం చేసేందుకు కొత్త కేంద్ర ప్రభుత్వ సంస్థలను (జవత్‌తీుశ్రీ ×అర్‌ఱబ్‌ఱశీఅం) స్థాపించాలని కోరారు. విభజన హామీల అమలుతో పాటు రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధికి ఈ బడ్జెట్ కీలకం కావాలని ఆయన ఆకాంక్షించారు. ఈ మేరకు చదీబఎన్ర్తవ్‌2026 హ్యాష్‌ట్యాగ్‌తో ఆయన చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారాయి.

## అంబటి వెంటనే బహిరంగ క్షమాపణ చెప్పాలి

అత్యంత అనుచితంగా, బాధ్యతారహితంగా ఉన్నాయని ఆయన మండిపడ్డారు. ముఖ్యమంత్రి పదవిలో ఉన్న వ్యక్తిపై బూతు మాటలతో దూషణలకు దిగడం ప్రజాస్వామ్య విరుద్ధమని అన్నారు.అంబటి రాంబాబు తన వ్యాఖ్యలను తక్షణమే వెనక్కి తీసుకుని, ముఖ్యమంత్రికి బహిరంగంగా క్షమాపణ చెప్పాలని మంత్రి ఆనం డిమాండ్ చేశారు. రాజకీయాల్లో విమర్శలు హద్దులు దాటితే ప్రజలు ఏమాత్రం సహించరని హెచ్చరించారు. ప్రజాప్రతినిధులు తమ మాటల పట్ల సంయమనం పాటించాల్సిన అవసరం ఎంతైనా ఉందని హితవు పలికారు.ముఖ్యమంత్రి చంద్రబాబు వ్యక్తిత్వాన్ని కించపరిచేలా ఉన్న ఇలాంటి వ్యాఖ్యలను తెలుగుదేశం పార్టీ తీవ్రంగా ఖండిస్తోందని ఆనం రామనారాయణ రెడ్డి స్పష్టం చేశారు. రాజకీయ ప్రత్యర్థులపై విమర్శలు చేసేటప్పుడు హుందాతనాన్ని పాటించడం అందరి బాధ్యత అని ఆయన సూచించారు.

## విశాఖలో చంద్రబాబు కుటుంబం భూదోపిడీకి తెరలేపింది

విశాఖలోని గీతం యూనివర్సిటీ భూములపై వైసీపీ శ్రేణులు నిరసన కార్యక్రమాన్ని చేపట్టాయి. జీవీఎంసీ ధర్నాచౌక్ వద్ద శాంతియుతంగా నిరసనలు చేపట్టారు. గీతం యూనివర్సిటీ భూదోపిడీని అరికట్టాలని ఈ సందర్భంగా వైసీపీ నేతలు, కార్యకర్తలు నినాదాలు చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో బొత్స సత్యనారాయణ, గుడివాడ అమర్నాథ్, కన్నబాబు తదితర నేతలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బొత్స మాట్లాడుతూ... చంద్రబాబు, ఆయన కుటుంబం విశాఖలో భూదోపిడీకి తెరలేపిందని అన్నారు. అధికారం ఉందని భూదోపిడీ చేస్తే పేద కుటుంబాల తరపున తాము పోరాటం చేస్తామని హెచ్చరించారు. ప్రజా వ్యతిరేక పనులను తాము ఎట్టి పరిస్థితుల్లో సహించబోమని అన్నారు. ప్రజల ఆస్తులను కాపాడటమే లక్ష్యంగా ఈ నిరసన కార్యక్రమాన్ని చేపట్టామని తెలిపారు.

## 'కత్తి చంద్రబాబుది.. పొడుస్తున్నది రేవంత్‌రెడ్డి'

కేసీఆర్ హయాంలో తెలంగాణ అద్భుత ప్రగతి సాధించిందని ఆర్థిక సర్వే చెప్పిందని మాజీ మంత్రి, బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు అన్నారు. శుక్రవారం ఆయన తెలంగాణ భవన్‌లో మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా 17 లక్షల ఎకరాలకు పైగా ఆయకట్టు స్థిరీకరణ జరిగిందన్నారు. ఢిల్లీలో జరుగుతున్న ఇరు రాష్ట్రాల అధికారుల సమావేశం తెలంగాణకు మరణ శాసనం అంటూ హరీశ్ వ్యాఖ్యానించారు. ??కత్తి చంద్రబాబుది.. పొడుస్తున్నది రేవంత్‌రెడ్డి. తక్షణమే ఢిల్లీలో అధికారుల మీటింగ్‌ను రాష్ట్ర ప్రభుత్వం బాయ్ కాట్ చేయాలి" అని హరీశ్‌రావు డిమాండ్

# పేదల అభ్యున్నతి కోసం పీ4ను అమలు చేస్తున్నా

ఏకంగా రూ.100 కోట్లు విరాళంగా సమకూర్చగా, ప్రభుత్వం పరికరాలు, ఫర్నిచర్ కోసం మరో రూ.27 కోట్లు వెచ్చించింది.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో చంద్రబాబు మాట్లాడుతూ, "సంపాదించిన దానిలో కొంత సమాజ సేవకు కేటాయించినప్పుడు కలిగే సంతృప్తి మాటల్లో చెప్పలేనిది. సమాజంలో ఇంకా మంచితనం మిగిలే ఉందని ప్రవాసాంధ్రులు నిరూపించారు. సాధారణంగా దశాబ్దాల క్రితం విదేశాలకు వెళ్లి స్థిరపడిన వారు జన్మభూమిని మరచిపోతారు. కానీ మీరు చదువుకున్న కళాశాలను గుర్తుపెట్టుకుని 1981లోనే జింఖానా సంస్థను ఏర్పాటు చేసి ఇంత పెద్ద ఎత్తున సాయం చేయడం అభినందనీయం. భవన నిర్మాణంతో పాటు, భవిష్యత్తులో దాని నిర్వహణకు ఆటంకాలు రాకుండా బ్యాంకులో కొంత సొమ్ము డిపాజిట్ చేయడం మీ ముందుచూపునకు నిదర్శనం" అని ప్రశంసించారు.రాష్ట్రంలో ఆర్థిక అసమానతలను తగ్గించే లక్ష్యంతోనే తాను 'పీ4' (ప్రజా భాగస్వామ్యంతో పేదరికంపై గెలుపు) కార్యక్రమాన్ని తీసుకొచ్చానని ముఖ్యమంత్రి వివరించారు. "కేంద్ర ప్రభుత్వం రహదారులు, విమానాశ్రయాల వంటి మౌలిక సదుపాయాల కోసం పీ4 మోడల్‌ను ప్రోత్సహిస్తోంది. కానీ నేను పేదల అభ్యున్నతి కోసం పీ4ను అమలు చేస్తున్నాను. పేదలు సంపాదించే స్థాయికి చేరితేనే సమాజంలో ఆర్థిక వ్యత్యాసాలు తగ్గుతాయి. చదువు అనేది ఒక గేమ్ ఛేంజర్. అంబేద్కర్, అబ్దుల్ కలాం వంటి మహనీయులు ఆర్థిక సాయంతోనే ఉన్నత స్థాయికి చేరారు. పీ4 కార్యక్రమం ద్వారా ఇప్పటికే 10.42 లక్షల మందిని లక్షా 2 వేల మంది దాతలు దత్తత తీసుకున్నారు. ప్రవాసాంధ్రులు కూడా ఈ కార్యక్రమంలో భాగస్వాములై పేదలకు అండగా నిలవాలి" అని పిలుపునిచ్చారు.రానున్న పదేళ్లలో గుంటూరు, అమరావతి ప్రాంతాల రూపురేఖలు పూర్తిగా మారిపోతాయని చంద్రబాబు ధీమా వ్యక్తం చేశారు. "గుంటూరు, మంగళగిరి, విజయవాడ కార్పొరేషన్లు కలిసిపోతాయి. 182 కిలోమీటర్ల ఔటర్ రింగ్ రోడ్డు రానుంది. అమరావతిని ప్రపంచ స్థాయి నగరంగా నిర్మించాలన్నది నా లక్ష్యం. ఒకప్పుడు సైబరాబాద్ నిర్మించాం, ఇప్పుడు అమరావతిలో 'క్వాంటమ్ వ్యాలీ'కి శ్రీకారం చుడుతున్నాం. 2047 నాటికి స్వర్ణాంధ్ర లక్ష్య సాధనతో ముందుకు వెళుతున్నాం" అని అన్నారు. 1995లో తాను ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు విద్యుత్ సంస్కరణలు తీసుకొచ్చామని, నేడు దేశం విద్యుత్ రంగంలో అగ్రగామిగా నిలవడం గర్వకారణమని పేర్కొన్నారు.టెక్నాలజీని ఉపయోగించి పేదలకు నాణ్యమైన వైద్య సేవలు అందించే లక్ష్యంతో 'సంజీవని' ప్రాజెక్టును ప్రారంభించామని చంద్రబాబు తెలిపారు. "ఈ ప్రాజెక్టు ద్వారా ప్రజలందరి ఆరోగ్య రికార్డులను డిజిటలైజ్ చేస్తాం. ఇప్పటికే కుప్పంలో పైలట్ ప్రాజెక్టు పూర్తయింది. త్వరలోనే రాష్ట్రవ్యాప్తంగా విస్తరించి దేశానికే ఆదర్శంగా నిలుస్తాం. 2026 నాటికి 72 లక్షల మంది రోగుల డేటాను సేకరించి, రియల్ టైమ్ మానిటరింగ్ చేస్తాం. త్వరలో ఎయిర్ అంబులెన్సులు, 2026 నాటికి డ్రోన్ అంబులెన్సులు తీసుకురావాలని లక్ష్యంగా పెట్టుకున్నాం" అని వివరించారు.గుంటూరు మెడికల్ కాలేజీ పూర్వ విద్యార్థుల దాతృత్వాన్ని ముఖ్యమంత్రి ప్రత్యేకంగా అభినందించారు. 2.69 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో 5 అంతస్తులుగా నిర్మించిన ఈ కేంద్రంలో మొత్తం 600 పడకలు ఉన్నాయి. కేంద్ర మంత్రి, గుంటూరు ఎంపీ పెమ్మసాని చంద్రశేఖర్ రూ.80 కోట్ల వరకు విరాళాలు సేకరించడంలో కీలక పాత్ర పోషించారని తెలిపారు. డాక్టర్ గవిని ఉమాదేవి (రూ.22 కోట్లు), నళిని-వెంకట్ తేళ్ల (రూ.8 కోట్లు) సహా పలువురు దాతలు భారీగా విరాళాలు అందించారు. నాట్కో ఫార్మా కూడా వివిధ అవసరాల కోసం కోట్లాది రూపాయలు ఖర్చు చేసిందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, రాష్ట్ర మంత్రి సత్యకుమార్, పలువురు ఎమ్మెల్యేలు, అధికారులు పాల్గొన్నారు. తెలంగాణ రాష్ట్రం సర్వతో ముఖంగా ఎదగాలన్న ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం విద్య, వైద్యం, ఉపాధి పై ప్రత్యేక దృష్టిని పెట్టిందని తెలిపారు. ప్రతి ఒక్క అసెంబ్లీ నియోజకవర్గంలో ఒక్కొక్క పాఠశాలను 25 ఎకరాల ప్రాంగణంలో రూ.200 కోట్ల రూపాయలతో అత్యాధునిక సౌకర్యాలతో రూపకల్పన చేసి నిర్మిస్తున్నామని పేర్కొన్నారు. మారుతున్న సాంకేతికతకు అనుగుణంగా స్కిల్ డెవలప్మెంట్ సెంటర్లను ఏర్పాటు చేసి పరిశ్రమల యజమాన్యాలకు అవసరమైన విధంగా నిరుద్యోగ యువతకు శిక్షణ ఇచ్చి ఉపాధి కల్పిస్తామని తెలిపారు.

# పొగడ్తలు కాదు.. పని కావాలి: పవన్ కల్యాణ్

లోబడి మాత్రమే పని చేయాలి" అని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, పంచాయతీరాజ్ శాఖ మంత్రి పవన్ కల్యాణ్ అధికారులకు స్పష్టం చేశారు. పనిలో అలసత్వాన్ని, నిర్లక్ష్యాన్ని ఏ మాత్రం సహించేది లేదని, నిర్దేశిత లక్ష్యాలను చేరుకోవడంలో విఫలమైనా కఠినంగా వ్యవహరిస్తామని ఆయన గట్టిగా హెచ్చరించారు. గత ప్రభుత్వంలో పనిచేసిన కొంతమంది అధికారులు ఇంకా పాత నాయకులతో సంబంధాలు కొనసాగిస్తున్న విషయం తమ దృష్టికి వచ్చిందని, ప్రభుత్వ పాలసీల అమలులో అలసత్వం వహిస్తే ఉపేక్షించేది లేదని తేల్చి చెప్పారు.ప్రజల సంతోషం, సంక్షేమమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని, ప్రభుత్వ ఆశయాలను ప్రజలకు చేరవేయడంలో అధికారులు చిత్తశుద్ధితో, జవాబుదారీతనంతో వ్యవహరించాలని పవన్ కల్యాణ్ కోరారు. విశాఖపట్నం కలెక్టరేట్‌లో ఉత్తరాంధ్ర జిల్లాలకు చెందిన పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, ఆర్ డబ్ల్యూ ఎస్, ఇంజినీరింగ్ విభాగాల అధికారులతో ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధి హామీ పథకం, పల్లెపండగ 1.0, 2.0, జల్ జీవన్ మిషన్ వంటి పథకాల పురోగతిపై ఆరా తీశారు. లక్ష్యాలను ఎందుకు పూర్తి చేయలేకపోయారనే దానిపై అధికారుల నుంచి వివరణ తీసుకున్నారు.ఈ సందర్భంగా పవన్ మాట్లాడుతూ, "కూటమి ప్రభుత్వం ప్రతి అడుగులో ప్రజలకు మంచి చేయాలన్న లక్ష్యంతో ఉంది. నాకు చప్పట్లు, పొగడ్తలు అవసరం లేదు. పని మాత్రమే కావాలి. ఉన్నత స్థాయి అధికారి నుంచి ఫీల్డ్ అసిస్టెంట్ వరకు ప్రతి ఒక్కరు నిబద్ధతతో పనిచేయాలి" అని అన్నారు.గత ప్రభుత్వంపై ఆయన తీవ్రస్థాయిలో విమర్శలు చేశారు. "గత ప్రభుత్వం పంచాయతీరాజ్ వ్యవస్థను పూర్తిగా నిర్వీర్యం చేసింది. పంచాయతీల్లో స్వపరిపాలనకు చోటు లేకుండా చేసి, ఆర్థిక క్రమశిక్షణ లేకుండా వేల కోట్ల ప్రజాధనాన్ని దుర్వినియోగం చేసింది. జల్ జీవన్ మిషన్ లక్ష్యాలను నీరుగార్చి, రూ.4 వేల కోట్లు దుర్వినియోగం చేశారు. పనులు చేసినట్టు రికార్డులు సృష్టించారు గానీ, ఒక్క ఇంటికి కూడా నీరు ఇచ్చిన దాఖలాలు లేవు" అని ఆరోపించారు. గత ప్రభుత్వం చేసిన తప్పులను సరిదిద్దుకుంటూ, వ్యవస్థలను బలోపేతం చేస్తూ ముందుకు వెళుతున్నామని తెలిపారు.పంచాయతీరాజ్ శాఖను ప్రభావవంతమైన శాఖగా తీర్చిదిద్దేందుకు సంస్కరణలు అమలు చేస్తున్నామని, ఏళ్ల తరబడి పెండింగ్‌లో ఉన్న 10 వేల ప్రమోషన్లను ఎలాంటి ప్రలోభాలకు తావులేకుండా పూర్తి చేసి తమ చిత్తశుద్ధిని చాటుకున్నామని పవన్ గుర్తుచేశారు. ఉమ్మడి కడప జిల్లాలో ఓ ఎంపీడీవోపై దాడి జరిగితే స్వయంగా వెళ్లి భరోసా ఇచ్చామని, ఉద్యోగులకు ఏ కష్టం వచ్చినా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో రాష్ట్ర అభివృద్ధికి ఎంతో కష్టపడుతున్నామని, కేంద్రం నుంచి నిధులు సాధిస్తున్నామని, తమ కష్టానికి సార్థకత చేకూరేలా అధికారులు పనిచేయాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో విశాఖ దక్షిణ ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ యాదవ్, ఉపాధి హామీ పథకం డైరెక్టర్ షణ్ముఖ్ కుమార్, విశాఖపట్నం కలెక్టర్ డా. ఎ. మల్లికార్జున, వివిధ శాఖల రాష్ట్ర, జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.'ప్రజలు ఎన్నో ఆశలతో కూటమిని గెలిపించారు. వారి ఆకాంక్షలకు అనుగుణంగా మేమంతా పని చేస్తున్నాం. ప్రతి అడుగులో ప్రజలకు మంచి చేయాలన్న తపనతో ముందుకు వెళ్తున్నాం.ప్రభుత్వం చేయాలనుకున్న మంచిని ప్రజలకు చేరువ చేసేందుకు అధికారులు చిత్తశుద్ధితో బాధ్యతలు నిర్వర్తించాల'ని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటిసరఫరా శాఖల మంత్రి పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. పంచాయతీరాజ్ శాఖను ప్రభావవంతమైన శాఖగా తీర్చిదిద్దాలన్న లక్ష్యంతో ముందుకు వెళు ్తున్నాం.. ప్రతి అడుగులో పాదర్శకత, జవాబుదారీతనంతో పని చేస్తున్నాం.. ఇందుకు ఉద్యోగులకు కూడా అన్ని విధాలా అండగా నిలుస్తున్నామని చెప్పారు. ఉద్యోగులు కూడా అంతే చిత్తశుద్ధి, జవాబుదారీతనంతో పని చేయాలని ఆశిస్తున్నామన్నారు. అలసత్వం, అవినీతికి తావులేకుండా ప్రతి ఒక్కరూ పని చేయాలని నిర్దేశం చేశారు. శుక్రవారం విశాఖ కలెక్టరేట్‌లో ఉత్తరాంధ్ర జిల్లాలకు చెందిన పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ, ఇంజినీరింగ్ విభాగం, గ్రామీణ నీటి సరఫరా విభాగం అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఉపాధి హామీ పథకం కింద పల్లెపండగ 1.0, పల్లెపండగ 2.0, అడవితల్లి బాట, జల్ జీవన్ మిషన్ తదితర విభాగాల్లో ఇప్పటి వరకు జరిగిన పనులపై ఆరా తీశారు. గత ఏడాది నిర్దేశిత లక్ష్యాలను పూర్తి చేశారా? లేదా? పూర్తి చేయకపోతే కారణాలు ఏంటి? అనే అంశాలపై అధికారుల నుంచి వివరణ తీసుకున్నారు.ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ మాట్లాడుతూ "కూటమి ప్రభుత్వం ప్రతి అడుగులో ప్రజలకు మంచి చేయాలన్న లక్ష్యంతో పని చేస్తుంది. గత ప్రభుత్వం పంచాయతీరాజ్ వ్యవస్థను పూర్తిగా నిర్వీర్యం చేసింది. పంచాయతీల్లో స్వపరిపాలనకు చోటు లేకుండా చేసింది. ఆర్థిక క్రమశిక్షణ లేకుండా విచ్చలవిడితనంతో ఇష్టారాజ్యంగా నిధులు దారి మళ్లించింది.

# పొగాకు రైతుల సమస్యలను కేంద్రం దృష్టికి తీసుకెళ్తాం

మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి హామీ ఇచ్చారు. తాడేపల్లిలోని వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో వైఎస్ జగన్‌ను ఏలూరు జిల్లా చింతలపూడి నియోజకవర్గం జంగారెడ్డిగూడెం మండలానికి చెందిన పొగాకు రైతులు కలిశారు. కేంద్ర ప్రభుత్వం వర్జీనియా పొగాకు, సిగరెట్లపై విధించిన అధిక ఎక్సైజ్ డ్యూటీ, జీఎస్టీ పెంపు వల్ల పొగాకు రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వైఎస్ జగన్ దృష్టికి రైతులు తీసుకొచ్చారు. దీనివల్ల పొగాకుకు డిమాండ్ తగ్గి, ధరలు పడిపోతాయని, కొనుగోళ్లు తగ్గి, తమ జీవనోపాధి దెబ్బతింటుందని రైతులు ఆందోళన చెందుతున్నారని వివరించారు.ఇప్పటికే పలు జిల్లాల్లో పొగాకు రైతులు నిరసనలు చేపడుతూ, పన్నులు తగ్గించాలని కేంద్రానికి విజ్ఞప్తి చేస్తున్నారని తెలిపారు. తమ సమస్యల పరిష్కారానికి చొరవ చూపాలని వారు వైఎస్ జగన్‌కు వినతిపత్రం అందజేశారు. పొగాకు రైతులు ఎదుర్కొనే ఆర్థిక సంక్షోభాన్ని, వారిలో నెలకొన్న ఆందోళనలను వైఎస్సార్‌సీపీ... కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి మేలు జరిగేలా చూస్తుందని వైఎస్ జగన్ భరోసా ఇచ్చారు. ప్రస్తుతం జరుగుతున్న పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల్లోనే వైఎస్సార్‌సీపీ ఎంపీలు ఈ అంశాన్ని చర్చిస్తారని తెలిపారు.వైఎస్ జగన్‌ను కలిసిన వారిలో వైఎస్సార్‌సీపీ చింతలపూడి నియోజకవర్గ ఇన్‌చార్జి కంభం విజయరాజు, ఎన్‌ఎల్‌ఎస్ వర్జీనియా పొగాకు రైతు సంఘం అధ్యక్షుడు సత్రం వెంకటరావు, ఉపాధ్యక్షుడు అట్లూరి సతీష్, సెక్రటరీ సత్యనారాయణ, రైతు నాయకులు సత్తెనపల్లి వీర్రాజు, వైఎస్సార్‌సీపీ మచిలీపట్నం పార్లమెంట్ నియోజకవర్గ పరిశీలకుడు జెట్టి గుర్నాథరావు తదితరులు ఉన్నారు.జాతిపిత మహాత్మా గాంధీకి వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నివాళులర్పించారు. "సత్యం తాత్కాలికంగా ఓడినట్టుగా కనిపించవచ్చు.. కానీ ఎప్పటికీ ఓడదు" అని చెప్పడమే కాక.. తన చివరి శ్వాస వరకు సత్యానికే అంకితమైన జీవితాన్ని గడిపిన మహనీయుడు మహాత్మా గాంధీ. నేడు జాతిపిత వర్ధంతి సందర్భంగా ఆయనకు మనస్ఫూర్తిగా నివాళులు" అంటూ వైఎస్ జగన్ ట్వీట్ చేశారు.వైఎస్సార్‌సీపీ ప్రధాన కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డికి కూటమి ప్రభుత్వం పెట్టిన అక్రమ మద్యం కేసులో ఊరట లభించిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో ఇవాళ ఆయన పార్టీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డిని కలిశారు. తాడేపల్లిలోని వైఎస్ జగన్ నివాసానికి చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి వెళ్లారు. తనపై టీడీపీ ప్రభుత్వం పెట్టిన అక్రమ కేసు, తన కుటుంబ సభ్యులను కేసులతో వేధించిన తీరును జగన్‌కు వివరించారు. కష్టకాలంలో తనకు అండగా నిలిచినందుకు కృతజ్ఞతలు తెలియజేశారు. తప్పుడు కేసులపై ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, చట్టపరంగా ఎదుర్కొందామని వైఎస్ జగన్ చెవిరెడ్డికి భరోసా ఇచ్చారు. ప్రజల పక్షాన పోరాడే క్రమంలో ఇలాంటి వేధింపులు తప్పవని.. వాటిని ధీటుగా ఎదుర్కొంటూ ప్రజలకు అండగా నిలుద్దామని.. ఈ విషయంలో పార్టీ నాయకులు, క్యాడర్ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని చెవిరెడ్డితో జగన్ అన్నారు. చెవిరెడ్డి వెంట ఆయన కుమారులు మోహిత్‌రెడ్డి, హర్షిత్‌రెడ్డిలు ఉన్నారు.అక్రమ మద్యం కేసులో.. ప్రధాన నిందితుడు రాజ్ కేసిరెడ్డి ద్వారా ముడుపులు అందుకుని, వాటిని అసెంబ్లీ ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ అభ్యర్థుల కోసం ఖర్చు చేశారంటూ చంద్రబాబు నాయుడు వేసిన సిట్ అభియోగాలు మోపింది. ఈ క్రమంలో కిందటి ఏడాది జూన్ 17న బెంగళూరులో చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డిని అరెస్ట్ చేసింది. అయితే విచారణలో ఆయన పాత్రపై ఎలాంటి ఆధారాలు చూపించలేకపోయింది. దీంతో సుమారు 226 రోజులపాటు విజయవాడ జైల్లో రిమాండ్ ఖైదీగా గడిపిన చెవిరెడ్డిని విడుదల చేయాలంటూ గురువారం(జనవరి 29న) ఏపీ హైకోర్టు బెయిల్ మంజూరు చేసింది. ప్రభుత్వం కృషి చేస్తోందని అన్నారు. శుక్రవారం అస్సాం రాష్ట్రం ధెమాజీ జిల్లాలో మిసింగ్ తెగ ప్రజల యువజన వేడుక ముగింపు కార్యక్రమానికి అమిత్ షా ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. అనంతరం దిబ్రూగఢ్‌లో పర్యటించారు. రూ.1,715 కోట్ల విలువైన పలు అభివృద్ధి ప్రాజెక్టులు ప్రారంభించారు. ఈ సందర్భంగా బహిరంగ సభలో ప్రసంగించారు.చొరబాటుదార్ల నుంచి రాష్ట్రానికి పూర్తిస్థాయిలో విముక్తి లభించాలంటే రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీకి ఓటు వేయాలని ప్రజలకు పిలుపునిచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వ నిర్వాకాల వల్ల ఇక్కడ చొరబాటుదార్ల సంఖ్య ఏకంగా 64 లక్షలకు చేరుకుందని ఆందోళన వ్యక్తంచేశారు. ఏడు జిల్లాల్లో వారే మెజార్టీగా ఉన్నారని చెప్పారు. ఈ ధోరణి మారాలంటే బీజేపీని గెలిపించాలని స్పష్టంచేశారు. అస్సాంలో జనాభా స్థితిగతులను పూర్వస్థితికి తీసుకురావాలన్నదే మోదీ ప్రభుత్వ సంకల్పమని పేర్కొన్నారు. చొరబాటుదార్ల నుంచి విముక్తి కల్పించడం బీజేపీతోనే సాధ్యమని వ్యాఖ్యానించారు. "చొరబాట్లు ఆగాలని ప్రజలు నిజంగా కోరుకుంటే మళ్లీ బీజేపీ ప్రభుత్వాన్ని ఎన్నుకోవాలి.

## 2022లోనే కల్తీపై సీఎఫ్‌టీఆర్ఐ నివేదిక ఇచ్చినా తొక్కిపెట్టారు

గత వైసీపీ ప్రభుత్వమేనని, ఇందుకు సంబంధించిన స్పష్టమైన ఆధారాలు ఉన్నాయని ఆయన తెలిపారు. శనివారం మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. వైసీపీ నేతలు చేస్తున్న అసత్య ప్రచారాలను తీవ్రంగా ఖండించారు.2019లో జగన్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాకే టీటీడీ నెయ్యి సరఫరా నిబంధనలను అనర్హులకు అనుకూలంగా మార్చారని పయ్యావుల ఆరోపించారు. గతంలో సరఫరాదారులకు ఉండాల్సిన రూ.250 కోట్ల టర్నోవర్‌ను రూ.150 కోట్లకు, మూడేళ్ల అనుభవాన్ని ఏడాదికి తగ్గించి కల్తీకి తలుపులు తెరిచారని విమర్శించారు. 2022లోనే నెయ్యి నాణ్యతపై అనుమానంతో మైసూరులోని సెంట్రల్ ఫుడ్ టెక్నలాజికల్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ (జఖీ=×)కి పంపగా, అందులో జంతు అవశేషాలున్నట్లు నివేదిక వచ్చిందని తెలిపారు. కానీ, నాటి టీటీడీ ఛైర్మన్ వైవీ సుబ్బారెడ్డి, ఈవో ధర్మారెడ్డి ఆ నివేదికను తొక్కిపెట్టి భక్తుల మనోభావాలతో ఆడుకున్నారని ఆయన ధ్వజమెత్తారు.ప్రస్తుత ప్రభుత్వం ఏర్పాటు చేసిన సిట్ దర్యాప్తులో విస్తుపోయే నిజాలు బయటపడ్డాయని మంత్రి తెలిపారు. ఈ వ్యవహారంలో సుమారు రూ.240 కోట్ల అవినీతి జరిగినట్లు ప్రాథమికంగా తేలిందన్నారు. నాటి ఛైర్మన్ వైవీ సుబ్బారెడ్డి పీఏ చిన్న అప్పన్న ఈ కల్తీ కథలో కీలక వ్యక్తి అని, అతడు లీటరుకు రూ.25 చొప్పున లంచం డిమాండ్ చేసినట్లు సిట్ నివేదిక స్పష్టం చేసిందని పేర్కొన్నారు. చిన్న అప్పన్న ఖాతాకు నేరుగా రూ.4 కోట్లు బదిలీ అయ్యాయని, దీని వెనుక ఉన్న పెద్ద తలలు ఎవరో తేలాల్సి ఉందన్నారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక, ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాలతో టీటీడీ ప్రక్షాళన చేపట్టామని పయ్యావుల వివరించారు. నెయ్యి నమూనాలను నేషనల్ డైరీ డెవలప్‌మెంట్ బోర్డ్ కు పంపగా, అందులో జంతువుల కొవ్వు కలిసినట్లు శాస్త్రీయంగా నిర్ధారణ అయ్యిందని తెలిపారు. సిట్ చార్జ్‌షీట్‌లోని 35వ పేజీలో కూడా ఈ విషయం స్పష్టంగా ఉందని చెప్పారు. ఇంత స్పష్టమైన నివేదికలు ఉండగా, వైసీపీ నేతలు తమకు క్లీన్‌చిట్ వచ్చిందంటూ సంబరాలు చేసుకోవడం సిగ్గుచేటని మండిపడ్డారు."దేవుడి విషయంలో తప్పు చేసి పశ్చాత్తాపం లేకుండా సంబరాలు చేసుకుంటున్నారు. మీకు జైళ్లు, బెయిళ్లు కొత్త కాదు, వాటిపై సంబరాలు చేసుకోండి కానీ, స్వామివారి విషయంలో అబద్ధాలు ఆడకండి" అని పయ్యావుల హితవు పలికారు. తిరుమల పవిత్రతను కాపాడటమే తమ ప్రభుత్వ ప్రథమ కర్తవ్యమని, ఈ వ్యవహారంలో దోషులు ఎంతటివారైనా వదిలిపెట్టే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి పర్యటన నుంచి తిరిగి వచ్చాక, ఈ అంశంపై ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించి తదుపరి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆయన వెల్లడించారు.అనుమతే ఇవ్వలేదంటూ కేంద్ర జల్ శక్తి శాఖ మంత్రి సీఆర్ పాటిల్ తమకు లేఖ రాస్తే... పథకం ప్రకారమే పోలవరం-నల్లమలసాగర్‌కు తాము సహకరిస్తున్నామని మాజీ మంత్రి హరీష్ రావు అవగాహన లేకుండా మాట్లాడుతున్నారని మంత్రి మండిపడ్డారు. నదీ జలాల్లో రాష్ట్ర ప్రయోజనాలను పూర్తిగా పరిరక్షించేలా శుక్రవారం నాటి సమావేశంలో రాష్ట్ర అధికారుల వాదనలు ఉన్నాయని స్పష్టం చేశారు. పోలవరం - బనకచర్ల లేదా నల్లమలసాగర్‌కు అనుమతులు ఇవ్వలేదని సమావేశంలో స్పష్టం చేసినట్లు ఆయన తెలిపారు. నీటిపారుదల రంగాన్ని సర్వనాశనం చేసిన వారే విమర్శించడం విడ్డూరమని మంత్రి ఆరోపించారు. హరీష్ రావు ఆరోపణల నేపథ్యంలో మంత్రి ఉత్తమ్ మీడియాతో జూమ్ సమావేశంలో పాల్గొని పలు అంశాలపై మాట్లాడారు. గోదావరి జలాలను రాయలసీమకు తీసుకుపోయి రాయలసీమను రత్నాలసీమ చేస్తామని చెప్పిందే కేసీఆర్ అని అందుకు తగ్గట్లుగా అప్పటి నగరి ఎమ్మెల్యే రోజా ఇంట్లో ప్రకటన చేశారని గుర్తుచేశారు. ఇప్పుడేదో గోదావరి జలాలు తీసుకుపోతుంటే తాము కుమ్మక్కు అయినట్లుగా తప్పుగా మాట్లాడుతున్నారని అన్నారు.

# వృద్ధి మంత్రం.. పొదుపు సూత్రం..

2026-27 వార్షిక బడ్జెట్‌ను ప్రవేశపెట్టనున్నారు. ఈసారి బడ్జెట్‌లో వృద్ధి వేగాన్ని కొనసాగిస్తూనే, సంక్షేమ పథకాలకు, ఆర్థిక క్రమశిక్షణకు మధ్య ప్రభుత్వం సమతుల్యత పాటించనుందని ఆర్థిక నిపుణులు అంచనా వేస్తున్నారు. ముఖ్యంగా రక్షణ, మౌలిక సదుపాయాలు, మూలధన వ్యయం, విద్యుత్, అందుబాటు ధరల్లో గృహ నిర్మాణం వంటి రంగాలకు ప్రాధాన్యత ఇవ్వవచ్చని భావిస్తున్నారు.ప్రపంచవ్యాప్తంగా నెలకొన్న భౌగోళిక రాజకీయ అనిశ్చితుల నేపథ్యంలో దేశీయ వృద్ధి లక్ష్యాలకు, ద్రవ్యలోటు నియంత్రణకు మధ్య బడ్జెట్ ఒక చక్కటి సమన్వయాన్ని సాధించాల్సి ఉంది. ప్రభుత్వం ఇప్పటికే ఆర్థిక క్రమశిక్షణ మార్గంలో స్థిరంగా పయనిస్తోంది. కోవిడ్ సమయంలో 9.2 శాతంగా ఉన్న ద్రవ్యలోటును 2026 ఆర్థిక సంవత్సరానికి 4.4 శాతానికి తగ్గించాలనే లక్ష్యంతో ముందుకు సాగుతోంది. ఈ మార్గం నుంచి ప్రభుత్వం పెద్దగా పక్కకు వెళ్లకపోవచ్చని విశ్లేషకులు చెబుతున్నారు.ప్రధాని నరేంద్ర మోదీ ప్రభుత్వంలో ఇది 15వ బడ్జెట్ కాగా, నిర్మలా సీతారామన్ వరుసగా తొమ్మిదోసారి బడ్జెట్‌ను ప్రవేశపెట్టి రికార్డు సృష్టించనున్నారు. గత బడ్జెట్‌లో మధ్యతరగతి వినియోగాన్ని పెంచేందుకు పన్ను రాయితీలపై దృష్టి సారించగా, ఈసారి వినియోగాన్ని ప్రోత్సహించే విధానం పరిమితంగానే ఉంటుందని తెలుస్తోంది. వ్యూహాత్మకంగా ముఖ్యమైన రంగాల్లో మూలధన వ్యయాన్ని పెంచడంపైనే ప్రభుత్వం ప్రధానంగా దృష్టి సారించవచ్చని మార్కెట్ వర్గాలు అంటున్నాయి. పెట్టుబడిదారులు ప్రభుత్వ రుణాల వివరాలు, ద్రవ్యలోటు లక్ష్యాలు, కొత్త అప్పుల ప్రణాళికలపై ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.ఇటీవల ప్రవేశపెట్టిన ఆర్థిక సర్వే 2025-26, వచ్చే ఆర్థిక సంవత్సరానికి వృద్ధి రేటు 6.8% నుంచి 7.2% మధ్య ఉండవచ్చని అంచనా వేసింది. ఇది ప్రస్తుత ఆర్థిక సంవత్సరం 7.4% కంటే కొంచెం తక్కువ. బడ్జెట్ ప్రాధాన్యతను దృష్టిలో ఉంచుకుని, ఫిబ్రవరి 1 ఆదివారం అయినప్పటికీ స్టాక్ ఎక్స్ఛేంజీలలో పూర్తిస్థాయి ట్రేడింగ్ నిర్వహించాలని నిర్ణయించారు.


## శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి జాతర మహోత్సవంలో క్రీడా కళ వెల్లివిరిసింది

జంగారెడ్డిపల్లిలో వాలీబాల్ టోర్నమెంట్‌ను ప్రారంభించిన మాజీ శాసనసభ్యులు కొప్పుల మహేష్ రెడ్డి



**గండీడ్. జనవరి 31. (అఖండ భూమి న్యూస్ ) :** గండీడ్ మండలం జంగారెడ్డిపల్లి గ్రామంలో శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి జాతర మహోత్సవాన్ని పురస్కరించుకుని ఏర్పాటు చేసిన వాలీబాల్ టోర్నమెంట్‌ను మాజీ శాసనసభ్యులు కొప్పుల మహేష్ రెడ్డి ఘనంగా ప్రారంభించారు. గ్రామీణ క్రీడా ప్రతిభకు వేదికగా నిలిచిన ఈ టోర్నమెంట్ ప్రారంభ కార్యక్రమం ఉత్సాహభరిత వాతావరణంలో జరిగింది. ఈ సందర్భంగా కొప్పుల మహేష్ రెడ్డి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో యువత క్రీడల వైపు ఆకర్షితులవడం సమాజానికి శుభపరిణామమని అన్నారు. క్రీడలు యువతలో క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు పెంపొందించడంతో పాటు ఆరోగ్యకరమైన జీవనశైలికి దోహదపడతాయని పేర్కొన్నారు. గ్రామాల్లో ఇలాంటి క్రీడా పోటీలు నిర్వహించడం ద్వారా యువతను దుష్ప్రవర్తనల నుంచి దూరంగా ఉంచవచ్చని అభిప్రాయపడ్డారు. శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి జాతర మహోత్సవంలో భాగంగా నిర్వహిస్తున్న ఈ వాలీబాల్ టోర్నమెంట్ గ్రామాల మధ్య స్నేహభావాన్ని పెంపొందించడమే కాకుండా, క్రీడాకారుల్లో పోటీ తత్వాన్ని పెంచుతుందని నిర్వాహకులు తెలిపారు. వివిధ గ్రామాల నుంచి వచ్చిన జట్లు ఈ పోటీల్లో పాల్గొనడంతో జంగారెడ్డిపల్లి గ్రామం క్రీడా ఉత్సవంతో కళకళలాడింది. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, గ్రామ పెద్దలు, ఆలయ కమిటీ సభ్యులు, క్రీడాకారులు, యువకులు మరియు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని క్రీడాకారులను ప్రోత్సహించారు. జాతర మహోత్సవంతో పాటు క్రీడా కార్యక్రమాలు గ్రామానికి ప్రత్యేక శోభను తీసుకొచ్చాయని గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.

## మెరుగైన పరిపాలన కోసం పిజేఆర్ ఎన్క్లేవ్ ప్రత్యేక డివిజన్ ఏర్పాటు చేయాల్సిందే... తుమ్మల పాండురంగా రెడ్డి





**రంగారెడ్డి జనవరి 31 అఖండ భూమి న్యూస్ (ప్రతినిధి కే.బీ. రాజు):** మెరుగైన పరిపాలన, అభివృద్ధి, సంక్షేమం కోసం అమీన్ పూర్ సర్కిల్ పరిధిలో పిజేఆర్ ఎన్క్లేవ్ ప్రత్యేక డివిజన్ ఏర్పాటు చేయాలని మున్సిపల్ మాజీ చైర్మన్ తుమ్మల పాండురంగా రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అమీన్ పూర్ సర్కిల్ పరిధిలోని మాధవపురి హిల్స్, జనప్రియ నైల్ వ్యాలీ,ఆర్ టీ సీ సువర్ణ వ్యాలీ,ఎచ్ ఎం టీ,వేదిరి. శిల్ప కాలనీలతో నూతన డివిజన్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో చేపడుతున్న నిరసన దీక్షను సందర్శించి ఆయనకు సంపూర్ణ మద్దతు పలికారు.దీని మూలంగా ప్రజలకు మెరుగైన పరిపాలన అందించడం సాధ్యం కాదని తెలిపారు. కిష్టారెడ్డి పేట, పిజేఆర్ ఎన్క్ క్లెవ్ పేరుతో నూతనంగా రెండు డివిజన్లు ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నరసింహగౌడ్, మాజీ ఎంపీపీ దేవానందం, మాజీ జెడ్పీటీసీ సుధాకర్ రెడ్డి, స్థానిక మాజీ కౌన్సిలర్ మహాదేవ్ రెడ్డి కృష్ణ, కల్పన ఉపేందర్ రెడ్డి, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పదవీ విరమణ సందర్భంగా ఎ.ఎస్.ఐ ఆర్. అశోక్‌ను ఘనంగా సన్మానించిన జిల్లా ఎస్పీ నితిక పంత్ ఐపీఎస్



**ఆసిఫాబాద్ జనవరి 31 అఖండ భూమి న్యూస్ :** కుమ్రం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ నితిక పంత్ ఐపీఎస్ ఎ.ఎస్.ఐ ఆర్. అశోక్ పదవీ విరమణ సందర్భంగా ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ అశోక్ కి శాలువా కప్పి, జ్ఞాపికతో పాటు బహుమతి అందజేసి సత్కరించారు. పోలీస్ శాఖలో పనిచేస్తూ విధి నిర్వహణలో క్రమశిక్షణ, నిజాయితీ, అంకితభావంతో సేవలందించి శాఖకు మంచి పేరు తీసుకువచ్చినందుకు ఎస్పీ గారు ఆయన సేవలను ప్రశంసించారు. విధి నిర్వహణలో ప్రజలకు న్యాయం చేకూర్చడంలో, శాంతిభద్రతల పరిరక్షణలో అశోక్ పాత్ర అభినందనీయమని పేర్కొన్నారు. అశోక్ 1989 సంవత్సరంలో కానిస్టేబుల్‌గా పోలీస్ శాఖలో చేరి, నిరంతర కృషి, అంకితభావంతో విధులు నిర్వహిస్తూ 2014లో హెడ్ కానిస్టేబుల్‌గా, 2018లో అసిస్టెంట్ సబ్ ఇన్‌స్పెక్టర్ (ఎ.ఎస్.ఐ)గా పదోన్నతి పొందారు. సుమారు మూడు దశాబ్దాలకు పైగా పోలీస్ శాఖలో సేవలందించి, బాధ్యతాయుతమైన విధి నిర్వహణతో సహచరులకు ఆదర్శంగా నిలిచారని ఎస్పీ తెలిపారు. పదవీ విరమణ అనంతరం కూడా ఆరోగ్యంగా, ఆనందంగా కుటుంబ సభ్యులతో సుఖసంతోషాలతో జీవించాలని జిల్లా ఎస్పీ నితిక పంత్ ఐపీఎస్ గారు అశోక్ కు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పోలీస్ సంఘం అధ్యక్షులు విజయ శంకర్ రెడ్డి, సి.సి. కిరణ్, పోలీస్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొని అశోక్ గారిని అభినందించారు.

## వందేమాతరం గేయానికి 150 ఏళ్లు

ప్రభుత్వ జూనియర్ కళాశాల మహమ్మాదాబాద్‌లో జాతీయ స్ఫూర్తి సమావేశం ఘనంగా





**మహమ్మాదాబాద్. జనవరి 31. (అఖండ భూమి న్యూస్ ) :** భారత జాతీయ ఉద్యమానికి ప్రేరణగా నిలిచిన వందేమాతరం గేయం రచించి 150 సంవత్సరాలు పూర్తైన సందర్భంగా మహమ్మాదాబాద్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జాతీయ స్ఫూర్తి సమావేశాన్ని ఘనంగా నిర్వహించారు. దేశభక్తి భావం, జాతీయ ఐక్యతను విద్యార్థుల్లో పెంపొందించడమే లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ముఖ్య వక్తగా హాజరైన పాలమూరు విశ్వవిద్యాలయ అసిస్టెంట్ ప్రొఫెసర్ డా. రాజశేఖర్ మాట్లాడుతూ, వందేమాతరం గేయం భారత స్వాతంత్ర్య పోరాటంలో కీలక పాత్ర పోషించిందని తెలిపారు. ఈ గేయం ప్రతి భారతీయుడి హృదయంలో దేశంపై అపారమైన ప్రేమను, త్యాగ భావనను నింపిందన్నారు. ప్రస్తుత కాలంలో యువత వందేమాతరం నినాదాన్ని కేవలం మాటలకే పరిమితం చేయకుండా, దానిని జీవన విధానంగా మార్చుకోవాలని ఆయన సూచించారు. విద్య, క్రమశిక్షణ, సామాజిక బాధ్యత, దేశసేవ వంటి విలువలను అలవరచుకొని దేశ అభ్యున్నతికి తోడ్పడాలని యువతను కోరారు. యువశక్తిని సక్రమ దిశలో మళ్లిస్తే దేశ భవిష్యత్తు మరింత వెలుగొందుతుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో కళాశాల ఇంచార్జి ప్రిన్సిపాల్ పాష మాట్లాడుతూ, వందేమాతరం గేయం భారతదేశ ఆత్మగౌరవానికి ప్రతీక అని అన్నారు. ఇలాంటి జాతీయ స్ఫూర్తి సమావేశాలు విద్యార్థుల్లో దేశభక్తిని పెంపొందించడంలో ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు. ఈ సమావేశంలో కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. రఘు నందన్, వెంకటయ్య, అల్తాఫ్, విజయ్ భాస్కర్, వరుణ్ రాజ్, అంజలి, వరలక్ష్మి, ముంతాజ్, మహబూబ్, మురళీధర్ తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. వందేమాతరం నినాదాలతో కళాశాల ప్రాంగణం మార్మోగగా, కార్యక్రమం దేశభక్తి వాతావరణంలో ఉత్సాహభరితంగా సాగింది.

## 41 ఏళ్ల పోలీసు సేవలకు ఘన సన్మానం



**మహబూబ్‌నగర్, జనవరి 31. అఖండ భూమి న్యూస్ :** పోలీసు శాఖలో 41 సంవత్సరాల పాటు నిర్విరామంగా సేవలందించి శనివారం పదవీ విరమణ పొందిన శివయ్య, సబ్ ఇన్‌స్పెక్టర్ -- సీసీఎస్, మహబూబ్‌నగర్‌ను జిల్లా ఎస్పీ డి. జానకి, ఐపీఎస్ ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, కానిస్టేబుల్‌గా పోలీసు సేవా ప్రయాణాన్ని ప్రారంభించి, హెడ్ కానిస్టేబుల్, అసిస్టెంట్ సబ్ ఇన్‌స్పెక్టర్, సబ్ ఇన్‌స్పెక్టర్ స్థాయికి ఎదిగి నిబద్ధతతో 41 ఏళ్ల సేవలను పూర్తి చేయడం అభినందనీయమని అన్నారు. ప్రజా సేవనే లక్ష్యంగా తీసుకుని శాఖ పట్ల అంకితభావంతో పనిచేసిన శివయ్య గారి సేవలు యువ పోలీసు సిబ్బందికి ఆదర్శంగా నిలుస్తాయని తెలిపారు. పదవీ విరమణ అనంతరం కుటుంబ సభ్యులతో ఆనందంగా జీవించాలని, ఆరోగ్యాన్ని కాపాడుకుంటూ యోగ, ధ్యానం వంటి అలవాట్లను పాటించాలని సూచించారు. పోలీసు శాఖలో సంపాదించిన అనుభవం, విలువలు జీవితాంతం దోహదపడతాయని పేర్కొంటూ, శివయ్య గారికి మంచి ఆరోగ్యం, ఆనందం, దీర్ఘాయుష్షు కలగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో డీటీసీ డీఎస్పీ గిరి బాబు, ఏఓ రుక్మిణి భాయి, స్పెషల్ బ్రాంచ్ ఇన్‌స్పెక్టర్ బాలరాజ్, ఆర్ఐ అడ్మిన్ కృష్ణయ్య, సీసీ రామ్ రెడ్డి, కార్యాలయ సూపరింటెండెంట్లు, పోలీసు సిబ్బంది, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# తోటి ఆటో డ్రైవర్ కుటుంబానికి ఆర్థిక సహాయం

మృతి చెందిన తోటి డ్రైవర్ కుటుంబానికి ఆటో డ్రైవర్లు ఆర్థిక సహాయం చేసి మానవత్వాన్ని చాటుకున్నారు.




**బాబాసాగర్ జనవరి 31 (అఖండ భూమి న్యూస్):** కొమురంభీం జిల్లా, చింతల మానేపల్లి మండలం, బాబాసాగర్ గ్రామం లో తోటి ఆటో డ్రైవర్ మృతి చెందగ చలించి పోయి, ఆ కుటుంబానికి ఆర్థిక భరోసా కల్పించారు. ఈ రోజుల్లో కష్టాల్లో ఉంటే అయినా వాళ్లే పలకరించని పరిస్థితులు. కానీ తోటి ఆటో డ్రైవర్ దుర్గం విట్టల్ అనారోగ్యం తో మృతి చెందాగా... మా తోటి వారికీ కష్టం వస్తే మేమంతా అండగా ఉన్నామని, బాబాసాగర్ గ్రామ ఆటో డ్రైవర్లు బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం చేసి మానవత్వాన్ని చాటుకున్నారు.మానవత్వం అందరినీ కదిలించింది. ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన తోటి ఆటో డ్రైవర్ దుర్గం విఠల్ కుటుంబానికి వారు అండగా నిలిచారు. బాబాసాగర్ గ్రామానికి చెందిన దుర్గం విఠల్ గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ ఇటీవల మరణించగా ఆ నిరుపేద కుటుంబానికి మేమున్నాం అంటూ ఆటో డ్రైవర్ లు అండగా నిలిచి, ఆ కుటుంబం పెద్ద దిక్కును కోల్పోయిన కుటుంబసభ్యులు ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న విషయాన్ని గమనించిన తోటి ఆటో డ్రైవర్లు స్పందించి తలో కొంత డబ్బులు సమకూర్చుకొని 5,000 /- రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. మానవతా దృక్పథంతో డ్రైవర్లందరూ కలిసి చందాలు పోగు చేసి, బాధితుడి కుటుంబానికి తమ సంపాదనలో కొంత భాగాన్ని పక్కన పెట్టి, తోటి కార్మికుడి కుటుంబానికి అండగా నిలవడంపై గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు. "వృత్తిరీత్యా మేమంతా ఒక్కటే. మాలో ఒకరు ఆపదలో ఉన్నప్పుడు ఆదుకోవడం మా బాధ్యత. ఈ చిన్న సాయం ఆ కుటుంబానికి కొండంత అండగా మారుతుందని ఆశిస్తున్నాం." స్థానిక ఆటో డ్రైవర్లు ఈ కార్యక్రమంలో బాబాసాగర్ ఆటో డ్రైవర్ల యూనియన్ అధ్యక్షుడు మీసాల తిరుపతి, పీరు మహమ్మద్, గౌస్ షేక్, రఫిక్, శశిధర్, కత్తెర్ల లచ్చన్న, నవీన్, శమీర్, హన్మంతు, సాయి, గ్రామంలోని ఆటో యూనియన్ సభ్యులు మరియు మిత్రులు పాల్గొన్నారు.

## ఎప్పటికైనా మనిషికి చావు రాక తప్పదు

అధర్మానికి చరిత్రలో చోటు లేదు....

సత్యం, ధర్మం, న్యాయం మన నినాదం కావాలి....

**ఆలేరు జనవరి 31. (అఖండభూమి న్యూస్):** ముఖ్యమంత్రి స్థాయి వ్యక్తి మొదలుకొని మామూలు ఉద్యోగి వరకు అందరూ వృత్తి ధర్మం తప్పక పాటించాలి. మనిషికి ఎప్పటికైనా చావు రాక తప్పదు అనేది జగమెరిగిన సత్యం. మనిషి బ్రతికిన విధానమే అతడిని చరిత్రలో ఆదర్శంగా నిలిపేదా, అపకీర్తిగా మిగిల్చేదా అనేది నిర్ణయిస్తుంది. శాశ్వతం కానీ ఈ జీవన ప్రయాణంలో శాశ్వత గమ్యం కోసం అక్రమ ఆస్తులు కూడబెట్టడం మనిషి చేసే అతిపెద్ద తప్పు. అది సంపాదన కాదు, అది స్వయం నాశనానికి చేసుకునే పునాది అనేది గుర్తుంచుకోవాలి. వేమన చెప్పిన మాటలు నేటికీ అక్షర సత్యమే. ధర్మం లేని ధనం, చివరకు చేతికి రాకుండా చెడిపోతుంది అని ఆయన ఆనాడే చెప్పారు. ధర్మం లేని సంపాదన మనిషిని దౌర్భాగ్య జీవితం వైపు నడిపిస్తుంది. అక్రమ సంపాదన చివరకు చావుకు మార్గం అవుతుంది. ఆ ధర్మంతో నడిచిన జీవితం ఒకరోజు తప్పకుండా పతనాన్ని చవిచూస్తుంది. మన పాపాలే మన ఆరోగ్యాలను నాశనం చేస్తాయనేది గుర్తుంచుకోవాలి. కాలమే ఎన్నోసార్లు నిరూపించిన విషయాన్ని మర్చిపోవద్దు. ప్రజలను కొల్లగొట్టి, దోపిడీ చేసి సంపాదించిన ఆస్తులు మనసుకు ప్రశాంతత ఇవ్వవు, నిద్రను సైతం ఇవ్వకుండా, ఆనందాన్ని దూరం చేస్తాయి. శ్రీ శ్రీ అన్న మాటలు నేటి సమాజానికి ఒక గుణపాఠం. మానవత్వం లేని సంపద మూర్తి కన్నా భయంకరం. కులం ఏదైనా కావచ్చు, మొత్తం ఏదైనా కావచ్చు కానీ పాటించాల్సిన ధర్మం మాత్రం ఒక్కటే అని విషయాన్ని మర్చిపోవద్దు. సత్యం, ధర్మం, న్యాయం ఇది కేవలం నినాదాలు కావు అవి ప్రతి వృత్తికి శాశ్వత భద్రత కవచంలా ఉంటాయి. ముఖ్యమంత్రి నుండి కార్పొరేట్, ఐపీఎస్ నుండి బిల్ కలెక్టర్, జర్నలిస్టు నుండి కూలి వారి వరకు అందరికీ ధర్మం ఒకటే, అధర్మానికి ఎక్కడ మినహాయింపులు లేవు. అక్రమాలతో, దోపిడీలతో అధికారాన్ని అడ్డం పెట్టుకుని సంపాదించిన ఆస్తులు జిల్లాలుగా కనిపించవచ్చు, విలాసంగా అనిపించవచ్చు కానీ అవి మనసుకు నిద్ర ఇవ్వవు. కుటుంబానికి ప్రశాంతత ఇవ్వవు, జీవితాన్ని భయంగా మారుస్తాయి అనడంలో ఎలాంటి అతిశయోక్తి లేదు. చివరి క్షణంలో నా వెంట ఏమీ తీసుకువెళ్లను అనే ప్రశ్నకు అక్రమ సంపాదన దగ్గర సమాధానం ఉండదు. అక్రమాస్తులు కూడా పెట్టిన వారి చావు కూడా చరిత్రలో భయంకరంగానే నమోదవుతుంది. ధర్మంగా బతికిన వారే చరిత్రలో చిరస్థాయిగా పేరు ప్రఖ్యాతలు సంపాదిస్తారు. ఈరోజు ముఖ్యమంత్రి నుండి ఎమ్మెల్సీ వరకు ఏ ప్రజా ప్రతినిధి అయిన అన్యాయం, అక్రమం, దోపిడీకి దూరంగా బ్రతికితే ఆ పేరు శాశ్వతంగా చరిత్రలో నిలుస్తుంది. తాత వంటి మహానుభావులు ధర్మం, సత్యం, న్యాయంతో సంపాదనను సేవగా మార్చారు అనేది మనం గుర్తుంచుకోవాలి. అందుకే వారి పేరు ఈరోజు సువర్ణ




అక్షరాలతో చరిత్రలో నిలిచిపోతుంది. పదవులు తాత్కాలికం, అధికారం తాత్కాలికం కానీ ధర్మం మాత్రం ఎప్పటికీ శాశ్వతమే. నిజాన్ని రాసిన దెబ్బలు నోరు మూయించవచ్చు కానీ నిజాన్ని మాత్రం ముగించలేం. సత్యం ఆలస్యం అవుతుంది కానీ ఎప్పటికైనా బయటికి వస్తుంది. ఆస్తులు ముఖ్యం కాదు, అంతస్తులు ముఖ్యం కాదు, జీవితానికి కావలసింది ప్రశాంతత అనే విషయాన్ని మనం ఎప్పటికీ మర్చిపోవద్దు. ధనికుడు, పేదవాడు అనే తేడా లేకుండా సత్యం అందరికీ ఒకేలా ఉంటుంది. అందరికీ శిక్ష కూడా ఒకేలాగా ఉంటుంది. మనిషి శాశ్వతం కాదు కానీ మనిషి చేసిన పనులే శాశ్వతంగా చరిత్రలో నిలుస్తాయి. ఇది హెచ్చరిక కాదు సమాజానికి ఇచ్చే గుణపాఠం. సత్యం, ధర్మం, న్యాయంతో పని చేస్తే సాక్షాత్తు దేవుడే ఆశిస్సులు ఇస్తారు. సత్యం, ధర్మం, న్యాయంతో జీవించండి, అదే నీ వృత్తి ధర్మం, అదే నీ నిజమైన రక్షణ....

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన నాలుగో వార్డు అభ్యర్థి కళ్యాణి మధు...



**ఆలేరు జనవరి 31. (అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మున్సిపాలిటీ పరిధిలోని నాలుగో వార్డు మహిళా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షురాలు విలాసాగర్ రేణుక కుమారుడు సురేష్ శుక్రవారం నాడు మరణించిన విషయం తెలుసుకున్న నాలుగో వార్డు మున్సిపల్ కౌన్సిలర్ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి బీజని కళ్యాణి మధు శనివారం నాడు మృతిని నివాసానికి వెళ్లి, కుటుంబ సభ్యులను పరామర్శించి, మనోధైర్యం కల్పించారు. అనంతరం ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు....

## వార్డు అభివృద్ధి కోసం అవకాశం ఇవ్వండి....

బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి శ్రీనివాస్...



**ఆలేరు జనవరి 31. (అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మున్సిపాలిటీ పరిధిలోని ఎనిమిదో వార్డు బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న పాశికంటి శ్రీనివాస్ శనివారం నాడు ఇంటింటికి వెళ్లి ఓట్లు అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వార్డు అభివృద్ధి కోసం ప్రత్యేక కార్యచరణ రూపొందించి ముందుకు సాగుతున్నానని చెప్పారు. ప్రజలు ఆశీర్వదించి ఓట్లు వేసి గెలిపిస్తే, వార్డును అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు....

## మన్యం కొండ జాతరలో ఉచిత న్యాయ సేవలు గ్రామీణులకు న్యాయ హక్కులపై విస్తృత అవగాహన



**మహబూబ్‌నగర్, జనవరి.31. అఖండ భూమి న్యూస్ :** రాష్ట్ర న్యాయ సేవా అధికార సంస్థ మరియు చైర్మన్ కం జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఆదేశాల మేరకు జిల్లా న్యాయ సేవల సంస్థ, మహబూబ్‌నగర్ ఆధ్వర్యంలో మన్యం కొండ జాతర సందర్భంగా ఉచిత న్యాయ సేవల స్టాల్‌ను ఏర్పాటు చేశారు. జిల్లా న్యాయ సేవల సంస్థ కార్యదర్శి డి. ఇందిరా ఈ స్టాల్‌ను శనివారం ప్రారంభించారు. జాతరకు హాజరైన భక్తులు, గ్రామ ప్రజలకు ఈ స్టాల్ ద్వారా ఉచిత న్యాయ సహాయం, లోక్ అదాలత్ విధానం, మహిళలు, పిల్లలు, వృద్ధులు, వికలాంగులకు కల్పించిన హక్కులు, కుటుంబ వివాదాలు, భూ సమస్యలు, గృహ హింస, బాల్య వివాహాల నివారణ, పోక్సో చట్టం తదితర అంశాలపై విస్తృతంగా అవగాహన కల్పించారు. అదేవిధంగా పారా న్యాయ వాలంటీర్లు ప్రజల న్యాయ సమస్యలను తెలుసుకొని, అవసరమైన వారికి జిల్లా న్యాయ సేవల సంస్థను సంప్రదించాలని సూచిస్తూ మార్గనిర్దేశం చేశారు. స్టాల్‌ను సందర్శించిన పలువురు ప్రజలు ఈ కార్యక్రమం తమకు ఎంతో ఉపయోగకరంగా ఉందని అభిప్రాయం వ్యక్తం చేశారు. గ్రామీణ ప్రజల్లో న్యాయ అవగాహన పెంపొందించడమే ప్రధాన లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు జిల్లా న్యాయ సేవల సంస్థ ప్రతినిధులు తెలిపారు. ఈ కార్యక్రమంలో చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ శ్రీ రవీంద్ర నాయక్, డిప్యూటీ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ ఎం. యోగేశ్వర్, అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ మల్లారెడ్డి, శివరాజ్, పోలీసు సిబ్బంది, పారా న్యాయ వాలంటీర్లు, జిల్లా మహిళా సంక్షేమ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## సీ ఆర్ ఫౌండేషన్ ను సందర్శించిన ఆశ్రమ వాసులు



**రంగారెడ్డి జనవరి 31 (అఖండ భూమి న్యూస్):** సిపిఐ తెలంగాణ శాసనమండలి సభ్యులు నెల్లికంటి సత్యం శనివారం కుటుంబ సభ్యులతో సిఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నడుస్తున్న వృద్ధాశ్రమాన్ని సందర్శించి పెద్దలను పరామర్శించారు. ఫౌండేషన్ ట్రెజరర్, వృద్ధాశ్రమం డైరెక్టర్ వి. చెన్నకేశవరావు వారికి స్వాగతం పలికి వృద్ధాశ్రమంలోని సదుపాయాలు చూపించారు.ఆశ్రమంలో నివసిస్తున్న సిపిఐ సీనియర్ నాయకులు ఐఎస్ రాజు, ఝాన్సీ దంపతులు చెన్నమనేని వెంకటేశ్వరరావు, ఐదుకల్లు అరుణ కుమారి, ఎర్నేని సత్యం,స్వాతంత్ర్య సమరయోధుడు రామిరెడ్డి, తమ్మారెడ్డి తాన్య కుమారి, టి. రాజేందర్ రావు, తదితర ఆశ్రమ వాసులను నెల్లికంటి సత్యం సతీమణి. అన్నపూర్ణ, కుమార్తె చైతన్యలతో కలిసి పరామర్శించారు. అనంతరం సి ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నడుస్తున్న నీలం రాజశేఖర్ రెడ్డి రీసెర్చ్ సెంటర్, సురవరం సుధాకర్ రెడ్డి లైబ్రరీ.చిల్డ్రన్స్ లైబ్రరీ, సి ఆర్ పాలిక్లినిక్. డయాగ్నోస్టిక్ కేంద్రాలను, మహిళ సంక్షేమ కేంద్రాన్ని సందర్శించారు. సంక్షేమ కేంద్రం కమిటీ సభ్యులు లలిత నిర్వహిస్తున్న కోర్సులను వివరించారు.

## మాజీ కో-ఆప్షన్ సభ్యులు యూనుస్ కుటుంబానికి ఎమ్మెల్యే పరామర్శ...



**శేరిలింగంపల్లి జనవరి 31 (అఖండ భూమి న్యూస్):** మాజీ కోఆప్షన్ సభ్యులు యూనుస్ పితృవియోగం పట్ల ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి సంతాపం అమీన్‌పూర్ మున్సిపాలిటీ మాజీ కో-ఆప్షన్ మెంబర్ యూనుస్ తండ్రి ఇటీవల మరణించడంతో, వారి నివాసానికి వెళ్ళిన శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించారు. స్థానిక శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డితో పాటు మాజీ మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగ రెడ్డి, వైస్ చైర్మన్ నందారం నరసింహ గౌడ్, మాజీ ఎంపీపీ దేవానంద్, మరియు మాజీ కౌన్సిలర్ కృష్ణ యూనస్ నివాసానికి వెళ్ళడం జరిగింది. కుటుంబానికి ఓదార్పు: పితృవియోగంతో బాధపడుతున్న యూనుస్ ను వారి కుటుంబ సభ్యులను నేతలు వ్యక్తిగతంగా కలిసి ఓదార్చారు. మాజీ కోఆప్షన్ సభ్యులు యూనుస్ కుటుంబానికి ఈ కష్ట సమయంలో తాము ఎల్లప్పుడూ అండగా ఉంటామని స్థానిక శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి ఇతర నాయకులు భరోసా ఇచ్చారు.

## ఊర పండగకు విరాళం అందజేత



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి; జనవరి 31 (అఖండ భూమి న్యూస్):** కామారెడ్డి జిల్లా దోమకొండ లో జరుగుతున్న ఊర పండగకు గ్రామానికి చెందిన బోరెడ్డి మంజుల శ్రీనివాస్ రెడ్డి దంపతులు రూ.5116/- విరాళంగా అందజేశారు. గ్రామ సర్పంచ్ ఐరేని నరసయ్య కు ఆయన నగదును అందజేశారు. ఊర పండగ అమ్మవార్లకు మొక్కు లోభాగంగా విరాళం అందజేసినట్లు తెలిపారు. కార్యక్రమంలోఊర పండగ ఉపసర్పంచ్ బొమ్మెర శ్రీనివాస్, మర్రి శేఖర్, కూర చంద్రం, సంతోష్ రెడ్డి, సిద్ధారెడ్డి, బాపురెడ్డి, నల్లపు శ్రీనివాస్, గణేష్, నాగరాజ్, పాలకుర్తి శేఖర్, బీసు సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## తాండూరులో కల్తీ కోవా గుట్టు రట్టు

120 కిలోల కల్తీ కోవా స్వాధీనం -- ఇద్దరు అరెస్ట్

ప్రజల ఆరోగ్యంతో చెలగాటమాడితే కఠిన చర్యలు: జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా



**వికారాబాద్. జనవరి 31. అఖండ భూమి న్యూస్ :** ప్రజల ఆరోగ్యానికి తీవ్ర ముప్పు కలిగించే విధంగా కల్తీ ఆహార పదార్థాల తయారీ, విక్రయాలకు పాల్పడుతున్న వారిపై వికారాబాద్ జిల్లా పోలీసులు ఉక్కుపాదం మోపుతున్నారు అని జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా, ఐపీఎస్ స్పష్టం చేశారు. ఎలాంటి ఉపేక్ష లేకుండా కఠిన చర్యలు తీసుకుంటామని ఆమె హెచ్చరించారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు తాండూరు పోలీస్ స్టేషన్ పరిధిలో కల్తీ కోవా తయారీ జరుగుతున్నట్లు వచ్చిన విశ్వసనీయ సమాచారం ఆధారంగా టాస్క్ ఫోర్స్ ఇన్స్పెక్టర్ ఎండి. అన్వార్ పాషా ఆధ్వర్యంలో ప్రత్యేక బృందం మెరుపు దాడులు నిర్వహించింది. ఈ తనిఖీల్లో సుమారు 120 కిలోల కల్తీ కోవాను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.ఈ అక్రమ వ్యాపారంలో పాల్గొన్న రాజస్థాన్ రాష్ట్రానికి చెందిన ప్రకాష్ విష్ణు, హైదరాబాద్ చాంద్రాయణగుట్టకు చెందిన మొహమ్మద్ సల్మాన్ అనే ఇద్దరు వ్యక్తులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. సీజ్ చేసిన కల్తీ కోవాతో పాటు నిందితులను తదుపరి చట్టపరమైన చర్యల నిమిత్తం తాండూరు పోలీసులకు అప్పగించారు. ఈ ఘటనపై తాండూరు పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు అధికారులు తెలిపారు. ఆహార పదార్థాల్లో కల్తీకి పాల్పడి ప్రజల ప్రాణాలతో చెలగాటమాడితే కఠిన చర్యలు తప్పవని జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా హెచ్చరించారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ఎక్కడైనా కల్తీ ఆహార పదార్థాల తయారీ లేదా విక్రయం జరుగుతున్నట్లు సమాచారం తెలిసిన వెంటనే పోలీసులకు తెలియజేయాలని ఆమె కోరారు.

## నిరుపేదలను ఆదుకోవడమే లక్ష్యం

గుంజు స్వచ్ఛంద సేవా సంస్థ సభ్యుడు రమేష్



**కోయిల కొండ జనవరి 31 (అఖండ భూమి న్యూస్):** కోయిలకొండ మండలంలోని నిరుపేద ప్రజలను ఆదుకోవడమే నా ముందున్న లక్ష్యం అని గుంజు స్వచ్ఛంద సేవా సంస్థ సభ్యుడు పెరికివీడు రమేష్ ముదిరాజ్ అన్నారు. శనివారం ఆయన కనాయపల్లి గ్రామంలో గ్రామంలోని వివేకానంద యువజన సంఘం సభ్యులతో కలిసి నిరుపేద ప్రజలకు బెడ్ షీట్స్, బియ్యం, పప్పు తదితర నిత్యవసర వస్తువులను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు పెన్నులు, పెన్సిల్స్, నోట్ బుక్స్, బ్యాగులు పంపిణీ చేయడం జరిగిందన్నారు, నిరుపేద ప్రజలను ఆదుకోవడానికి గుంజు స్వచ్ఛంద సంస్థ ఎప్పుడూ ముందుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# దోమకొండ ఊర పండగ చూతము రారండి

అంగరంగ వైభవంగా ఐదు రోజుల పండగ..
శనివారం కొలుపుల తల్లి గ్రామ పర్యటన..
ఘనంగా సార్గమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట..
దోమకొండ బూర్జు వద్ద జన జాతర..

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి జనవరి 31 (అఖండ భూమి న్యూస్):** కామారెడ్డి జిల్లా దోమకొండ మండల కేంద్రంలో ఈ నెల 30న ప్రారంభమైన దోమకొండ ఊర పండగ ఐదు రోజుల పండగ జన జాతరతో అంగరంగ వైభవంగా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. దోమకొండ కుల సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించే ఐదు రోజుల ఊరపండగ కు చుట్టుముట్టు ప్రాంతాల వారు తండోపతండాలుగా హాజరై అమ్మవార్లకు మొక్కులు చెల్లిస్తున్నారు. గ్రామంలోని చరిత్ర కలిగిన దోమకొండ బుర్జుకోట తో పాటు ఊరడమ్మ, ముత్యాలమ్మ, నల్ల పోచమ్మ, అగ్రహారం పోచమ్మ, , పెద్దమ్మ, దుర్గమ్మ , కట్ట మైసమ్మ ల ఆలయాల వద్ద భక్తుల రద్దీతో కిటకిటలాడాయి. ఆలయాల వ్ద రంగురంగుల విద్యుత్ దీపాలతో సకల సౌకర్యాలు కల్పిస్తూ భక్తులకు అన్ని ఏర్పాట్లు చేశారు. ఐదు రోజులు నిర్వహించే ఊర పండగకు ప్రత్యేక ఏర్పాట్లు, సౌకర్యాలు కల్పించారు. కొలుపుల తల్లి గ్రామ పర్యటన సందర్భంగా డప్పు వాయిద్యాలతో పాటు పోతరాజుల విన్యాసాలు, శివసత్తుల నాటి నృత్యములతో అంగరంగ వైభవంగా కనులవిందుగా కార్యక్రమాలు చేపట్టారు. దోమకొండ బూర్జ వద్ద సార్గమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టాపన చేశారు. మొత్తానికి దోమకొండ బూర్జు కర్నూలు బురుజుకు తక్కువ కాకుండా చెక్కుచెదరని రాతితో కట్టిన చరిత్ర కలిగిన కట్టడాలను చూసి భక్తులు సందర్శిస్తున్నారు. మొత్తానికి దోమకొండలో జాతర తలపిస్తుంది. ఫిబ్రవరి 1న తల్లికి రంగం, గావు, గ్రామం వదిలి పొలిమేరలలో వనభోజనాలు చేయడం, 2న ఊరడమ్మకు చేయడం, 3న కట్ట మైసమ్మ కు చేయడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో కుల సంఘాలతో పాటు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# ప్రజలు, వాకర్స్ సహకారంతో మాంజా తొలగింపు...




సైబరాబాద్ పోలీసుల స్పెషల్ డ్రైవ్..

**సైబరాబాద్ జనవరి 31 అఖండ భూమి న్యూస్ ప్రతినిధి కే.బి.రాజు:** ప్రజలకు గాయాలు, ప్రాణనష్టం జరగకుండా నివారించే ముందస్తు లక్ష్యంతో వీధులు, చెట్లు, విద్యుత్ స్తంభాలు, భవనాలపై కోసిన, తెగి పడిపోయి ఉన్న మాంజాను గుర్తించి తొలగించేందుకు సైబరాబాద్ పోలీసులు శనివారం ప్రత్యేక డ్రైవ్‌లు




నిర్వహించారు. ఈ డ్రైవ్ లో ప్రజలు, వాకర్స్ స్వచ్ఛందంగా పెద్ద ఎత్తున పాల్గొనడం విశేషం. ఈ డ్రైవ్‌లో భాగంగా గచ్చిబౌలి, అమీన్ పూర్, పటాన్‌చెరు, కొల్లూరు, ఐడి?ఏ బొల్లారం పోలీస్ స్టేషన్‌ల పరిధిలో విస్తృతంగా ఈ స్పెషల్ డ్రైవ్‌లు చేపట్టారు. ఈ క్రమంలో గచ్చిబౌలి పోలీసులు మూడు టీమ్ లుగా మారి కొండపూర్, మజీద్ బండ ప్రాంతాల్లో ప్రజల సహకారంతో చెట్లు, విద్యుత్ స్తంభాలు, రోడ్లు, భవనాలు తదితర ప్రాంతాల్లో తనిఖీలు చేశారు. ప్రమాదకర మాంజా ను వినియోగించవద్దని ప్రజలకు అవగాహన కల్పించారు. అలాగే అమీన్ పూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఇలాపూర్ మైదానం, తులసివనం కాలనీలో 150 వాకర్లతో కలిసి దారాలను తొలగించారు. వీటి వాడకం చట్ట విరుద్ధమని, కొన్నా, వినియోగించినా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ప్రజలకు అవగాహన కల్పించారు. పటాన్‌చెరు పోలీస్ స్టేషన్ పరిధిలోని మైత్రి గ్రౌండ్, సాకి చెరువు, ప్రభుత్వ ఆసుపత్రి తదితర ప్రాంతాల్లో స్థానికులతో కలిసి ప్రజలకు అవగాహన కల్పించారు. కొల్లూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని ఓఆర్‌ఆర్ రేడియల్ రోడ్డు, ఓజోన్ హైట్స్ గ్రౌండ్ తదితర ప్రాంతాల్లో ప్రజలకు అవగాహన కల్పించారు. ఐడిఏ బొల్లారం పోలీస్ స్టేషన్ల పరిధిలోని రోడ్లపై ఉన్న గాజు నూలును తొలగించారు.ప్రాణాంతక పతంగి నూలు తయారీ, విక్రయించినా, నిల్వ ఉంచినా లేదా వినియోగించినా చట్టపరమైన చర్యలు తప్పవని పోలీసులు హెచ్చరించారు. ఎక్కడైనా చైనా మాంజా అమ్మకాలు జరుగుతున్నట్లు గమనిస్తే వెంటనే డయల్ 100కి లేదా స్థానిక పోలీస్ స్టేషన్‌కు సమాచారం ఇవ్వాలని పోలీసులు ప్రజలను కోరారు. క్కడైనా మాంజా వేలాడుతూ కనిపిస్తే జాగ్రత్తగా దాన్ని తొలగించి డిస్పోజ్ చేయాలని పోలీసులు ప్రజలకు సూచించారు.

# కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా వ్యాప్తంగా 30 పోలీస్ యాక్ట్ అమలు

జిల్లా ఎస్పీ నితిక పంత్ ఐపీఎస్

**ఆసిఫాబాద్ జనవరి 31 అఖండ భూమి న్యూస్ :** కొమురంభీం, ఆసిఫాబాద్ జిల్లా లో 30 పోలీస్ యాక్ట్ అమలులో వునందున,ముందస్తు అనుమతి లేకుండా ప్రజా బహిరంగ కార్యక్రమాలు, సభలు, ర్యాలీలు నిషేధం జనవరి 31 వ తేదీ నుంచి ఫిబ్రవరి 28 వ తేది వరకు జిల్లా వ్యాప్తంగా 30 పోలీస్ యాక్ట్ నిబంధనలు వర్తిస్తాయి, ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు: జిల్లా ఎస్పీ కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లా వ్యాప్తంగా శాంతిభద్రతల దృష్ట్యా, ప్రశాంత వాతావరణ పరిస్థితులను మరింత సవ్యంగా కొనసాగించడానికి జనవరి 31 వ తేదీ నుండి ఫిబ్రవరి 28 వ తేది వరకు జిల్లా అంతటా 30 పోలీస్ యాక్ట్ అమల్లో ఉంటుందని జిల్లా ఎస్పీ నితిక పంత్ ఐపీఎస్ ఈ రోజు ఒక ప్రకటన లో తెలిపారు. 30 పోలీస్ యాక్ట్-1861 అమల్లో ఉన్నందున జిల్లాలో డిఎస్పి/ఎఎస్పీ లేదా ఆపై పోలీస్ ఉన్నతాధికారుల నుండి ముందస్తు అనుమతి లేకుండా ఎలాంటి ధర్నాలు, బహిరంగ సభలు, తదితర ప్రజలు గుమికూడి ఉండేవిధంగా కార్యక్రమాలు నిర్వహించడానికి సన్నాహాలు చేయరాదని తెలిపారు. నిషేధిత ఆయుధాలు, దురుద్దేశంతో నేరాలకు ఉసి కోలిపే ఎటువంటి ఆయుధాలు కల్గిఉండరాదని తెలిపారు. ప్రజా జనజీవనానికి ఇబ్బంది, చిరాకు కల్గించేందుకు దారితీసే ఇబ్బందికర ప్రజా సమావేశాలు, జన సమూహం అలాంటివి పూర్తిగా నిషేధం అన్నారు. చట్టపరమైన జారీచేసిన ఆదేశాలను ఎవరైనా ఉల్లంఘిస్తే 30 పోలీస్ యాక్ట్ 1861 ప్రకారం శిక్షార్హులు అవుతారని సూచించారు. నిషేధంలో ఉన్న నిబంధనలను తప్పనిసరిగా అందరూ పాటించాలన్నారు. ఎలాంటి కార్యక్రమాలు నిర్వహించాలన్న ముందస్తుగా దరఖాస్తు చేసుకొని అనుమతులు తీసుకోవాలని సూచించారు. 30 పోలీస్ యాక్ట్ అమల్లో ఉన్నందున ఎటువంటి అనుమతులు లేని ర్యాలీలు నిర్వహించిన వారిపై కఠినమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.



# గిరిజన ప్రాంత అభివృద్ధిపై కూటమి ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదు

అల్లూరి జిల్లా సిపిఐ పార్టీ కార్యదర్శి పొట్టిక సత్యనారాయణ

**కొయ్యూరు అల్లూరి జిల్లా జనవరి 31 (అఖండ భూమి న్యూస్):** గిరిజన ప్రాంత అభివృద్ధిపై పాలకులకు అధికారులకు చిత్తశుద్ధి లేదని భారత కమ్యూనిస్టు పార్టీ అల్లూరి జిల్లా కార్యదర్శి పొట్టిక సత్యనారాయణ అన్నారు. మండలంలో నడుంపాలెం జాతీయ రహదారి నుండి ఎం మాకవరం వరకు రహదారి నిర్మించాలని భారత కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో చేపట్టిన నిరసన దీక్ష నేటితో ఆరువ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా పొట్టిక సత్యనారాయణ మాట్లాడుతూ మన్య ప్రాంతంలో మారుమూల గ్రామాలకు రహదారి సౌకర్యాలు లేక డోలుమూతలతో అనేకమంది గర్భిణీలు రోగులు మృత్యువాత పడుతున్న ప్రభుత్వానికి చీమకుట్టినట్లయినా లేదని విమర్శించారు. ఎన్నికల్లో ప్రతి గ్రామానికి రహదారి నిర్మిస్తామని నాయకులు వాగ్దానాలు గుప్పించి ఎన్నికల అనంతరం పూర్తిగా విస్మరిస్తున్నారని ఆరోపించారు. జనసేన అధినేత డిప్యూటీ ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అడవి బాట పేరుతో డోలు మూతలు




లేని రహదారులు నిర్మిస్తామని ప్రగల్బాలు పలకారు తప్ప మన్య ప్రాంతంలో ఎక్కడ రోడ్లు నిర్మించిన దాఖలాలు లేవని ఆరోపించారు. జాతీయ రహదారికి కిలోమీటర్ దూరంలో ఉన్న ఎం మాకవరానికి రోడ్డును నిర్మించలేని కూటమి ప్రభుత్వం నాయకులు మారుమూల గ్రామాలకు ఈ విధంగా రోడ్లు నిర్మిస్తారో తెలియడం లేదన్నారు. గత ఆరు రోజులుగా ఎం మాకవరం రోడ్డు నిర్మాణానికై భారత కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో నిరసన దీక్ష చేపట్టిన మండలంలో ఉన్న అధికార కూటమి నాయకులకు కానీ అధికారులకు కానీ చలనం లేదని అన్నారు. వైయస్ఆర్ సీపీకి చెందిన సర్పంచ్ ఎంపీటీసీ రోడ్డు నిర్మించకపోతే రాజీనామాలు చేస్తామన్న ఎవరిలో కూడా స్పందన లేదని అన్నారు. ఎం మాకవరానికి రోడ్డు నిర్మాణం కల సహకారం అయ్యేంతవరకు కలసి వచ్చే పార్టీలతో నిరసన దీక్ష నిరంతరం కొనసాగిస్తామని ప్రభుత్వానికి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల సిపిఐ పార్టీ కార్యదర్శి ఉల్లి సూరిబాబు, జిల్లా కార్యవర్గ సభ్యులు ఇరవాడ దేముడు, ఎం మాకవరం ఎంపీటీసీ పొడుగు రత్నం సర్పంచ్ కూడా చిన్నతల్లి, వైఎస్ఆర్సిపి నాయకులు కూడా రాజబాబు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు వియ్యపు నానాజీ మాజీ సర్పంచ్ కుడుముల రాజు, మండల కార్యవర్గ సభ్యులు ఇరువాడ రాజు తదితరులు పాల్గొన్నారు

# నిరుపేదల సంక్షేమానికి తొలి ప్రాధాన్యం...

దేశానికే ఆదర్శంగా ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ...
పింఛన్ల పంపిణీలో జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్...



**కాకినాడ జిల్లా జగ్గంపేట జనవరి 31 (అఖండ భూమి న్యూస్):** భారతదేశంలో ఏ రాష్ట్రంలోనూ అమలుచేయని సంక్షేమ పథకాలను మన రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అమలు చేస్తోందని కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ అన్నారు. పింఛన్ల పంపిణీ అందులో ఒక భాగమన్నారు.శనివారం జగ్గంపేటలో జరిగిన ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రత పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.గ్రామంలో లబ్ధిదారుల ఇంటికి వెళ్లి వారికి పింఛన్లను అందజేశారు.ఈ సందర్భంగా జ్యోతుల నవీన్ మాట్లాడుతూ ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పథకంతో దేశానికే ఆదర్శంగా నిలిచామన్నారు.ఆదివారం వస్తుంది అంటే ఒకరోజు ముందే పింఛన్లు అందించడం జరుగుతుందన్నారు.సంక్షేమంతో పాటు అభివృద్ధిలోనూ దూసుకుపోతున్నామన్నారు. జగ్గంపేట నియోజకవర్గంలో ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ ఆధ్వర్యంలో వృద్ధులకు, వితంతువులకు, విభిన్న ప్రతిభవంతులకు, వివిధ కులాల వారికి సామాజిక, ఆర్థిక భద్రత కోసం పింఛన్లు అందిస్తున్నామని ఆయన అన్నారు. మొత్తం నియోజకవర్గానికి సంబంధించి కోట్లాది రూపాయలుపంపిణీ జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్విఎస్ అప్పలరాజు, జీను మణిబాబు, బుర్రి సత్తిబాబు, రాష్ట్ర డైరెక్టర్ వెన్న శివ, దేవరపల్లి మూర్తి, పిలా మహేష్, మారిశెట్టి రాధా, కొంద్రోతు శ్రీను , నలమాటి ఆనంద్, సాంబత్తుల చంద్రశేఖర్ రాజేష్, అరటా పోలీస్, పంచాయతీ సెక్రెటరీ శివ, కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# జూపాడుబంగ్లా ఎం.పీ.పీ పై అవిశ్వాసం విజయవంతం... జూపాడుబంగ్లా మండలం రాజకీయాల్లో టి.డి.పి పీఠం కైవసం



**నందికొట్కూరు జనవరి 31 (అఖండ భూమి న్యూస్):** నంద్యాల జిల్లా జూపాడుబంగ్లా మండల రాజకీయాల్లో కీలక పరిణామం చోటుచేసుకుంది.మండల పరిషత్ అధ్యక్షుడు (ఎంపీపీ) పై తీసుకువచ్చిన అవిశ్వాస తీర్మానం విజయవంతమవడంతో అధికార మార్పు చోటు చేసుకుంది.ఈ అవిశ్వాస ప్రక్రియలో తెలుగుదేశం పార్టీ (టిడిపి) ఆధిపత్యం ప్రదర్శించి మండల పరిషత్ పీఠాన్ని కైవసం చేసుకుందని నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్త. జయసూర్య శనివారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మండల పరిషత్ సభ్యుల మెజారిటీ మద్దతుతో అవిశ్వాస తీర్మానం ముందుకు వచ్చిందన్నారు.అభివృద్ధి పనుల్లో ఆలస్యం, సభ్యులతో సమన్వయం లోపం, పరిపాలనలో పారదర్శకత లేకపోవడం వంటి అంశాలపై అసంతృప్తి వ్యక్తమవడంతో ఈ అవిశ్వాస తీర్మానం తీసుకువచ్చినట్లు చెప్పారు. అవిశ్వాస తీర్మానం సందర్భంగా మండల పరిషత్ కార్యాలయం వద్ద గట్టి పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అధికారులు అప్రమత్తంగా వ్యవహరించారు.ఓటింగ్ ప్రక్రియలో మెజారిటీ సభ్యులు అవిశ్వాసానికి అనుకూలంగా ఓటు వేయడంతో ఎం.పీ.పీ పదవి కోల్పోయారు. ఈ పరిణామంతో జూపాడుబంగ్లా మండల రాజకీయ సమీకరణాలు పూర్తిగా మారిపోయాయి.టిడిపి శ్రేణులు దీన్ని తమ రాజకీయ విజయంగా భావిస్తూ,మండల అభివృద్ధి కోసం కట్టుబడి పనిచేస్తామని ప్రకటించాయి. ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇస్తామని, గ్రామీణాభివృద్ధి, రోడ్లు,తాగునీరు,సంక్షేమ పథకాల అమలు వేగవంతం చేస్తామని పార్టీ నాయకులు వెల్లడించారు. స్థానిక ప్రజలు మాత్రం కొత్త నాయకత్వం నిజంగా అభివృద్ధిపై దృష్టి పెడుతుందా లేదా అన్న దానిపై ఆసక్తిగా గమనిస్తున్నారు.మండల రాజకీయాల్లో ఈ మార్పు భవిష్యత్తు ఎన్నికలపై కూడా ప్రభావం చూపే అవకాశముందని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

# అభయాంజనేయం శేరిలింగంపల్లి రక్షణ కవచం: అనిల్ కుమార్ యాదవ్



**రంగారెడ్డి జనవరి 31 (అఖండ భూమి న్యూస్):** నియోజకవర్గ పరిధిలోని నల్లగండ్ల డివిజన్ పరిధిలోని గుల్మోహర్ పార్క్ కాలనీలోని శ్రీ శ్రీ శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయం ద్వితీయ వార్షికోత్సవం సందర్భంగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన పూజ కార్యక్రమంలో పాల్గొన్న శేరిలింగంపల్లి నియోజకవర్గం సీనియర్ కాంగ్రెస్ నాయకులు అనిల్ కుమార్ యాదవ్ ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ శేఖర్ సాగర్ ఘనంగా సన్మానించారు. ప్రధాన కార్యదర్శి వెంకటేష్ గౌడ్ సమక్షంలో ఆలయం ప్రధాన అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయం ఆవరణంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం భక్తులతో కలిసి స్థానిక కాలనీ కి సంబంధించిన పలు అంశాలపై చర్చించారు. ప్రజా ప్రభుత్వం ఆధ్వర్యంలో స్థానిక కాలనీ ప్రజలకు సౌకర్యార్థం నాణ్యమైన రోడ్ ల నిర్మాణం చెప్పట్టిన విషయాన్ని గుర్తు చేశారు. ప్రతి నిత్యం కాలనీ ప్రజలు అందుబాటులో ఉంటానని, కాలనీ అభివృద్ధికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు టీపీసీసీ కార్యదర్శి సామల్ కార్తీక్, యువజన విభాగం డివిజన్ అధ్యక్షులు మహేందర్,లవన్ కుమార్, ఆకాష్, ఇమ్రాన్, నాగరాజు, విద్యార్థి నాయకులు మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# చింతల శ్రీధర్ యాదవ్ 5వ వర్ధంతి సందర్భంగా సేవా కార్యక్రమం ఎం ఆర్ వై ఫౌండేషన్...



**రంగారెడ్డి జనవరి 31 (అఖండ భూమి న్యూస్):** చింతల శ్రీధర్ యాదవ్ 5వ వర్ధంతి సందర్భంగా ఎం ఆర్ వై ఫౌండేషన్ ఆధ్వర్యంలో శనివారం కొండాపూర్ ఆసుపత్రి పరిసర ప్రాంతంలో రోగులు వారి సహాయకులకు భోజన పంపిణీ, పండ్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమాన్ని చింతల శ్రీకాంత్ యాదవ్ అతని కుటుంబం ఏర్పాటు చేశారు. ఈ సేవా కార్యక్రమంలో ఎం ఆర్ వై ఫౌండేషన్ ఫౌండర్, ఛైర్మన్ మారబోయిన రవి యాదవ్ బీఆర్ఎస్ కుటుంబ సంభ్యులు పాల్గొని, మానవతా విలువలను చాటుతూ స్వయంగా సేవా కార్యక్రమాలను పర్యవేక్షించారు. కష్టాలలో ఉన్నవారికి తోడుగా నిలవడమే చింతల శ్రీధర్ యాదవ్ ఆశయమని పేర్కొంటూ, ఆ స్ఫూర్తితో ఎం ఆర్ వై ఫౌండేషన్ నిరంతరం సేవా కార్యక్రమాలు కొనసాగిస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో భాగంగా ఆసుపత్రికి వచ్చిన రోగులు, వారి కుటుంబ సభ్యులు హర్షం వ్యక్తం చేస్తూ ఎం ఆర్ వై ఫౌండేషన్‌కు కృతజ్ఞతలు తెలిపారు. మానవ సేవే మాధవ సేవ అన్న భావనతో, సమాజ సేవలో ఎం ఆర్ వై ఫౌండేషన్ ముందుండి నడుస్తుందని మారబోయిన రవి యాదవ్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సురేష్ యాదవ్, వెంకట్ యాదవ్, ప్రేమ్, ప్రవీణ్ యాదవ్, ప్రభాకర్ గౌడ్, వెంకటాచారి,సుమన్, గంగాధర్ గౌడ్, మున్నా, సాయి నందన్ ముదిరాజ్, పవన్, చందు గౌడ్,సురేష్, కృష్ణ, శివాజీ, మహేష్, నర్సింహా, వెంకట్, సతి గౌడ్, రాజుచారి, రఫీక్, కే.రాజేశ్వరి, అనిల్ యాదవ్, ప్రసాద్, శ్రీశైలం యాదవ్, తుమ్మటి వినోద్ యాదవ్, పంతం శివ యాదవ్,చింతల నిఖిల్ యాదవ్, పంతం సునీల్ యాదవ్, తుమ్మటి నవీన్ యాదవ్, సాయి యాదవ్, చింతల కిషోర్ యాదవ్, పండు,సాంసంగ్ తదితరులు పాల్గొన్నారు...

# కామారెడ్డి బల్దియా పై బిజెపి జెండా ఎగురవేయడం ఖాయం

కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకట రమణారెడ్డి..



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి జనవరి 31 (అఖండ భూమి న్యూస్):** కామారెడ్డి మున్సిపాలిటీ పై ఈసారి బిజెపి జెండా ఎగురవేసి పీఠం దక్కించుకోవడం ఖాయమని కామారెడ్డి ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి అన్నారు. శనివారం కామారెడ్డి జిల్లా బిజెపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఈ సందర్భంగా మాట్లాడారు. కామారెడ్డిలో మెజార్టీ కౌన్సిలర్ల స్థానాలను బిజెపి కైవసం చేసుకుంటుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. అవినీతి లేని పాలన అందించాలంటే కామారెడ్డి పట్టణ ప్రజలు బిజెపికి ఒకసారి అవకాశం ఇచ్చి చూడాలని అన్నారు. గత 30 సంవత్సరాలుగా కాంగ్రెస్, బి ఆర్ ఎస్ పార్టీలకు పట్టం కట్టారని అన్నారు. గత పాలకులు అవినీతి పాలన అందించి కామారెడ్డి అభివృద్ధిని అడ్డుకున్నారని దుయ్యబట్టారు. సెటిల్మెంట్లు, భూకబ్జాలు, లేని రోడ్లు నిర్మించినట్లు, ఉన్నవి లేనట్టు, మున్సిపాలిటీ ఆదాయానికి భారీగా గండి కొట్టారని అన్నారు. గత రెండు సంవత్సరాలు నుండి ఎమ్మెల్యేగా విజయం సాధించినప్పటి నుండి ఆరు లక్షల వరకు ఉన్న ఆదాయమును 11 లక్షల వరకు పెంచామని అన్నారు. అవినీతి మున్సిపల్ పాలకవర్గాలతో కామారెడ్డి అభివృద్ధి కుంటుపడిందని అన్నారు. ఇలాంటి అవినీతి పాలకవర్గాలకు కాకుండా కామారెడ్డిని అన్ని రంగాలలో అభివృద్ధి చేసి మోడల్ కామారెడ్డిగా ఏర్పాటు చేయడానికి కామారెడ్డి పట్టణ ప్రజలు బిజెపి వైపు మొగ్గు చూపుతున్నారని అన్నారు. అవినీతి పాలన అందించి దండుకునేవారు కావాలో, అభివృద్ధిలో పరుగులు పెట్టించే బిజెపి పాలకవర్గం కావాలో ప్రజలు ఒకసారి ఆలోచించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షుడు నీలం చిన్న రాజులు, నరేందర్ రెడ్డిలు పాల్గొన్నారు.

# నామినేషన్ పరిశీలనలో బందోబస్తు కట్టుదిట్టం

మున్సిపల్ కార్పొరేషన్‌లో ఏర్పాట్లను తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ డి.జానకి ఐపీఎస్



**మహబూబ్‌నగర్. జనవరి 31. (అఖండ భూమి న్యూస్ ) :** మున్సిపల్ ఎన్నికల ప్రక్రియలో భాగంగా శనివారం నామినేషన్ పత్రాల పరిశీలన జరుగుతున్న నేపథ్యంలో మహబూబ్‌నగర్ మున్సిపల్ కార్పొరేషన్‌లో ఏర్పాటు చేసిన బందోబస్తు ఏర్పాట్లను జిల్లా ఎస్పీ డి.జానకి, ఐపీఎస్ స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా భద్రతా చర్యలు, పోలీస్ సిబ్బంది విధుల నిర్వహణ తీరును పరిశీలించి సంబంధిత అధికారులకు పలు కీలక సూచనలు చేశారు. నామినేషన్ పత్రాల పరిశీలన సమయంలో అభ్యర్థులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా సక్రమమైన ఏర్పాట్లు చేయాలని ఎస్పీ అధికారులను ఆదేశించారు. ఎన్నికల ప్రవర్తన నియమావళిని కచ్చితంగా అమలు చేయాలని, ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు అవకాశం లేకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఎన్నికల ప్రక్రియ మొత్తం శాంతియుతంగా, పారదర్శకంగా సాగేలా పోలీస్ శాఖ పూర్తిస్థాయిలో అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. ఈ తనిఖీల్లో మున్సిపల్ కమిషనర్ రామంజుల రెడ్డి, వన్‌టౌన్ ఇన్‌స్పెక్టర్ అప్పయ్యతో పాటు ఇతర అధికారులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు. ఎన్నికల నిర్వహణలో చట్టం, శాంతిభద్రతలకు ప్రాధాన్యం ఇచ్చి సమన్వయంతో పనిచేయాలని ఎస్పీ సూచించారు.

# పదవి విరమణ శుభాకాంక్షలు తెలిపిన మహర్ సమాజం



**ఆసిఫాబాద్ జనవరి 31.అఖండ భూమి న్యూస్ :** కొమురంభీం జిల్లా, ఆసిఫాబాద్ డివిజన్ లోని దుర్గం శంకరయ్య సీబీ ఓ ఆడిట్ అధికారి గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ సెర్ప్ పదవి విరమణ శుభాకాంక్షలు. కొమురంభీం జిల్లా లోని మహర్ కమ్యూనిటీ తరపున దుర్గం శంకరయ్య కి పదవి విరమణ కార్యక్రమం లో మహర్ సమాజం హృదయపూర్వక పదవి విరమణ శుభాకాంక్షలు.తెలియజేశారు. సుదీర్ఘకాలం పాటు నిజాయితీ, క్రమశిక్షణ, సేవాభావంతో ప్రజాసేవలో అంకితభావంగా పనిచేసిన మీ సేవలు అమూల్యమైనవి. మీ సేవల ద్వారా అనేక మందికి ఆదర్శంగా నిలిచారు. పదవి విరమణ అనంతరం మీ జీవితం ఆరోగ్యం, ఆనందం, ప్రశాంతతతో నిండి ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాము. మీ అనుభవం, మార్గదర్శకత్వం సమాజానికి ఎల్లప్పుడూ ప్రేరణగా నిలవాలని ఆశిస్తున్నాము.

# కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ రేపు అనగా ఫిబ్రవరి ఒకటో తేదీ కాకినాడ మెక్లోరిన్ గ్రౌండ్లో ప్రమాణ స్వీకార మహోత్సవం, ఏర్పాట్లు పరిశీలించిన కాకినాడ సిటీ ఎమ్మెల్యే వనమాడి వెంకటేశ్వరరావు,



**జగ్గంపేట జనవరి 31 (అఖండ భూమి న్యూస్):** కాకినాడ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడిగా రెండవసారి బాధ్యత స్వీకరించి రేపు అనగా ఫిబ్రవరి ఒకటో తేదీ ఆదివారం సాయంత్రం కాకినాడ పిఆర్ కాలేజీ మెక్లరిన్ ప్రమాణ స్వీకారం చేసేందుకు తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా ఏర్పాట్లు చేస్తున్నారు. అందులో భాగంగా ఏర్పాట్లను జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ తో కలిసి కాకినాడ సిటీ ఎమ్మెల్యే వనమాడి వెంకటేశ్వరరావు ( కొండబాబు), ఏర్పాట్లు పరిశీలించారు. తెలుగుదేశం పార్టీని సమర్థవంతంగా నడిపించి జిల్లాలో తిరుగులేని శక్తిగా మలచిన జ్యోతుల నవీన్ ను మళ్లీ నాయకత్వం ఆయన సేవలను గుర్తించి రెండోసారి జిల్లా టిడిపి అధ్యక్షుడిగా నియమించడం తో ఆయన ప్రమాణస్వీకారం మహోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నామని తెలియజేశారు.

అఖండ భూమి

ఆదివారం 01-02-2026

## సీఎం.ఆర్.ఎఫ్ చెక్కులు అందచేసిన ప్రత్తిపాటి



**చిలకలూరిపేట జనవరి 31 (అఖండ భూమి న్యూస్):** అనారోగ్య బాధితులకు ప్రభుత్వం నుంచి మంజూరైన ముఖ్యమంత్రి సహాయ నిధి నగదు చెక్కుల్ని ప్రత్తిపాటి లబ్ధిదారులు, వారి కుటుంబసభ్యులకు అందచేశారు. శనివారం తన నివాసంలో లబ్ధిదారులతో మాట్లాడిన ప్రత్తిపాటి.. అనంతరం వారికి నగదు చెక్కులు అందించి ప్రభుత్వం తరుపున భరోసా అందించారు. మొత్తం 26 మంది లబ్ధిదారులకు రూ.16.73 లక్షల విలువైన చెక్కులను ప్రత్తిపాటి స్వయంగా అందచేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ కరిముల్లా, మండల అధ్యక్షులు జవ్వాజి మధన్ మోహన్, కామినేని సాయిబాబు, పట్టణ అధ్యక్షులు పఠాన్ సమాధ్ ఖాన్ ప్రధాన కార్యదర్శి మద్దుమాల రవి, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ పిల్లి కోటేశ్వరరావు, టీడీపీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ భరోసా పింఛన్లు మరియు సీ.ఎం.ఆర్.ఎఫ్ చెక్కుల పంపిణీ కార్యక్రమం...

ముఖ్య అతిథిగా.. గిత్త.జయసూర్య, ఎమ్మెల్యే, నందికొట్కూరు.



**నందికొట్కూరు జనవరి 31 (అఖండ భూమి న్యూస్):** నందికొట్కూరు నియోజకవర్గం, పగిడ్యాల మండలం ఎం. ఘణపురం,ఎన్. ఘణపురం, గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని, లబ్ధిదారుల ఇంటికి వెళ్లి పంపిణీ చేసిన నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్త. జయసూర్య.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం ప్రజలకు చేసిన మోసాలను వివరించారు.అలాగే రానున్న రోజుల్లో అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ,అభివృద్ధి కార్యక్రమాలు ఇంటి వద్దకే చేరుతాయని పింఛన్ పెంచి ఒకటో తారీకు సెలవు దినాలు అయితే ముందు రోజే పంపిణీ చేసిన ఘనత దేశ చరిత్రలోనే ఒక్క మన ముఖ్యమంత్రి నారా.చంద్రబాబు నాయుడుకి చెందుతుందని నందికొట్కూరు ఎమ్మెల్యే,గిత్త. జయసూర్య కొనియాడారు. అనంతరం ముఖ్యమంత్రి సహాయనిధి ( సీ.ఎం.ఆర్.ఎఫ్) ద్వారా ప్రాతకోట గ్రామంలో,డి.లక్ష్మీదేవి గారికి 20000/- రూపాయలు మంజూరైన చెక్కును లబ్ధిదారులుకు ఎమ్మెల్యే గిత్త. జయసూర్య చేతుల మీదుగా పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో పగిడ్యాల మండల కన్వీనర్ పలుచాని. మహేశ్వర్ రెడ్డి, తెలుగుదేశం పార్టీ నంద్యాల పార్లమెంటు జిల్లా కార్యదర్శి సగినేలా.రమణ, టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## “ఎన్టీఆర్-భరోసా పింఛన్ల పంపిణీ” కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఏపీ.ఈ.డబ్ల్యూ. డి.సి.రాష్ట్ర డైరెక్టర్ జి.నాగముని



**నందికొట్కూరు జనవరి 31 (అఖండ భూమి న్యూస్):** కర్నూలు పట్టణంలో ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ కార్యక్రమంలో ఏపీ.ఈ.డబ్ల్యూ.ఐ డి.సి.రాష్ట్ర డైరెక్టర్ జి.నాగముని ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద బడుగు బలహీన వర్గాల కోసం మన ముఖ్య మంత్రివర్యులు నారా.చంద్రబాబు నాయుడు 1వ తేదీ ఆదివారం కావడంతో పింఛన్ దారులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా 31వ తేదీనే ముందస్తుగా పింఛన్లను పంపిణీ చేయడం జరిగింది. అని ఈ పింఛన్లు పంచడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. పేదలు,వృద్ధులు, దివ్యాంగులు, వితంతువులకు, ప్రభుత్వం అందిస్తున్న ఎన్టీఆర్ భరోసా పింఛన్లు వారి జీవితాల్లో నిజమైన భరోసాగా నిలుస్తున్నాయి.అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు చేరేలా నిరంతరం కృషి చేస్తున్నాం.పేదల సంక్షేమమే మా ప్రభుత్వ లక్ష్యం అని అయన తెలిపారు.ఈ కార్యక్రమంలో అధికారులు, సచివాలయం సిబ్బంది,టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు,తదితరులు, పాల్గొనడం జరిగింది.

## పెన్షన్ పంపిణీలో పారదర్శకత చూపిస్తున్న కూటమి ప్రభుత్వం

సెలవు దినాలలో ఒకరోజు ముందుగానే పెన్షన్ పంపిణీ.



**ఆలమూరు, జనవరి 31(అఖండ భూమి న్యూస్):**రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం పెన్షన్ పంపిణీలో పారదర్శకత కనబరుస్తోంది. ఒకరోజు కూడా పెన్షన్ ఆలస్యం కాకూడదనే ఉద్దేశంతో పెన్షన్ దారులకు ఇబ్బంది కలగకుండా సెలవు దినాలలో ఒకరోజు ముందుగానే పెన్షన్ పంపిణీ చేస్తున్నారు.ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేనుసారం కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు, జనసేన పార్టీ కొత్తపేట నియోజకవర్గం ఇన్చార్జి బండారు శ్రీనివాస్ పిలుపుమేరకు మండల కేంద్రం ఆలమూరులోని రాజు గారి దివాణంలో భీమాల వీరాయమ్మ అనే వృద్ధ మహిళకు పింఛన్ పంపిణీ చేసిన జనసేన పార్టీ నాయకుడు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఐక్య కాపునాడు ఆలమూరు మండల ప్రెసిడెంట్ గొర్రిపూడి పెద్దకాపు,సచివాలయ సిబ్బందితో కలిసి పెన్షన్ దారుల ఇంటి వద్దకు వెళ్లి పెన్షన్ పంపిణీ చేశారు.ప్రభుత్వ అధికారులతో కలిసి పెన్షన్ పంపిణీ చేసేటప్పుడు పెన్షన్ దారుల కళ్ళల్లో ఆనందాన్ని చవిచూస్తున్నామని పెన్షన్ పంపిణీలో పాల్గొనటం చాలా సంతోష దాయకమని గొర్రెపూడి పెద్దకాపు ఈ సందర్భంగా తెలియజేశారు.



## వీరాయిపాలెం గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ


**యర్రగొండపాలెం జనవరి 31 (అఖండ భూమి న్యూస్):** ఎన్టీఆర్ భరోసా పెన్షన్ కార్యక్రమం లో భాగంగా ఒకరోజు ముందుగానే పెన్షన్ల పంపిణీ కార్యక్రమం లో సచివాలయం సిబ్బంది తెలుగుదేశం పార్టీ కార్యకర్త నల్లబోతుల సుబ్బారావు ఎర్రగొండపాలెం పంచాయతీ వీరాయిపాలెం గ్రామం ఉదయ 6 గంటలక్నే సచివాలయ ఉద్యోగస్తులతో కలిసి ఎన్టీఆర్ భరోసా పింఛన్ పంపిణీ చేయడం జరిగింది.

## చిన్న గుడిపాడు గ్రామంలో ఎన్టిఆర్ భరోసా పెన్షన్ పంపిణీ చేసిన గూడూరి ఎరిక్షన్ బాబు



**దోర్నాల జనవరి 31 (అఖండ భూమి న్యూస్):** మార్కాపురం జిల్లా యర్రగొండపాలెం నియోజకవర్గం దోర్నాల మండలం లోని చిన్న గుడి పాడు గ్రామం లో ఎన్టిఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న యర్రగొండపాలెం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్ చార్జ్ శ్రీ గూడూరి ఎరిక్షన్ బాబు , మార్కెట్ యార్డ్ చైర్మన్ చేకూరి సుబ్బారావు , దోర్నాల మండల అధ్యక్షులు షేక్ మాబు , ఎంపీడీవో , పంచాయతీ కార్యదర్శి నలగాటి శివ కోటేశ్వరరావు , అధికారులు మరియు మండల కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## రంపచోడవరం గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ ప్రజలతో మమేకమైన కూటమి నేతలు



**రంపచోడవరం, జనవరి 31 (అఖండ భూమి న్యూస్):** పోలవరం జిల్లా రంపచోడవరం మండలం రంపచోడవరం గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఎన్టీఆర్ భరోసా పింఛన్ కార్యక్రమం శుక్రవారం విజయవంతంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బందితో పాటు కూటమి సభ్యులు కలిసి అర్హులైన లబ్ధిదారులకు పింఛన్లు పంపిణీ చేశారు. వృద్ధులు, వికలాంగులు, విధవలు, ఒంటరి మహిళలు వంటి బలహీన వర్గాలకు ప్రభుత్వం అందిస్తున్న ఈ పింఛన్ పథకం వారి జీవితాల్లో భరోసాగా నిలుస్తోందని ఈ సందర్భంగా నేతలు పేర్కొన్నారు. ఇంటింటికీ వెళ్లి పింఛన్లు అందజేయడం ద్వారా ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సౌకర్యవంతంగా సేవలు అందిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అరకు పార్లమెంట్ ఉపాధ్యక్షులు అడబాల బాపిరాజు, జనసేన పార్టీ మండల అధ్యక్షులు పాపోలు శ్రీనివాసు, బీజేపీ నాయకులు రౌతు వీరబాబు, పాటోజు సురేష్, లక్ష్మి, సంకూరు పెంటమ్మ, సత్యనారాయణ తదితర కూటమి నాయకులు పాల్గొన్నారు. నేతలు మాట్లాడుతూ, పేదల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, ఎన్టీఆర్ భరోసా పింఛన్ వంటి పథకాలు ప్రజల జీవితాల్లో ఆర్థిక భద్రతను కల్పిస్తున్నాయని అన్నారు. భవిష్యత్తులో కూడా ప్రతి అర్హుడికి ప్రభుత్వ పథకాలు అందేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. పింఛన్ అందుకున్న లబ్ధిదారులు ప్రభుత్వం తీసుకుంటున్న ఈ చర్యల పట్ల సంతోషం వ్యక్తం చేస్తూ, ఇంటి వద్దకే వచ్చి పింఛన్ అందించడం వల్ల తమకు ఎంతో ఉపశమనం కలిగిందని తెలిపారు. కార్యక్రమం మొత్తం సౌహార్ద వాతావరణంలో ప్రశాంతంగా సాగింది.

# జగన్ ధనాశ నుంచే నకిలీమద్యం.. కల్తీనెయ్యి పుట్టాయి : ప్రత్తిపాటి

దేశంలోనే గొప్ప ధనవంతుడిని కావాలన్న జగన్ అత్యాశే.. ప్రజల ప్రాణాల మీదకు వచ్చింది.

సామాజిక పింఛన్ల పంపిణీ అనంతరం మీడియాతో మాట్లాడిన మాజీమంత్రి ప్రత్తిపాటి.





**చిలకలూరిపేట జనవరి 31 (అఖండ భూమి న్యూస్):** పేదలకు అందించే సామాజిక పింఛన్ల అందజేతలో దేశంలో మరే రాష్ట్రప్రభుత్వమూ చేయని విధంగా కూటమి ప్రభుత్వం నిబద్ధతతో పనిచేస్తోందని, రాష్ట్ర ఆదాయంతో పనిలేకుండా చంద్రబాబు ప్రజలకు ఇచ్చిన మాటకు కట్టుబడి అన్నివర్గాలకు సంక్షేమ ఫలాలు అందిస్తున్నారని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు.శనివారం ఆయన పట్టణంలోని 8వ వార్డు, శాంతినగర్, టిడ్కో గృహ సముదాయంతో (ఎన్టీఆర్ నగర్) పాటు.. చిలకలూరిపేట రూరల్ మండలం మురికిపూడి, నాదెండ్ల మండలం గణపవరం, యడ్లపాడు మండల కేంద్రాల్లో కూటమినాయకులతో కలిసి సామాజిక పింఛన్లు అందచేశారు. నియోజకవర్గం మొత్తం 35,745 మందికి 15.49 కోట్ల రూపాయల పెన్షన్లు అందజేశారు. పట్టణంలో 10,890 మందికి 4.83కోట్లు, రూరల్ మండలం 8389మందికి 3.60కోట్లు, నాదెండ్ల మండలం 8660 మందికి 3.73కోట్లు, యడ్లపాడు మండలం 7806 మందికి 3.33కోట్లు అందజేసినట్టు ప్రత్తిపాటి తెలిపారు. టిడ్కో గృహ సముదాయం వద్ద పింఛన్లు అందచేసిన అనంతరం ప్రత్తిపాటి విలేకరులతో మాట్లాడారు.

**పథకాల అమల్లో చంద్రబాబు దేశానికే ఆదర్శం....**

దేశంలో మరే రాష్ట్రంలో లేని విధంగా, ప్రతినెలా 1వ తేదీన సెలవు వస్తే, ముందురోజే పింఛన్లు పంపిణీ చేయాలన్న ప్రభుత్వ ఆలోచనపై ప్రజలు సంతోషం వ్యక్తంచేస్తున్నారని ప్రత్తిపాటి చెప్పారు. ఏపీ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలను ఇతర దేశాలు ప్రామాణికంగా తీసుకుంటున్నాయని, ఆచరణలో పెట్టేందుకు తహతహలాడుతున్నాయని ప్రత్తిపాటి చెప్పారు. పింఛన్ల పంపిణీ, తల్లికి వందనం, స్త్రీశక్తి, దీపం పథకం, అన్నా క్యాంటీన్ల తో పేద, మధ్యతరగతి వర్గాలకు మేలు చేయడంతో పాటు, పెట్టుబడుల ఆకర్షణలోనూ చంద్రబాబు దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నారని ప్రత్తిపాటి కొనియాడారు. దేశానికి వచ్చిన పెట్టుబడుల్లో 25శాతం పెట్టుబడులు.. 18 నెలల్లో 25 లక్షల కోట్ల పెట్టుబడుల్ని రాష్ట్రానికి ఆకర్షించడం ద్వారా, చంద్రబాబు నాయకత్వంలోని రాష్ట్రం పెట్టుబడుల సాధనలోనూ దేశంలో అగ్రస్థానంలో నిలిచిందన్నారు. పెట్టుబడిదారులు, పారిశ్రామికవేత్తల ఆలోచనలు ఏపీవైపు మళ్లించడంలో చంద్రబాబు విజన్ విజయం సాధించిందన్నారు.

**జగన్ కల్తీమద్యం బాధితుల వేదన..రోదన....**

ప్రజలు ఎన్నుకున్న ముఖ్యమంత్రి రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తుంటే, అందుకు అడ్డుపడే మాజీ ముఖ్యమంత్రిని ఈ రాష్ట్రంలో చూస్తున్నామని ప్రత్తిపాటి అసహనం వ్యక్తంచేశారు. అభివృద్ధిని అడ్డుకుంటూ విధ్వంసాన్నే నమ్ముకున్న వారిని ప్రజలు ఎప్పటికీ నమ్మరని ఆయన చెప్పారు. జగన్ ఐదేళ్లలో అమ్మిన కల్తీ, హానికారక మద్యం బాధితుల వేదన, రోదనను ఇప్పటికీ ప్రత్యక్షంగా చూస్తున్నామని, వేలమంది ప్రాణాలు కోల్పోతే, లక్షలాది కల్తీ మద్యం బాధితులు అవయవ లోపాలతో ఇప్పటికీ నరకం అనుభవిస్తున్నారని ప్రత్తిపాటి చెప్పారు.

**జగన్ అత్యాశ నుంచే నకిలీమద్యం...కల్తీనెయ్యి పుట్టాయి**

ధనార్జనే ధ్యేయంగా, పరమ పవిత్రమైన తిరుమల లడ్డూ ప్రసాదాన్ని కల్తీ చేయించిన జగన్ తీరుపై యావత్ దేశమే సిగ్గుపడుతోందని ప్రత్తిపాటి ఆగ్రహం వ్యక్తంచేశారు. దేశంలో అందరికంటే గొప్ప ధనవంతుడిని కావాలనేది జగన్ కోరికని, దానిలో భాగంగానే నకిలీమద్యం.. కల్తీనెయ్యిని పుట్టించడం ద్వారా ఆయన క్షమించలేని దురాగతాలకు ఒడిగట్టాడన్నారు. జగన్ ఇప్పటికైనా తన విధ్వంసకర ఆలోచనలు మానుకోవాలని, ప్రజల్ని అవాస్తవాలతో నమ్మించే ప్రయత్నాలు మానుకోవాలని, చంద్రబాబు అభివృద్ధికి అడ్డుతగిలే ప్రయత్నాలు విడనాడాలని ప్రత్తిపాటి సూచించారు. చంద్రబాబు క్రెడిబులిటీ ముందు... జగన్ విధ్వంసకర ఆలోచనలు, దిగజారుడు రాజకీయాలు, కుట్రలు ఎప్పటికీ నిలబడవని ప్రత్తిపాటి స్పష్టం చేశారు.

**ద్రోహాన్ని కప్పిపుచ్చుకోవడానికే వైసీపీ ఎదురుదాడి..**


సీబీఐ, సిట్ స్పష్టంగా లడ్డూ ప్రసాదం తయారీలో కల్తీనెయ్యి వాడారని తేల్చినా, పాలులేకుండా కెమికల్స్, రసాయనాలతో తయారుచేసిన నెయ్యిని వినియోగించారని స్పష్టంగా పేర్కొన్నా, వైసీపీ తమకు క్లీన్ చిట్ ఇచ్చినట్టు ప్రజల్ని నమ్మించే ప్రయత్నాలు చేస్తోందని ప్రత్తిపాటి ఆరోపించారు. కొన్ని మీడియా సంస్థలు కూడా జగన్ కు వత్తాసు పలుకుతూ ప్రజల్ని తప్పుదారి పట్టించే ప్రయత్నాలు చేయడం మంచిదికాదని, బాధ్యతాయుతంగా వాస్తవాలు ప్రజలముందు ఉంచాలని ప్రత్తిపాటి అభిప్రాయపడ్డారు. చేసిన ద్రోహాన్ని కప్పిపుచ్చుకోవడానికే వైసీపీ ఎదురుదాడి చేస్తోందన్నారు. కల్తీనెయ్యి వినియోగించారని తేల్చాక కూడా అదే ఎదురుదాడిని నమ్ముకోవడం వైసీపీ అజ్ఞానమన్నారు. తనకు ప్రజలిచ్చిన 11 స్థానాలు నిలబెట్టుకునే ప్రయత్నాలు కూడా జగన్ చేయడం లేదని ఆయన ఎద్దేవాచేశారు. కార్యక్రమంలో టీడీపీ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ కరిముల్లా, మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని, పట్టణ అధ్యక్షులు పఠాన్ సమాధ్ ఖాన్, మండల అధ్యక్షులు జవ్వాజి మధన్ మోహన్, బండారుపల్లి సత్యనారాయణ, కామినేని సాయిబాబు, పట్టణ ప్రధాన కార్యదర్శి మద్దుమాల రవి, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ పిల్లి కోటేశ్వరరావు, బీజేపీ నాయకులు మల్లెల శివనాగేశ్వరరావు, టీడీపీ నాయకులు మద్దిబోయిన శివ, కొత్త కోటేశ్వరరావు, మురకొండ మల్లిబాబు, ఇనగంటి జగదీష్, అమరా రమాదేవి, కొత్త కుమారి, జంగా సుజాత, బేరింగ్ మౌలాలి, ముకిరి సతీష్ , దాసరి సురేష్, చెన్నుపాటి నాగరాజు, చిగురుపాటి రాజా, బడుగు జాకోబు రాజు, పెంట్యాల శేషయ్య, కెల్లంపల్లి ఆచయ్య, వలేటి హిమవంతరావు, పోపూరి వెంకయ్య, పోపూరి రాఘవయ్య, కాకుమాను చంటి, పోపూరి రత్తయ్య, పోపూరి రామారావు, గ్రామ నాయకులు, కూటమి నాయకులు, తెలుగు మహిళా నాయకులు, మున్సిపల్ కమిషనర్, ఎమ్మార్వో, ఎంపీడీవోలు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# తిరుపతి లడ్డుపై తప్పుడు ప్రచారాలకు నిరసన



పోలవరంలో శ్రీ వెంకటేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు

తప్పుడు ప్రచారంపై ఆగ్రహం





**రంపచోడవరం, జనవరి 31 (అఖండ భూమి న్యూస్):** పోలవరం జిల్లా రంపచోడవరం మండలం ఐ పోలవరం గ్రామంలో దేశంలోనే అతి పెద్ద దేవాలయంగా, కోట్లాది భక్తుల ఆరాధ్య క్షేత్రంగా పేరొందిన తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయానికి సంబంధించిన పవిత్ర లడ్డు ప్రసాదంపై జంతువుల కొవ్వు కలిసిందన్న ఆరోపణలపై తీవ్ర ఆగ్రహం వ్యక్తమవుతోంది. ఈ ఆరోపణలు పూర్తిగా అసత్యమని కోర్టుకు సమర్పించిన చార్జిషీట్‌లో స్పష్టంగా తేలినప్పటికీ, వాటిని విస్మరించి కొందరు నేతలు తప్పుడు ప్రచారం కొనసాగించడం భక్తుల మనోభావాలను గాయపరుస్తోందన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

**కోర్టు స్పష్టత అయినా ప్రచారం కొనసాగింపు**

కోర్టులో నిజాలు వెలుగులోకి వచ్చిన అనంతరం కూడా తిరుపతి లడ్డు ప్రత్యేకతను దిగజార్చేలా, పవిత్ర ప్రసాదాన్ని రాజకీయ ప్రయోజనాలకు వాడుకునే ప్రయత్నాలు జరుగుతున్నాయని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆరోపించారు. ఇది కేవలం ఒక ఆలయంపై కాదు, కోట్లాది భక్తుల విశ్వాసాలపై దాడిగా వారు అభివర్ణించారు.

**ఐ పోలవరంలో ఆధ్యాత్మిక నిరసన**

ఈ నేపథ్యంలో పోలవరం జిల్లా, రంపచోడవరం మండలం పరిధిలోని ఐ పోలవరం శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఎమ్మెల్సీ అనంత బాబు, మాజీ ఎమ్మెల్యే మరియు రంపచోడవరం నియోజకవర్గ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి నాగులపల్లి ధనలక్ష్మి ఆధ్వర్యంలో ఆలయ మెట్లను శుభ్రం చేసి, అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించారు.

**రాజకీయాలకు దూరంగా పవిత్రత కాపాడాలన్న ప్రార్థన**

కలియుగ దైవమైన శ్రీ వెంకటేశ్వర స్వామి పవిత్ర లడ్డు ప్రసాదంపై రాజకీయాలు చేయకుండా, భక్తుల విశ్వాసాలను కాపాడేలా కూటమి నేతలకు మంచి బుద్ధి ప్రసాదించాలని భగవంతునిని వేడుకున్నారు. తప్పుడు ప్రచారం చేసే వారికి తగిన బుద్ధి చెప్పాలని స్వామివారిని ప్రార్థిస్తూ ప్రత్యేక పూజలు నిర్వహించారు.

**భారీగా పాల్గొన్న పార్టీ శ్రేణులు, ప్రజలు**

ఈ కార్యక్రమంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు, జడ్పీటీసీలు, ఎంపీపీలు, వైస్ ఎంపీపీలు, ఎంపీటీసీలు, సర్పంచులు, వైస్ సర్పంచులు, వార్డ్ మెంబర్లు, పార్టీ వివిధ హోదాల్లో ఉన్న నాయకులు, కార్యకర్తలు, అభిమానులు మరియు స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. భక్తిశ్రద్ధలతో నిర్వహించిన ఈ కార్యక్రమం ద్వారా తప్పుడు ప్రచారాలకు తగిన సమాధానం ఇవ్వాలని వారు అభిప్రాయపడ్డారు.

# ఆస్తి పన్ను వసూళ్ల ముమ్మరం చేసిన రెవిన్యూ అధికారులు....!

పన్నులు సకాలంలో చెల్లించి పట్టణ అభివృద్ధికి సహకరించాలని పుర ప్రజలను కోరిన మున్సిపల్ కమిషనర్..





**చిలకలూరిపేట జనవరి 31 (అఖండ భూమి న్యూస్) :** స్థానిక పురపాలక సంఘం పరిధిలో పట్టణ అభివృద్ధిని దృష్టిలో ఉంచుకొని మున్సిపల్ కమిషనర్ పీ శ్రీహరిబాబు ఆదేశాలతో శనివారం నాడు మున్సిపల్ రెవిన్యూ అధికారులు సచివాలయ అడ్మిన్ సెక్రెటరీలు ఔట్ సోర్సింగ్ సిబ్బంది పట్టణంలో ఆస్తి పన్ను,నీటి పన్ను వసూళ్లకు తిరుగుతున్నారు, ఈ పన్ను వసూళ్ల ముఖ్య ఉద్దేశం దీర్ఘకాలంగా పన్ను చెల్లించని మొండి బకాయిలు వసూళ్లతో పాటుగా నీటి పన్ను చెల్లించని బకాయి దారుల ఇళ్లకు వెళ్లి పన్ను బకాయిలు చెల్లించని పక్షంలో నీటి పంపు కనెక్షన్ ను తొలగించడం, ప్రైవేట్ షాపులకు తాళాలు వేయడం.నివాస గృహాలను జప్తు చేయడం వంటి చర్యలు ముమ్మరం చేశారు.ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ పీ శ్రీహరిబాబు మాట్లాడుతూ పట్టణ ప్రజలు ఆస్తి పన్ను ,నీటి పన్ను సకాలంలో పన్ను చెల్లించినట్లయితే పట్టణ అభివృద్ధికి ఎంతగానో దోహద పడుతుంది కాబట్టి పుర ప్రజలు పురపాలక సంఘం ట్రెజరీ లో పన్నులు చెల్లించి తగిన రసీదులు పొందవలసిందిగా కోరారు ..

**పన్ను రసీదులు అందజేసిన రెవెన్యూ అధికారులు..**

శనివారం నాడు 3,15, సచివాలయాల పరిధిలో గ్రంధి జగన్మోహన్ రావు.విజయలక్ష్మి ఎలక్ట్రానిక్స్ వారు ఇరువురు కలిపి 2 లక్షల 15 వేలు పన్ను చెల్లించిన ఇరువురు కి స్వయంగా వెళ్లి రసీదులు అందజేసి సకాలంలో పన్ను చెల్లించినందుకు పురపాలక సంఘం తరుపున ధన్యవాదాలు తెలియజేసిన మున్సిపల్ రెవిన్యూ ఆఫీసర్ పి. సుబ్బారావు, రెవెన్యూ ఇనస్పెక్టర్ కె.గిరిబాబు లు , ఈ కార్యక్రమంలో ఆయా సచివాలయాల అడ్మిన్ సెక్రెటరీలు వర ప్రసాదు,కావూరు శ్రీను ఔట్ సోర్సింగ్ సిబ్బంది , యలగల వేంకటేశ్వర్లు,గోపిదేసి గోపి తదితరులు పాల్గొన్నారు

# వైఎస్సార్‌సీపీలో కీలక నియామకాలు



పంచాయితీ రాజ్ వింగ్ అధ్యక్షుడిగా వంశీ కుంజం, మండల ఉపాధ్యక్షుడిగా బొబ్బా శేఖర్



**రంపచోడవరం, జనవరి 31 (అఖండ భూమి న్యూస్):** పోలవరం జిల్లా రంపచోడవరం నియోజకవర్గంలో వైఎస్సార్‌సీపీ పార్టీ సంస్థాగత బలోపేతానికి కీలక నియామకాలు చోటుచేసుకున్నాయి. పార్టీ అధిష్ఠానం తీసుకున్న నిర్ణయం మేరకు వంశీ కుంజాన్ని రంపచోడవరం మండల వైఎస్సార్‌సీపీ పార్టీ పంచాయితీ రాజ్ వింగ్ అధ్యక్షుడిగా నియమించారు. అదే విధంగా బొబ్బా శేఖర్‌ను వైఎస్సార్‌సీపీ పార్టీ మండల ఉపాధ్యక్షుడిగా నియమిస్తూ పార్టీ అధికారికంగా ప్రకటించింది. ఈ నియామకాల పట్ల ఆనందం వ్యక్తం చేస్తూ, తమపై నమ్మకం ఉంచి బాధ్యతలు అప్పగించిన నాయకత్వానికి కృతజ్ఞతగా వంశీ కుంజం, బొబ్బా శేఖర్, సాల్వా కప్పి నియోజకవర్గ ఇన్‌చార్జి నాగులపల్లి ధనలక్ష్మి, ఎమ్మెల్సీ అనంత బాబులను ఘనంగా శాలువాలు కప్పి సన్మానించారు. పార్టీ బలోపేతానికి నిరంతరం మార్గనిర్దేశం చేస్తున్న నాయకత్వానికి ఈ సందర్భంగా ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. వంశీ కుంజం గతంలో గ్రామీణ స్థాయిలో పార్టీ కార్యక్రమాలను ముందుండి నిర్వహిస్తూ, పంచాయితీ రాజ్ వ్యవస్థను బలోపేతం చేయడంలో కీలక పాత్ర పోషించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల వరకు తీసుకెళ్లడంలో ఆయన సేవలు ప్రశంసనీయమని పార్టీ శ్రేణులు పేర్కొన్నారు. ఆయనను పంచాయితీ రాజ్ వింగ్ అధ్యక్షుడిగా నియమించడం పార్టీకి మరింత బలం చేకూర్చనుందని నాయకులు విశ్వాసం వ్యక్తం చేశారు. అలాగే బొబ్బా శేఖర్ మండల ఉపాధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టడం పట్ల కార్యకర్తలు హర్షం వ్యక్తం చేశారు. మండల స్థాయిలో పార్టీ కార్యక్రమాలను మరింత చురుకుగా అమలు చేయడంలో ఆయన కీలక పాత్ర పోషిస్తారని నాయకులు అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా వంశీ కుంజం, బొబ్బా శేఖర్ మాట్లాడుతూ, తమపై నమ్మకం ఉంచి బాధ్యతలు అప్పగించిన పార్టీ అధిష్ఠానం, నియోజకవర్గ నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రతి ఇంటికి చేర్చేందుకు అంకితభావంతో పనిచేస్తామని స్పష్టం చేశారు. పార్టీ బలోపేతమే లక్ష్యంగా కార్యకర్తలతో కలిసి ముందుకు సాగుతామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల, నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని నూతనంగా నియమితులైన నాయకులకు శుభాకాంక్షలు తెలియజేశారు.

అఖండ భూమి

ఆదివారం 01-02-2026

# నాతవరం నుండి తాండవ వరకు తారు రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేసిన శాసనసభాపతి చింతకాయల అయ్యన్నపాత్రుడు





**అనకాపల్లి జిల్లా నాతవరం మండలం జనవరి 31 (అఖండ భూమి న్యూస్):** అనకాపల్లి జిల్లా నాతవరం మండల కేంద్రం నుండి తాండవ వరకు మూడు కోట్ల యాభై లక్షలతో బీటీ రోడ్డు పనులకు శనివారం రాష్ట్ర శాసనసభాపతి చింతకాయల అయ్యన్నపాత్రుడు శంకుస్థాపన చేయడం జరిగింది . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా పెండింగ్లో ఉన్న నాతవరం నుండి తాండవ రిజర్వాయర్ కు వెళ్లే రహదారి కి రోడ్డు గుంతలు ఏర్పడి తీవ్ర ఇబ్బందికి గురవుతున్న సంగతి తెలుసుకున్న అయ్యన్నపాత్రుడు గతంలో పీడబ్ల్యుడిలో ఉన్న రోడ్డుని ఆర్ అండ్ బి లో పెట్టి తక్షణమే రోడ్డు పనులు చేపట్టాలని ఆయన కోరారు ఈ రోడ్డు పూర్తయితే నాతవరం గొలుగొండ కొయ్యూరు మండలాలకు రాకపోకలకు సులభతరంగా ఉంటుందని తెలిపారు అనకాపల్లి జిల్లాకి రోడ్ల నిమిత్తం 150 కోట్లు రాష్ట్ర ప్రభుత్వం కేటాయించగా నర్సీపట్నం నియోజకవర్గానికి 50 కోట్లు మంజూరు అయ్యాయని వీటి వలన నియోజకవర్గంలో శత శాతం రోడ్లు పూర్తవుతాయని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నర్సీపట్నం నియోజకవర్గ ఇన్చార్జ్ రాజన వీర సూర్యచంద్ర తాండవ ప్రాజెక్ట్ చైర్మన్ కరక సత్యనారాయణ తెలుగుదేశం పార్టీ నాతవరం మండల అధ్యక్షులు నందిపల్లి వెంకటరమణ నాతవరం కోఆపరేటివ్ బ్యాంక్ అధ్యక్షులు అప్పిరెడ్డి మాణిక్యం మాజీ ఎంపీపీలు పారుపల్లి కొండబాబు నేతలు విజయ్ కుమార్ ఎర్ర కాశి విశ్వేశ్వరరావు మాజీ ఎంపిటిసి బంగారు సూరిబాబు శెట్టి లావ శెట్టి గోపి నాతవరం గ్రామ టిడిపి అధ్యక్షులు పైల సూరిబాబు జనసేన పార్టీ మండల అధ్యక్షులు వెలగల వెంకటరమణ శివలంక మల్లేశ్వరరావు ఎక్స్ ఎం పి టి సి ఐటం శెట్టి సీతారామమూర్తి శెట్టి నాయుడు గొర్లి లావ సుర్ల నాగబాబు ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ కొంద్రు మరిడియా పీకే గూడెం కోపరేటివ్ బ్యాంక్ సొసైటీ అధ్యక్షులు అంకరెడ్డి సన్యాసియా గన్నవరం కోపరేటివ్ బ్యాంక్ అధ్యక్షులు సింగంపల్లి సన్యాసి దేవుడు చింతకాయల ప్రశాంత్ సురల వెంకటరమణ వివిధ గ్రామాల సర్పంచులు ఎంపీటీసీలు కూటమి నాయకులు అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు

# తిరుమల లడ్డులో జంతువుల కొవ్వు కలవలేదని కోర్టు చెప్పినా ఆగని తప్పుడు ప్రచారం





--నరసాపురం పార్లమెంట్ పరిశీలికులు ముదునూరి

--ప్రత్తిపాడు శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయంలో ఆయన ప్రత్యేక పూజలు

**ప్రత్తిపాడు,(అఖండభూమి న్యూస్ జనవరి 31):** తిరుమల తిరుపతి దేవస్థానం లడ్డులో జంతువుల కొవ్వు కలిసిందని దుష్ప్రచారం చేసిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,కూటమి నేతలు,తక్షణమే క్షమాపణ చెప్పాలని వైసిపి నరసాపురం పార్లమెంటరీ పరిశీలకులు,ప్రత్తిపాడు నియోజకవర్గ వైసీపీ నాయకులు ముదునూరి మురళీ కృష్ణంరాజు డిమాండ్ చేశారు.కాకినాడ జిల్లా ప్రత్తిపాడులోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో కూటమి నాయకులకు మంచి బుద్ధిని ప్రసాదించాలని కోరుతూ ఆయన ప్రత్యేక పూజలు చేపట్టారు.అనంతరం ముదునూరి మీడియాతో మాట్లాడుతూ తిరుమల లడ్డులో జంతువుల కొవ్వు కలవలేదని సిబిఐ,సుప్రీంకోర్టు వెల్లడించినా సరే దుష్ప్రచారం చేయడం తగదన్నారు.దీనిపై పదేపదే తప్పుడు ప్రచారం చేసిన కూటమి నేతలు చేసిన తప్పుకు పశ్చాత్తాపం పడకుండా కొత్తగా రసాయనాలు కలిసాయంటూ మరో దుష్ప్రచారానికి తెరతీసారని మండిపడ్డారు.చంద్రబాబుకు చెందిన హెరిటేజ్ కంపెనీలో రసాయనాలు వాడకుండానే నెయ్యి తయారు చేస్తున్నారా అని ప్రశ్నించారు.కూటమి ప్రభుత్వం వైఫల్యాన్ని కప్పిపుచ్చుకునేందుకే,డైవర్షన్ పాలిటిక్స్ లో భాగంగా తప్పుడు ప్రచారం చేస్తున్నారనన్నారు.ఇప్పటికైనా కూటమి నాయకులకు ఆ కలియుగ దైవం వెంకటేశ్వర స్వామి మంచి బుద్ధిని ప్రసాదించాలని దేవున్ని కోరుకున్నానని ఆయన మీడియా ముఖంగా తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రత్తిపాడు ఎంపీపీ గోళ్ళ కాంతి సుధాకర్,నాయకులు సీంద్రిపు భాస్కరరావు,కోలా తాతబాబు,జువ్వల దొరబాబు,గొనగాల అజయ్ తదితరులు పాల్గొన్నారు.

# గొప్పవాడిగా కావడం కోసం.. ప్రముఖ యువ రచయిత కొమ్ము దానయ్య



**త్రిపురాంతకం జనవరి 31 అఖండ భూమి:** త్రిపురాంతకం మండలం కంకణాలపల్లె గ్రామానికి చెందిన సమాజపు ప్రభావితుడు,యువ చైతన్యపు ప్రేరణకారుడు, ప్రముఖ యువ రచయిత కొమ్ము దానయ్య ఎంతటి విజయానికైనా, ఎంత గొప్ప వారం కావడం కోసమైనా ఆత్మవిశ్వాసమే అసలైన విజయ రహస్యం అని చెబుతూ ప్రతి వ్యక్తి తన జీవితంలో ఏ అడ్డంకులు లేకుండా విజయవంతంగా సాగిపోవాలంటే ఆత్మవిశ్వాసం ముఖ్యమని,ఉన్నత చదువులు చదవగానే సరిపోదు దానికి తోడు తగిన ఆత్మవిశ్వాసం ఉంటేనే ఏ రంగంలోనైనా విజయం సాధిస్తారని, గొప్పవ్యక్తుల, అత్యున్నత స్థాయిలో వ్యక్తుల చరిత్ర తిరగేస్తే కేవలం ఆత్మవిశ్వాసం మాత్రమే వాళ్ళ విజయ రహస్యం అని మనం తెలుసుకోవచ్చు. ప్రతి వ్యక్తిలోనూ అద్భుతమైన తెలివితేటలు మేదస్సు నిక్షిప్తమై ఉంటాయి కానీ ఆత్మవిశ్వాసంతో పూనుకున్నప్పుడు మాత్రమే అవన్నీ బయటపడతాయి. చాలామంది వ్యక్తులు తమ ప్రతిభ సామర్థ్యాలను శక్తియుక్తులను చాలా తక్కువగా అంచనా వేసుకుంటారు. దీనికి కారణం ఏ పనిలోనైనా కాస్త కష్టం అనిపించినా దుఃఖం కనిపించిన అది తమకు సాధ్యమా? అన్న ఆలోచనలతో తమను తాము తక్కువ అంచనాలు వేసుకుంటూ తమను తాము దిగదార్చుకుంటూ వ్యవహరిస్తూ ఉంటారు దీనికి గల కారణం ఆత్మవిశ్వాసం లేకపోవడమే అని ప్రముఖ రచయిత దానయ్య తెలియపరుస్తూ ఇందుకు పరిష్కారంగా ముందుగా మీరేంటో గుర్తించండి. మీలోని బలహీనతన్ని గుర్తించి వాటిని సమాధి చేయండి. మీ ప్రతిభ సామర్థ్యాలను మీరే గుర్తించి సంతోషించండి. మిమ్మల్ని మీరు అంచనాలు వేసుకోండి ఇతరులు మీ గురించి ఏమనుకునేది అస్సలు పట్టించుకోకండి. మీలో ఇంతకుముందే ఆత్మవిశ్వాసాన్ని దెబ్బతీసిన పరిస్థితులేమిటో గుర్తించి డైరీలో లేదా కాగితం మీద రాసుకోండి.అంచెలంచెలుగా ఒక్కొక్కదాన్ని అధిగమించి బలవంతులు కావుటకు సిద్ధం కండి. మీ ప్రతిభ సామర్థ్యాలకు రూపాన్ని ఇవ్వండి. మీ ఆలోచనలకు,నిర్ణయాలకు విరుద్ధంగా అసలు వ్యవహరించకండి. సద్విమర్శలు స్వీకరించండి పనిగట్టుకుని అదే పనిగా విమర్శలు చేసే వారిని దూరంగా ఉంచండి. అప్పుడే మీలో అందనంత ఆత్మవిశ్వాసం నెలకొంటుందని దానయ్య చెబుతూ ఏ లక్ష్యాన్ని ప్రారంభించిన దానిని సంపూర్తిగా పూర్తి చేయగలనన్న ధీమాతోనే ప్రారంభించాలని ఒకవేళ విఫలమైన అధైర్య పడక మరోసారి విజయం సాధించ వచ్చనే ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించుకోవాలని, కొత్త సవాలను స్వీకరించడానికి, కొత్త జీవితం ప్రారంభించడానికి సంసిద్ధులై మిమ్మల్ని మీరు కించపరచుకునే మనస్తత్వాన్ని ఈరోజే వదిలేసి అనుకున్న దానిపై ఆత్మవిశ్వాసంతో కొత్తగా వెలుగొందాలని, ప్రముఖుల,గొప్పవారి చరిత్ర చదివి ప్రేరణ పొందుతూ.. ఆ తరహా ఆత్మవిశ్వాసాన్ని పొందుతూ మనమూ అంతటి ప్రముఖులుగా ప్రసిద్ధిగా వెలగాలనే బలమైన ఆత్మవిశ్వాసంతో ఉండాలని, మీ మదిలో దురుద్దేశ భావనలను పారద్రోలుతూ..మిమ్మల్ని మీరు ఈ సమాజంలో ఉన్నతులుగా, గొప్పవారిగా,ప్రముఖులుగా ఊహించుకోవాలని, చివరిగా ప్రముఖ రచయిత మీరు ఫలానా పని సాధించాల్సిన దృఢనిచ్ఛయానికి వచ్చినప్పుడు సగం విజయం సాధించినట్లే లెక్క అని దానికి తోడు ఆత్మవిశ్వాసంతో లక్ష్యసాధనకు పూనుకోగానే మనస్సు,శరీరం,ఆలోచనలు అందుకు అనుగుణంగానే స్పందిస్తాయని దీనికి తోడు మరింతగా బలవంతులమని, ధైర్యవంతులమని, ఆత్మవిశ్వాసంతో అడుగులేస్తే విజయులమై బలపడుతూ.. ప్రముఖులుగా,గొప్పవారుగా అవతరిస్తామని ప్రముఖ యువ రచయిత దానయ్య ఆత్మవిశ్వాసంతో కూడిన తన మాటలను సమాజానికి ప్రభావితం చేశాడు.

# ఉపాధి హామీ చట్టం పరిరక్షణకు ఉద్యమాలు తప్పవు...

సి.పి.ఐ(ఎం.ఎల్) లిబరేషన్ జిల్లా కార్యదర్శి పిక్కిలి. వెంకటేశ్వర్లు హెచ్చరిక..

కార్పొరేట్ లాభాల కోసం ఉపాధి హామీకి తూట్లు

కేంద్ర బి.జే.పీ ప్రభుత్వంపై..

పిక్కిలి. వెంకటేశ్వర్లు ఆగ్రహం..

ఉపాధి హామీ చట్టం నిర్వీర్యం చేస్తే పాలకుల మెడలు వంచుతాం...

నందికొట్కూరు సి.పి.ఐ(ఎం.ఎల్) లిబరేషన్ పార్టీ హెచ్చరిక...



**నందికొట్కూరు జనవరి 31 (అఖండ భూమి న్యూస్):** మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేయాలని కేంద్రంలోని బీ.జే.పీ ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలను తిప్పికొట్టేందుకు వామపక్షాలు, వ్యవసాయ కార్మిక సంఘాలు పెద్ద ఎత్తున ఉద్యమాలకు సిద్ధమవుతున్నాయని సి.పి.ఐ(ఎం.ఎల్) లిబరేషన్ పార్టీ నంద్యాల జిల్లా కార్యదర్శి పిక్కిలి. వెంకటేశ్వర్లు స్పష్టంగా హెచ్చరించారు. శనివారం నంద్యాల జిల్లా నందికొట్కూరు మండలం దామగట్ల గ్రామం -- దామగట్ల అంచు ప్రాంతంలోఉపాధి హామీ కూలీలు చేస్తున్న పనులను ఆయన పరిశీలించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ, వామపక్షాలు మరియు కార్మిక సంఘాల పోరాటాల ఫలితంగా సాధించుకున్న ఉపాధి హామీ చట్టాన్ని కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ ప్రయోజనాల కోసం నీరుగారుస్తోందని తీవ్రంగా విమర్శించారు. ఉపాధి హామీ చట్టంలో మార్పుల పేరుతో కేంద్ర ప్రభుత్వం తన బాధ్యతలను రాష్ట్రాలపై మోపుతోందని, ప్రస్తుతం 60 శాతం కేంద్రం--40 శాతం రాష్ట్రం భారం మోసే విధానం రాష్ట్ర ప్రభుత్వాలపై తీవ్రమైన ఆర్థిక ఒత్తిడిని కలిగిస్తోందని అన్నారు.ఇప్పటికే అప్పులలో ఉన్న రాష్ట్రాలకు ఇది మరింత భారంగా మారే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. పనిలేని గ్రామీణ కార్మిక కుటుంబాలకు జీవనాధారంగా ఉన్న ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేయడం దుర్మార్గమైన చర్య అని వ్యాఖ్యానించారు.ఈ చట్టానికి బదులుగా "వికసిత్ భారత్ -- జీ రాం జీ" పేరిట కొత్త పథకాన్ని ప్రవేశపెట్టడం వెనుక కార్మిక వ్యతిరేక ఆలోచన దాగి ఉందని ఆరోపించారు. రాష్ట్రంలోని పాలకులు కేంద్ర ప్రభుత్వ విధానాలను ప్రశ్నించకపోవడం దురదృష్టకరమని అన్నారు. కేంద్ర ప్రభుత్వం యథావిధిగా జాతీయ ఉపాధి హామీ చట్టాన్ని కొనసాగించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో సి.పి.ఐ(ఎం.ఎల్) లిబరేషన్ పార్టీతో పాటు గ్రామీణ వ్యవసాయ కార్మిక సంఘాలు, వామపక్ష పార్టీలు రాష్ట్రవ్యాప్తంగా ప్రత్యక్ష ఉద్యమాలకు దిగుతాయని స్పష్టం చేశారు. ప్రతి కూలీకి జాబ్ కార్డు కల్పించి, సంవత్సరానికి 200 రోజులు పనితో పాటు రోజువారీ కూలీ రూ800 చెల్లించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సి.పి.ఐ(ఎం.ఎల్) లిబరేషన్ పార్టీ మండల కార్యదర్శి కాటేపోగు సామన్న, శ్రామికులు ఏసేపు, సాల్మాన్,ఏసమ్మ తదితరులు పాల్గొన్నారు.



# నిరుపేదల సంక్షేమానికి తొలి ప్రధాన్యతే కూటమి ప్రభుత్వం

ప్రజలతో మమేకమైన కూటమి నేతలు

పుల్లల చెరువు మండలంలో ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ

టిడిపి మండల అధ్యక్షులు పోట్ల గోవింద్

**పుల్లల చెరువు జనవరి 31 (అఖండ భూమి న్యూస్):** యర్రగొండపాలెం నియోజకవర్గం టీడీపీ ఇంచార్జి- గూడూరి ఎరిక్సన్ బాబు ఆదేశాలు మేరకు ఎన్టీఆర్ భరోసా పెన్షన్ ను పుల్లలచెరువు మండలం కేంద్రం లో గంగవరం గ్రామం లో లబ్ధిదారులకు పెన్షన్ అందించిన పుల్లలచెరువు మండల టిడిపి అధ్యక్షులు పోట్ల గోవిందు, ఈ సందర్భంగా పోట్ల గోవిందు మాట్లాడుతూ వృద్ధులు, వికలాంగులు, విధవలు, ఒంటరి మహిళలు వంటి బలహీన వర్గాలకు ప్రభుత్వం అందిస్తున్న ఈ పింఛన్ పథకం వారి జీవితాల్లో భరోసాగా నిలుస్తోందని ఈ సందర్భంగా మండల అధ్యక్షులు పోట్ల గోవిందు పేర్కొన్నారు. ఇంటింటికీ వెళ్లి పింఛన్లు అందజేయడం ద్వారా ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సౌకర్యవంతంగా సేవలు అందిస్తున్నామని తెలిపారు. పేదల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, ఎన్టీఆర్ భరోసా పింఛన్ వంటి పథకాలు ప్రజల జీవితాల్లో ఆర్థిక భద్రతను కల్పిస్తున్నాయని అన్నారు. భవిష్యత్తులో కూడా ప్రతి అర్హుడికి ప్రభుత్వ పథకాలు అందేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. పింఛన్ అందుకున్న లబ్ధిదారులు ప్రభుత్వం తీసుకుంటున్న ఈ చర్యల పట్ల సంతోషం వ్యక్తం చేస్తూ, ఇంటి వద్దకే వచ్చి పింఛన్ అందించడం వల్ల తమకు ఎంతో ఉపశమనం కలిగిందని తెలిపారు. కార్యక్రమం మొత్తం సౌహార్ద వాతావరణంలో ప్రశాంతంగా సాగింది.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో మరియదాసు, ఏపీఓ పి.మోషే పుల్లలచెరువు మండల టీడీపీ సీనియర్ నాయకులు కాకర్ల కోటయ్య,ఉపాధ్యాయ క్షులు కాయకోకుల ఇదేమ్మా,మాజీ మండలపార్టీ అధ్యక్షులుమేడికొండ లక్ష్మి నారాయణ,టీడీపీ నాయకులు సిద్దెణపాలెం సుబ్బారావు, ఎంపీటీసీ మేడికొండ రాద కృష్ణ, నీటి సంఘం అధ్యక్షులు కొలుకులూరి కుమార్,గంగవరం గ్రామ పార్టీ అధ్యక్షులు వెనిగండ్ల ఏడుకొండలు, మండల టిడిపి ఎస్సీ సెల్ అధ్యక్షులు కేసనపల్లి బక్కయ్య.కాయకోకుల వీరాంజి,బడిపాటి టైటాన్ కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సకాలంలో పన్నులు చెల్లించి పట్టణ అభివృద్ధి కి సహకరించండి : ఆర్వో పి .సుబ్బారావు



**చిలకలూరిపేట జనవరి 31 (అఖండ భూమి న్యూస్) :** పురపాలక సంఘం పరిధిలోని ఇంటి పన్నులు, ఖాళీ స్థలం పన్నులు, నీటి పన్నులు సకాలంలో చెల్లించి పట్టణ అభివృద్ధికి సహకరించాలని మున్సిపల్ రెవిన్యూ ఆఫీసర్ పి. సుబ్బారావు తెలిపారు శనివారం చిలకలూరిపేట లోని ఆయన కార్యాలయంలో మాట్లాడారు. 2,3,4 సంవత్సరాల పెండింగ్ ఉన్న బకాయి దారులు కూడా వెంటనే చెల్లించాలన్నారు. బకాయి దారులకు పన్నులు వాయిదాల పద్ధతిలో కూడా చెల్లించే వెసులుబాటు కల్పిస్తున్నామని ఆయన తెలిపారు. ఎవరైతే దీర్ఘకాలంగా పన్నులు చెల్లించనటువంటి వారికి కోర్టు నోటీసులు ఇవ్వనున్నట్లు వారు తెలియజేశారు

## సీనియర్ విలేకరి శంకర్రావుకు ఘన సన్మానం,



**జనవరి 31 (అఖండ భూమి న్యూస్):** జిల్లా అక్రిడేషన్ కమిటీ సభ్యులుగా ఎంపికైన సీనియర్ జర్నలిస్టు కే ఎన్ శంకర్రావు ను ఏపీడబ్ల్యుఎఫ్ అధ్యక్ష కార్యవర్గం ఘనంగా సన్మానించారు. ఆయనకు పుష్పగుచ్చాన్ని అందజేసి శాలువా కప్పి సన్మానించారు. ఈ సందర్భంగా ఆ సంఘం నాయకులు మాట్లాడుతూ 30 ఏళ్లుగా ఆయన జర్నలిజం ద్వారా ప్రజా సమస్యలను వెలికితీస్తూ అధికారులకు పాలకుల ద్వారా సమస్యల పరిష్కారానికి కృషి చేశారు. ఆ తర్వాత ఏపీడబ్ల్యూజేఎఫ్ సంఘ సభ్యులుగా ఎదుగుతూ అక్రిడేషన్ కమిటీ సభ్యులుగా నియమించబడ్డారు. జర్నలిజంలో అంచలంచలుగా ఎదుగుతూ అందరి ఆధార అభిమానాలు పొందుకున్నారు శంకర్రావు ను అభినందిస్తున్నామని తెలిపారు. ఈ సన్మాన కార్యక్రమంలో ఏపీడబ్ల్యూజేఎఫ్ అధ్యక్షులు ఎండి జబీరు కార్యదర్శి వై వి హరీష్ ఉపాధ్యక్షుడు కే సోమశేఖర్ జిల్లా నాయకులు మెల్టన్ ప్రతాపు సతీష్ కుమార్ సత్యనారాయణ, శ్రీనివాసు, మౌనిక అర్జున్, ఎస్ కే బాబి, దొరబాబు తదితరులు పాల్గొన్నారు.

## పదవి విరమణ చేసిన ఎం ఈ ఓ కు ఘనంగా సన్మానం.



**కొయ్యూరు, అల్లూరి జిల్లా జనవరి 31 (అఖండ భూమి న్యూస్):** ఉపాధ్యాయునిగానే కాక ఏంతో మంది విధ్యార్థులకు పాఠలు నేర్పి ఉన్నత స్థానంలో పదవీ విరమణ గావించి సేవలు అందించిన ఏం ఈ ఓ టూ అయిన వి జె ఎస్ ప్రసాద్ సేవలు మరువలేనివని రాజేంద్రపాలెం ప్రధానోఫాధ్యాయులు జీ గోపాల్, ఎం ఈ ఓ రాంబాబు, రాజేంద్రపాలెం హెచ్ బాలికల ఆశ్రమ పాఠశాల హెచ్ ఎం గోపాల్ తో పాటు పలు ఆశ్రమ పాఠశాలల హెచ్ ఎం లు డి.సత్యనారాయణ, రవికుమార్, దర్శి సత్యనారాయణ, సంధ్యా,మృదుభాషిని, తదితరులు కొనియాడారు. కొయ్యూరు మండల ఎం ఈ ఓ -2 గా పనిచేసి శనివారం పదవీ విరమణ గావించిన విజె ఎస్ ప్రసాద్ దంపతులకు బాలారం హై స్కూల్ లో దుశాలువా తో శనివారం ఘనంగా సన్మానం చేశారు.ఈ సందర్భంగా ఆయన వద్ద విద్య నభ్యసించి పలు ప్రాంతాల్లో ఉద్యోగాలు చేసుకునే వారు, కుటుంబ సభ్యులు హాజరై ప్రసాద్ దంపతులను ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో హెచ్ ఎం లు ఏ. కన్నారావు,(ఎల్లవరం) పిఆర్టియూ సంఘం ప్రసిడెంట్ తలుపులు, ఏపీటిఎఫ్ నాయకులు రఘు వర్మ, రెముల నాగేశ్వరావు, అచ్చిబాబు, ఎం ఎస్ ప్రసాద్ ఎం ఈ ఓ దంపతులకు అభినందనలు తెలియజేస్తూ వారి శేష జీవితాన్ని సుఖంగా గడపాలని ఆకాంక్షిస్తూ వీడ్కోలు పలికారు. పలువురు విధ్యార్థులు ఏం ఈ ఓ ప్రసాద్ దంపతులను ప్రత్యేకంగా సన్మానం చేశారు.

## ఫొటో - పింఛన్ల పంపిణీ.

మండలంలో 90 శాతం ఎన్టీఆర్ పింఛన్లు పంపిణీ.

ఎంపీడీవో జీవిడి ప్రసాద్ .




**కొయ్యూరు, అల్లూరి జిల్లా జనవరి 31 (అఖండ భూమి న్యూస్):** మండల పరిధిలో ఉన్న అన్ని గ్రామాల్లో శనివారం నాటికి 90శాతం ఎన్టీఆర్ పింఛన్ల పంపిణీ పూర్తి చేసినట్టు కొయ్యూరు ఎంపీడీవో జీవిడి ప్రసాద్ తెలిపారు. మండలంలో మారుమూల గ్రామాల్లో సైతం వృధ్యాప్య, వితంతు, వికలాంగులతో పాటు ఇతర పింఛన్ల దారులకు ఒకే రోజు 90శాతం అందించనట్టు ఎంపీడీవో ప్రసాద్ తెలిపారు. ఈ మేరకు కొత్తూరు గ్రామ పంచాయితీ పరిధిలో విఆర్ఎస్ కాల్స్ మీద గ్రామ ప్రజలకు అవగాహన కల్పించినట్లు ఆయన తెలిపారు.అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ ఇంటికి వెళ్లి వారికి ఈ పింఛన్లు ను పంపిణీ చేయగా కొన్ని చోట్ల ఇళ్ల వద్ద లబ్ధిదారులు అందుబాటులో లేని కారణంగా రెండవ రోజు పంపించే చేసే విధంగా చర్యలు తీసుకున్నట్టు ఎంపీడీవో ప్రసాద్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి లైలా కృష్ణ, సర్పంచ్ నూకరాజు,సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.


## పిఠాపురం నియోజకవర్గం జనసేన పార్టీ గ్రామబూత్ ఇంచార్జ్ వార్డ్ కమిటీ ఎన్నిక.



**పిఠాపురం జనవరి 31 (అఖండ భూమి న్యూస్):** పిఠాపురం నియోజకవర్గం గొల్లప్రోలు మండలం యు.కొత్తపల్లి మండలం జనసేన పార్టీ గ్రామబూత్ ఇంచార్జ్ వార్డ్ కమిటీ ఎన్నిక రాష్టంలో మొదటి సారిగా పిఠాపురం నియోజకవర్గంలో జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి రామ్ తాళ్లూరి నేతృత్వంలో జరిగాయి.గెలిచిన అభ్యర్థులను పిఠాపురం నియోజకవర్గ జనసేన బి.సి నాయకులు నక్క బద్రి యాదవ్, గొల్లప్రోలు రూరల్ ప్రెసిడెంట్ జ్యోతుల శ్రీనివాస్,వైస్ ప్రెసిడెంట్ పి.తమ్మారావు, యు.కొత్తపల్లి మండలం ప్రెసిడెంట్ రావు అక్షయ్,వైస్ ప్రెసిడెంట్ దొడ్డి దుర్గాప్రసాద్ పూలదండలు దుస్సాలువతో సన్మానించి తన అభిమానాన్ని తెలిపారు.జనసేన పార్టీకోసం నిరంతరం పార్టీ అభివృద్ధికి అహర్నిశలు శ్రమిస్తూ ఉన్నవారికి ఎప్పుడు గుర్తింపు ఉంటుందని అన్నారు.ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు బి.సి నాయకులు యాదవ్ కోపరేషన్ డైరెక్టర్ నక్క నారాయణమూర్తి, మాజీ సర్పంచ్ సారి పిల్లి నాగేశ్వరరావు, మాజీ ఎం.పి.టి.సి కొమ్మూరి కృష్ణ,కొంజర్ల అప్పారావు,కోన లోవరాజు,మట్ల సత్తిబాబు,నక్క వంశీ, మచ్చ శ్రీను, నేమాల నాగేశ్వరరావు,నక్క ప్రకాష్,కుక్క నూకరాజు, తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛ రథం ని ప్రారంభించిన స్పీకర్ అయ్యన్నపాత్రుడు



**అనకాపల్లి జిల్లా నాతవరం మండలం జనవరి 31 (అఖండ భూమి న్యూస్):** అనకాపల్లి జిల్లా నాతవరం గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వచ్ఛ రథం నాతవరం మండలంలో శనివారం స్పీకర్ అయ్యన్నపాత్రుడు చేతుల మీదుగా ప్రారంభించడం జరిగింది . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలలో చెత్తను ఇండ్ల వద్ద దాచి ప్రభుత్వం అమలుపర్చిన స్వచ్ఛ రథం మండలంలో ఒక్కొక్క రోజు ఒక్కొక్క గ్రామం వస్తుందని స్వచ్ఛరథం వద్దకు మన చెత్తను ఇచ్చినట్లయితే చెత్తను తీసుకొని దానికి తగిన డబ్బులు కానీ సరుకులు కానీ ఇవ్వబడుతుందని వీటిని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని గ్రామాలలో ప్లాస్టిక్ విచ్చలవిడిగా ఉండటం వల్ల పశువులు మేకలు గొర్రెలు అనారోగ్య బారిన పడుతున్నాయని ప్రతి ఒక్కరూ ఈ యొక్క స్వచ్ఛరథం వచ్చినప్పుడు గ్రామాలలో స్వచ్ఛందంగా స్వచ్ఛర దానికి చెత్తను అప్పజెప్పాలని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు

## మాధవ నగరంలో ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ

జనసేన బిజెపి టిడిపి నాయకులు



**అనకాపల్లి జిల్లా నాతవరం మండలం జనవరి 31 (అఖండ భూమి న్యూస్):** అనకాపల్లి జిల్లా నాతవరం మండలంలో గల మాధవ నగరం గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు ఒక్కరోజు ముందుగా రాష్ట్ర ప్రభుత్వం సూచనల మేరకు పంపిణీ చేయడం జరిగింది ఉదయం 5 గంటల నుండి పింఛన్లు ప్రతి ఇంటికి వెళ్లి వికలాంగులకు వితంతువులకు వృద్ధులకు చేనేత కార్మికులకు పింఛన్లు శతశాతం ఇవ్వడం జరిగిందని కూటమి నాయకులు తెలిపారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ గ్రామ అధ్యక్షులు శివలింకమల్లేశ్వరరావు జనసేన పార్టీ గ్రామ అధ్యక్షులు గుడివాడ కృష్ణ భారతీయ జనతా పార్టీ గ్రామ అధ్యక్షులు కూనిశెట్టి భారతి టిడిపి నాయకులు గోవిందు గ్రామ వార్డు సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## సంక్షేమము అభివృద్ధి ప్రభుత్వానికి రెండు కళ్ళు

శాసనసభాపతి అయ్యన్నపాత్రుడు



**అనకాపల్లి జిల్లా నాతవరం మండలం జనవరి 31 (అఖండ భూమి న్యూస్):** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీలో భాగంగా ఒకరోజు ముందు శనివారం నాతవరం మండలం వెదురుపల్లి గ్రామంలో రాష్ట్ర శాసనసభాపతి చింతకాయల అయ్యన్నపాత్రుడు చేతుల మీదుగా పంపిణీ చేయడం జరిగింది . ఈ సందర్భముగా ఆయన మాట్లాడుతూ సంక్షేమం అభివృద్ధి ప్రభుత్వానికి రెండు కళ్ళు లాంటివని అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలాలు అందిస్తూనే మరోవైపు నియోజకవర్గ అభివృద్ధి కోసం 400 50 కోట్లు తీసుకువచ్చి అభివృద్ధి చేయడం జరుగుతుందని ఆయన అన్నారు వెదురుపల్లి గ్రామంలో మొత్తం ఒక వెయ్య 516 జనాభా ఉండగా వీరుల పురుషులు 743 మహిళలు 73 మంది ఉన్నారు 546 రేషన్ కార్డులు ఉన్నాయని వీరికి అభివృద్ధి సంక్షేమ ఫలాలు అందే విధంగా గ్రామంలో గల నాయకులు కృషి చేయాలని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నర్సీపట్నం నియోజకవర్గ ఇన్చార్జ్ రాజన వీర సూర్యచంద్ర తాండవ ప్రాజెక్ట్ చైర్మన్ కరక సత్యనారాయణ తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు నందిపల్లి వెంకటరమణ పారుపల్లి చిన్నబాబు పారిపల్లి వెంకటరమణ పారుపల్లి దివాణం పంచాడ సన్యాసియా తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు మహిళలు ఓటమి నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## బొత్స లక్ష్మణ నాయుడు కుటుంబాన్ని పరామర్శించిన స్పీకర్ అయ్యన్న పాత్రుడు



**అనకాపల్లి జిల్లా నాతవరం మండలం జనవరి 31 (అఖండ భూమి న్యూస్):** అనకాపల్లి జిల్లా నాతవరం మండలంలో గల మర్రిపాలెం గ్రామానికి చెందిన బొచ్చ లక్ష్మణ నాయుడు బ్రెయిన్ స్ట్రోక్ తో అకాల మరణం చెందింది రాష్ట్ర శాసనసభాపతి చింతకాయల అయ్యన్నపాత్రుడు శనివారం లక్ష్మణ నాయుడు కుటుంబాన్ని పరామర్శించారు వారి కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చి సంతాపం తెలియజేశారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు నందిపల్లి వెంకటరమణ తాండవ ప్రాజెక్ట్ చైర్మన్ కరక సత్యనారాయణ తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

## అడవిలో అగ్ని ప్రమాదాలు మానవాళి మనుగడకే ముప్పు.




**జి. మాడుగుల. జనవరి 31 (అఖండ భూమి న్యూస్):** మండలం పులుసుమామిడి గ్రామంలో అడవుల్లో జరిగే అగ్ని ప్రమాదాల నివారణపై అటవీ శాఖ ఆధ్వర్యంలో శనివారం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అటవీ శాఖ ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ (ఎఫ్ఎస్ఓ) బాబురావు మాట్లాడుతూ... అడవుల్లో చెలరేగే అగ్ని ప్రమాదాలు కేవలం అడవులకు మాత్రమే కాకుండా మానవాళి మనుగడకే ముప్పుగా మారుతున్నాయని తెలిపారు. అడవుల్లో మంటలు చెలరేగితే వృక్ష సంపద నశించడంతో పాటు వన్యప్రాణులు మృతి చెందుతున్నాయని, దాంతో పర్యావరణ సమతుల్యత దెబ్బతింటోందని అన్నారు. ముఖ్యంగా వేసవి కాలంలో నిర్లక్ష్యం, మంటలు పెట్టడం, పొగతాగడం వల్ల అగ్ని ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయని చెప్పారు. గ్రామస్థులు అప్రమత్తంగా ఉండి అడవుల్లో మంటలు కనిపిస్తే వెంటనే అటవీ శాఖ అధికారులకు సమాచారం అందించాలని కోరారు. అడవులు మన జీవనాధారమని, అడవులను కాపాడితేనే భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన వాతావరణాన్ని అందించగలమని బాబురావు పేర్కొన్నారు. అగ్ని ప్రమాదాల నివారణలో ప్రజల సహకారం అత్యంత కీలకమని తెలిపారు. ఈ కార్యక్రమంలో లావిడి సత్తిబాబు, రమణ, అటవీ శాఖ ఎఫ్‌బీవోల్ ప్రసాద్, దివ్య, గోవిందరావు తదితరులు పాల్గొని గ్రామస్థులకు అవగాహన కల్పించారు. అడవులను రక్షించడంలో ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని వారు పిలుపునిచ్చారు.

## అంబటి రాంబాబు వ్యాఖ్యలకు నిరసనగా చిలకలూరిపేట కూటమి శ్రేణుల ఆందోళన అంబటి దిష్టిబొమ్మ దహనం





**చిలకలూరిపేట జనవరి 31 (అఖండ భూమి న్యూస్):** నియోజకవర్గ కూటమి శ్రేణులు భారీ సంఖ్యలో నర్సరావుపేట రోడ్‌లోని ఎన్.అర్.టి. సెంటర్ వద్ద సమీకృతమై, అంబటి రాంబాబు చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా దిష్టి బొమ్మను చెప్పులతో కొట్టి దగ్ధం చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధంగా అంబటి రాంబాబు చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. ఇలాంటి బాధ్యతారహిత వ్యాఖ్యలను వెంటనే ఉపసంహరించుకుని ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. అనంతరం ఈ ఘటనకు సంబంధించి చిలకలూరిపేట పట్టణ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమం చిలకలూరిపేట పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పఠాన్ సమద్ ఖాన్ , ప్రధాన కార్యదర్శి మద్దుమాల రవి ఆధ్వర్యంలో నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జీలు, కౌన్సిలర్లు, మహిళ నాయకురాలు, వివిధ హోదాల్లో గల కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పెన్షన్ దారులకు ఒకరోజు ముందుగానే పెన్షన్ పండుగ-కోనాల వెంకటరమణ



**ఏలేశ్వరం, జనవరి 31 (అఖండ భూమి న్యూస్):** కాకినాడ జిల్లా ఏలేశ్వరం నగర పంచాయతీలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు ఒకరోజు ముందుగానే వరుపుల సత్యప్రభ రాజా ఆదేశాల మేరకు ఏలేశ్వరం నగర పంచాయతీ ఆరో వార్డులో బొదిరెడ్డి గోపి,మూది నారాయణస్వామి 6 వ వార్డు కౌన్సిలర్ కోనాల వెంకటరమణ లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా కోనాల వెంకటరమణ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంతోనే అభివృద్ధి,సంక్షేమం సాధ్యమన్నారు.

# కలియుగ దైవం పవిత్రత దెబ్బతీసిన వైసీపీ ప్రభుత్వం.

హైందవ సంప్రదాయాలను అవమానించిన జగన్‌ను ప్రజలు క్షమించరు

కమీషన్ల కక్కుర్తితో తిరుమల లడ్డూను అపవిత్రం చేశారు

జనసేన పార్టీ సెంట్రల్ ఆంధ్ర కో-కన్వీనర్ పెంటేల బాలాజి




**చిలకలూరిపేట జనవరి 31 (అఖండ భూమి న్యూస్):** కోట్లాది మంది అత్యంత ఇష్టంగా భావించే తిరుమల లడ్డూ ప్రసాదం కమీషన్ల కక్కుర్తి తో కల్తీ నెయ్యితో అపవిత్రం చేసిన వైసీపీ చేసిన తప్పుకు కప్పి పుచ్చుకొనేందుకు దొంగే,,, దొంగ దొంగ అన్నట్లు వ్యవహరిస్తుందని జనసేన పార్టీ సెంట్రల్ ఆంధ్ర కో-కన్వీనర్ పెంటేల బాలాజి విమర్శించారు. శనివారం ఆయన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో బాలాజి మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా ఉన్న కోట్లాది మంది భక్తులు ఎంతో భక్తిశ్రద్ధలతో స్వీకరించే లడ్డూ ప్రసాదంలో కల్తీ నెయ్యిని వాడటం క్షమించరాని నేరమన్నారు. కోట్లాది మంది హిందువుల ఆరాధ్య దైవం, కలియుగ దైవం తిరుమల వేంకటేశ్వర స్వామి పవిత్రమైన దేవాలయాన్ని, ప్రసాదాలను రాజకీయ ప్రయోజనాల కోసం, అవినీతి కోసం వాడుకున్న శ్రీవారి శిక్ష తప్పదని బాలాజి హెచ్చరించారు.

**జగన్‌ను ప్రజలు క్షమించరు...**

తప్పు చేసిన వారు పశ్చాత్తాపం చెందాల్సింది పోయి, తాము చేసిన పాపాన్ని కప్పిపుచ్చుకోవడానికి ఎదురుదాడికి దిగడం శోచనీయమని బాలాజి ఆగ్రహం వ్యక్తం చేశారు.కేవలం కాగితాల మీద కంపెనీలు సృష్టించి, తక్కువ ధరకే నెయ్యి ఇస్తామన్న కంపెనీలకు కాంట్రాక్టులు కట్టబెట్టి, ఆ ముసుగులో కోట్లాది రూపాయల అవినీతికి పాల్పడ్డారని ఆరోపించారు.దేవుడిపై విశ్వాసం లేని వైసీపీ అధినేత జగన్ ఐదేళ్ల అరాచక పాలనలో భక్తుల మనోభావాలు దెబ్బతీశారని, తన హయాంలో 300కు పైగా దేవాలయాలపై దాడులు, విగ్రహాల ధ్వంసం ఘటనలు జరిగాయని ఆరోపించారు. నాడు ముఖ్యమంత్రిగా ఒక్కరోజు కూడా ఘటనా స్థలాలను పరిశీలిం చలేదు సరికదా కనీసం జరిగిన అపచారాలను ఖండిరచింది లేదన్నారు. . తన పదవీ కాలంలో హిందూమత ఆచారాలు, తిరుమల తిరుపతి దేవస్థానం సాంప్రదాయాలపై ఏ మాత్రం విశ్వాసం చూపని ఆయన ఆలయాల పవిత్రతను దెబ్బతీశారని మండి పడ్డారు. ఐదేళ్ల వైసీపీ పాలనలో తిరుమలలో జరిగిన పాపాల పరిహారం కోసం నేడు ప్రక్షాళన జరుగుతుంటే, దాన్ని రాజకీయం చేయాలని వైసీపీ నేతలుచూస్తున్నారని పేర్కొన్నారు.ఇప్పటికైనా నిజం ఒప్పుకుని స్వామివారి ముందు క్షమాపణ కోరాలని డిమాండ్ చేశారు. పవిత్రమైన తిరుమల క్షేత్ర ప్రతిష్టను దిగజార్చిన వారిని చట్టం ముందు నిలబెట్టే వరకు జనసేన పోరాడుతుందని బాలాజి స్పష్టం చేశారు.


# పచ్చని రాష్ట్రం. ప్రజల సంతోషంలో నిప్పులు పోయాలన్నదే జగన్ అండ్ కో పన్నాగం : ప్రత్తిపాటి

దేశం గర్వించే నాయకుడిపై నోరుపారేసుకుంటే గుర్తింపు,

లబ్ధి కలుగుతాయనుకోవడం అవివేకం

ఐదేళ్లు నోటిదురద తగ్గించుకోకుండా విర్రవీగినందుకే ప్రజలు

11తో సన్మానం చేశారనే విషయం వైసీపీ నేతలు మరిపోతే ఎలా





**చిలకలూరిపేట జనవరి 31 (అఖండ భూమి న్యూస్):** ముఖ్యమంత్రి, టీడీపీ అధినేత చంద్రబాబు గౌరవ మర్యాదలు, కీర్తి ప్రతిష్టలు ఆకాశం కంటే ఎక్కువనేది ప్రజల అభిప్రాయం. అలాంటి మేరుపర్వతాన్ని లక్ష్యంగా చేసుకొని మందబుద్ధితో ప్రవర్తించే వైసీపీనేతల ప్రవర్తన, నోటిదురదకు అణువంత కూడా విలువ ఉండదనేది నిత్య సత్యం. గుంటూరులో మాజీమంత్రి అంబటి వీరంగం .. ఉద్దేశపూర్వకంగా చేసిందే. ప్రజల అభిప్రాయాలు, ఆలోచనలలో భాగంగా వారు ఏర్పాటుచేసుకునే బ్యానర్లు, అభినందన సందేశాలపై అంబటికి ఎందుకంత అక్కసు ఆయనే చెప్పాలి. వీధిరౌడీలా వీరంగం వేసింది కాక...బ్యానర్లు చింపాలన్న తన చర్యను అడ్డుకోబోయిన టీడీపీనేతలపై, పార్టీ అధినేతపై నోరుపారేసుకోవడం అంబటి అజ్ఞానం, అహంకారం..కండకావరానికి నిదర్శనం.దేశం గర్వించే నాయకుడిపై నోరుపారేసుకుంటే గుర్తింపు, లబ్ధి కలుగుతాయనుకోవడం వైసీపీనేతల అవివేకం. అభివృద్ధిలో దూసుకుపోతున్నప్రశాంతమైన రాష్ట్రం.. ప్రజల సంతోషంలో నిప్పులు పోయాలన్నదే జగన్.. వైసీపీ నేతల పన్నాగం. దానిలో భాగంగానే వీధుల్లో వీరంగాలు వేస్త, కూటమిపార్టీలపై కవ్వింపు చర్యలకు పాల్పడుతున్నారు .గత ఎన్నికల్లో ప్రజలు పదేళ్లకు సరిపడా బుద్ధిచెప్పి, బజారుకీడ్చి పడేసినా జగన్.. వైసీపీ నేతల నోటిదురద తగ్గడంలేదు. ఐదేళ్లు అసెంబ్లీలో, బయటా బూతులు, బూతువ్యవహారాలు నడిపినందుకే ప్రజలు ఆపార్టీని 11 సీట్లతో సన్మానించడం జరిగింది. జనాకాంక్షలు, అభి ప్రాయాలకు విరుద్ధంగా వైసీపీ నేతలు.. తమకు నచ్చినట్టే చేస్తాము.. రౌడీయిజం..గూండాయిజం.. ఫ్యాక్షనిజంతో రాష్ట్రాన్ని వణికిస్తామంటే ప్రజలు., కూటమి ప్రభుత్వం చూస్తూ ఊరుకోరు. శాంతి భద్రతలకు భంగం కలిగించే దుష్టశక్తుల ఆట కట్టించడంలో చంద్రబాబు వెనక్కు తగ్గరు. పద్ధతి.. ప్రవర్తన మార్చుకోకుండా.. అహంకారం, ఆవేశంతో విర్రవీగితే వైసీపీ నేతలకు, ఆ పార్టీకి ప్రజలు శాశ్వతంగా రాజకీయ సమాధి కడతారు.అని మాజీమంత్రి ప్రత్తిపాటి శనివారం ఒక ప్రకటనలో స్పష్టం చేశారు.

# పల్లె పల్లెలో ప్రతిధ్వనించిన సోమేపల్లి నామం

సోమేపల్లి సాంబయ్య వర్ధంతి సందర్భంగా ఘన

నివాళులు అర్పించిన,నియోజకవర్గ ఇంచార్జి

ఏం.రాధాకృష్ణ,కాంగ్రెస్ పార్టీ నాయకులు

**చిలకలూరిపేట జనవరి 31 (అఖండ భూమి న్యూస్):** దివంగత మాజీ శాసనసభ్యులు సోమేపల్లి సాంబయ్య నామ జపంతో నియోజకవర్గంలోని ప్రతి పల్లె ప్రతిధ్వనించిందని ప్రతి పేదవాడి గుండె ఆవేదనతో నివాళులర్పించిందని నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త ఎం రాధాకృష్ణ అన్నారు నియోజకవర్గంతో పాటు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రమంతటా బీడు భూములు వ్యవసాయ భూములుగా మారడానికి కొన్ని వేల ఎకరాలకు సాగునీరు అందించే మహత్తర పథకం రూపుదిద్దుకోవడానికి కారణమైన సోమేపల్లి మళ్లీ మళ్లీ పుట్టాలి మా పల్లె లోనే అని ప్రతి రైతు, ప్రతి వ్యవసాయ కూలీ కోరుకుంటున్నారని అన్నారు. పట్టణ ప్రజల దాహార్తి తీర్చి, 9 బలహీన వర్గాల కాలనీలకు తల్లి తండ్రి తానై అభివృద్ధి చేసిన ఆదర్శ శాసన సభ్యులు సోమేపల్లి సాంబయ్య అని అన్నారు. మురుకునీటి గుట్టలతో నిండి ఉన్న చిలకలూరిపేట ను అభివృద్ధి పథంలో నడిపించిన అనేక ప్రభుత్వ కార్యాలయాలు చిలకలూరిపేటకు తెప్పించిన 200 ఎకరాల భూమిని నివాస స్థలం లేని నిరుపేదలకు పంపిణీ చేసిన సోమేపల్లి కే సాధ్యమని ప్రతి ఒక్క కాంగ్రెస్ కార్యకర్త నాయకుడు ఆనందంతో కార్యకర్తలకు వివరిస్తున్నారు పదవి కన్నా ప్రజాసేవ ముఖ్యమంత్రి భావించిన ఆదర్శ శాసనసభ్యులు సోమేపల్లి సాంబయ్య అని పలువురు కాంగ్రెస్ నేతలు కొనియాడుతూ ఘన నివాళులు అర్పించారు ఈ సందర్భంగా కాంగ్రెస్ కార్యాలయంలోని సోమేపల్లి సాంబయ్య విగ్రహానికి వారి ప్రియ శిష్యులైన కోమటినేని హరి నారాయణ కుల్లి సూర్య వర్ధన్ రావు షేక్ హుస్సేన్ లతోపాటు బీసీ సామాజిక ఉద్యమకారులు రిటైర్డ్ ఎక్సైజ్ సర్కిల్ ఇన్స్పెక్టర్ గోరంట్ల నారాయణరావు పల్నాడు జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ఎరగళ్ల రవికుమార్, రెడ్డెం నర్సిరెడ్డి కోవూరి శ్రీధర్ లు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు కాంగ్రెస్ కార్యాలయం సమీపంలో ఉన్న దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి దివంగత మాజీ శాసనసభ్యులు సోమేపల్లి సాంబయ్య విగ్రహాల కు రాష్ట్ర కాంగ్రెస్ మాజీ కార్యదర్శి గోవిందు శంకర శ్రీనివాసన్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త ఎం రాధాకృష్ణ,నసీరుద్దీన్ లు, నర్సిరెడ్డి కోవూరి శ్రీధర్, రవికుమార్ లు పూలమాలలు వేసి ఘన నివాళు లర్పించారు. అనంతరం 300 మందికి పులిహార పంపిణీ చేశారు. పులిహార పంపిణీ శిబిరాన్ని రాష్ట్ర కాంగ్రెస్ మాజీ కార్యదర్శి గోవిందు శంకర శ్రీనివాసన్, జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు చేరెడ్డి శ్రీరామ రెడ్డి, ప్రధాన కార్యదర్శులు రెడ్డెం నర్సిరెడ్డి యరగళ్ళ రవికుమార్, కోవూరి శ్రీధర్ లు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త ఎం రాధాకృష్ణ రాష్ట్ర కాంగ్రెస్ మాజీ కార్యదర్శి గోవిందు శంకర శ్రీనివాసన్, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ బేతంచర్ల రామకోటేశ్వరరావు పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎం ప్రసన్న రాష్ట్ర కాంగ్రెస్ మైనారిటీ సెల్ ఉపాధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు హాజీ షేక్ సలాం షేక్ నస్రుద్దీన్ జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు శ్రీరామరెడ్డి ప్రధాన కార్యదర్శులు రెడ్డెం నర్సిరెడ్డి ఎరగాళ్ల రవికుమార్, కోవూరి శ్రీధర్ యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఇంటూరి భవాని వెంకటేష్, గోవిందు ప్రభాకర్ సోమేపల్లి సాంబయ్య .ప్రియ శిష్యులు కోమటి నేని హరి నారాయణ కుల్లి సూర్య వర్ధన్ రావు షేక్ హుస్సేన్ టి చంద్రశేఖర్ రెడ్డి మిరియాల వెంకటరత్నం దాసరి శ్యాం బాబు మంగళగిరి శ్రీనివాసరావు మైనారిటీ నాయకులు షేక్ ఫక్రుద్దీన్ షేక్ లాలు సలాం షేక్ నాసర్ వలి షేక్ అన్వర్ హుస్సేన్ షేక్ మస్తాన్ షరీఫ్ షేక్ చిన్న నాసర్ వలి షేక్ ముజీబ్ వై సంపంగి రావు ప్రత్తిపాటి కోటయ్య షేక్ సుభాని వడియాల పోతురాజు బీసీ నాయకులు ఉప్పాల వెంకటస్వామి నాంపల్లి శ్రీనివాసరావు పెద్ద సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు

# ఉపాధి ఉసురును కేంద్రం తీస్తుంది... రక్షించుకుందాం రండి...!

తోట జీవన్న జిల్లా కార్యదర్శి, సిపిఐ (ఎమ్ ఎల్) రెడ్ స్టార్,

ఉపాధి హామీని నిర్వీర్యం చేసేందుకు కేంద్ర బిజేపీ ప్రభుత్వం కుట్ర చేస్తుందని, ఉపాధి పథకాన్ని కాపాడుకోవాలని సిపిఐ ఎమ్ ఎల్ రెడ్ స్టార్ జిల్లా కార్యదర్శి తోట జీవన్న పిలుపునిచ్చారు,

మక్కువ మండలం కేందములో మాట్లాడుతూ,,

90 శాతం నుండి 60 శాతానికి తగ్గిన కేంద్రం నిధులు రాష్ట్రాలపై

ఆర్థిక భారం పెరగడంతో వేతనదారులకు ఇక్కట్లు...!

జీ రామ్ జీ వద్దు... ఉపాధి హామీయే ముద్దు

కష్టకాలంలో కడుపు నింపే ఉపాధికి ఎసరు...?



కమ్యూనిస్ట్ ల చొరవ తో యూపీఏ ప్రభుత్వం 2005లో రూపొందించిన మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం ( ఎంజి ఎన్ఆర్ఈజీఏ ) ఉసురును కేంద్రం తీస్తున్నాదని...ప్రజా పోరాటాలతో రక్షించుకుందాం రండని సిపిఐ (ఎమ్ ఎల్) రెడ్ స్టార్ జిల్లా కార్యదర్శి తోట జీవన్న పిలుపునిచ్చారు. శనివారం మక్కువ మండలం కేంద్రం లో నిర్వహించిన కార్యక్రమంలో జీవన్న మాట్లాడుతూ,, ( ఎంజిఎన్ఆర్ఇజీఏ పరిరక్షణ కోసం పోరాటం తప్పనిసరి అని అన్నారు) ప్రతి గ్రామీణ కుటుంబానికి వేతన ఉపాధిని కోరే చట్టపరమైన హక్కును కల్పించే ఉపాధి హామీ చట్టాన్ని కేంద్ర ప్రభుత్వం నిర్వీర్యం చేసే కుట్ర పన్నిందని ఆరోపించారు. దీనిలో భాగంగానే బిజెపి ప్రభుత్వం విబి - జీ రామ్ జీ తెచ్చిందన్నారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం రాజ్యాంగబద్ధమైన పని చేసే హక్కు కల్పించిందన్నారు. బిజెపి తెచ్చిన విబి జీ రామ్ జీ ఆ హక్కుకు తూట్లు పొడిచిందన్నారు. ఉపాధి హామీ చట్టంలో 90% నిధులు కేంద్ర ప్రభుత్వం సమకూరిస్తే బిజెపి జీ రామ్ జి చట్టం 60 శాతం నిధులు కేంద్ర ప్రభుత్వం 40% నిధులు రాష్ట్ర ప్రభుత్వాలు సమకూరుస్తాయన్నారు. దీనివల్ల అప్పులతో మునిగిపోయిన ఆంధ్రప్రదేశ్ వంటి రాష్ట్రాలలో ఉపాధి హామీ చట్టం అమలుకు ఇబ్బందులు తప్పక అన్నారు . దీంతో వేతనదారులకు, పని దినాలు తగ్గటమో, వేతనాలు చెల్లింపులు ఆలస్యం చేయటం జరగొచ్చు అన్నారు. ఉపాధి హామీ చట్టంలో పనులను ఎస్సీ, ఎస్టీ, బీసీ, బడుగు బలహీన వర్గాలకు చెందిన 61% మంది మహిళలు పని వాటాలు కలిగి ఉంటే జి రామ్ జి లో మహిళలు నష్టపోయే అవకాశం ఉందన్నారు. ఉపాధి హామీలో ఎస్సీ, ఎస్టీ, బిసి బడుగు బలహీన వర్గాలకు ఆర్థిక తోడ్పాటు కల్పించబడితే, జి రామ్ జిలో రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వం ప్లాన్ చేసి పనిని కల్పించడం వలన సమాజంలో ఆయా వర్గాలు అవకాశాలు కోల్పోయే అవకాశం ఉందన్నారు. ఉపాధి హామీలో గ్రామపంచాయతీలు గ్రామసభలు స్థానిక అవసరాల ఆధారంగా పనులను గుర్తిస్తే, జీ రామ్ జి లో స్థానిక పనులు ఎక్కడో నిర్ణయించడం వలన, కాంట్రాక్టర్ స్థానిక అవసరాలకు అనుగుణంగా ఉండవన్నారు. జి రామ్ జి లో నిధులు పరిష్కరించకుండా రోజులు పెంచడం వలన, పని రోజులు తగ్గే ప్రమాదం ఉందన్నారు. ఉద్యోగ కార్డుల వల్ల ఉపాధి హామీలో కుటుంబాలలోని వ్యక్తులు అధికంగా పాల్గొనడం వల్ల కుటుంబ ఆదాయాలు స్థిరపడ్డాయన్నారు. జి రామ్ జి లో ఆధార్ ఆధారిత ఈ కేవైసీ నవీకరణలో సుమారు 14 లక్షలు పైగా కార్మికులు ఉపాధి హామీ జాబితా నుంచి తొలగింపబడ్డారన్నారు. దీనివల్ల పేదలకు ఉపాధి పందే అవకాశం పరిమితమవుతుందన్నారు. ఇది ఏపీలో తీవ్రమైన ప్రభావం చూపుతుందన్నారు. ఉపాధి హామీలో నీటి సంరక్షణ, మట్టి పరిరక్షణ, గ్రామీణ రహదారులపై పెట్టుబడులు, వ్యవసాయ ఉత్పాధికతకు వాతావరణం ప్రతిఘటనకు దీర్ఘకాలిక లాభాలు ఇచ్చాయన్నారు. ఆదాయంతో పాటు నిలకడైన గ్రామీణ మౌలిక సదుపాయాలను ఉపాధి హామీ అందించిందన్నారు. జి రాంజీ లో గ్రామ చెరువులు పొలాల కట్టలు వంటి స్థానిక అవసరాలకు తక్కువ ప్రాధాన్యం లభించి పేదరికంలో ఉన్న రైతులకు దీర్ఘకాలిక జీవనాధారం తగ్గవచ్చు అన్నారు. జి రామ్ జీ వలన పేదల భూములకు నష్టం కలిగే అవకాశం ఉందన్నారు. పార్టీ అధిష్టానం నిర్ణయం మేరకు ఎంజి నరేగా బచావో సంగ్రామ్ కార్యక్రమాన్ని గ్రామాల్లో నిర్వహించి, వేతనదారులలో ప్రజా చైతన్యం తెచ్చి ఎంజి నరేగాను మళ్ళీ సాధించు కొనేందుకు ఈ కార్యక్రమం చేపడుతున్నామన్నారు . ఈ సందర్భంగా జీ రామ్ జీ వద్దు ... ఉపాధి హామీయే ముద్దు అని నినాదాలు చేశారు. ఉపాధి హామీ చట్టం మహాత్మా గాంధీ పేరు తొలగించడం మహా దారుణం అన్నారు. ఆ దారుణాన్ని ప్రతి ఒక్కరూ ముక్తకంఠంతో ఖండించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆ గ్రామానికి చెందిన పలువురు ఉపాధి హామీ వేతనదారులైన గిరిజనులు పాల్గొని తమ గ్రామానికి ఉపాధి హామీ పనులు ఇవ్వలేదని, గతంలో చేసిన పనికి బిల్లులు ఇవ్వాలని చేస్తున్న ఆందోళన లో ప్రజలు పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎమ్ ఎల్ రెడ్ స్టార్ జిల్లా కార్యవర్గ సభ్యులు బిడ్డక రమణ మూర్తి, గరుగుబిల్లి సూరయ్య, పత్తిక మోహన్ రావు, అరినాన సీతమ్మ, పాడి చిరంజీవి లు తదితరులు పాల్గొన్నారు,,,



## నాతవరం తాసిల్దార్ ఏ వేణుగోపాల్ ఉద్యోగ విరమణ

**అనకాపల్లి జిల్లా నాతవరం మండలం జనవరి 31 (అఖండ భూమి న్యూస్):** అనకాపల్లి జిల్లా నాతవరం మండలం తాసిల్దారిగా విధులు నిర్వహిస్తున్న ఏ వేణుగోపాల్ శనివారం ఉద్యోగ విరమణ సందర్భంగా రెవిన్యూ ఉద్యోగులు ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళనంలో తాసిల్దార్ ఏ వేణుగోపాల్ దంపతులు పాల్గొన్నారు వారికి రెవెన్యూ ఉద్యోగులు వివిధ రాజకీయ పార్టీ నాయకులు అభిమానులు కుటుంబ సభ్యులు కలసి వేణుగోపాల్ గారికి స్వాలువ కప్పి పుష్పగుచ్ఛం ఇచ్చి సత్కరించారు గత 40 ఏళ్లుగా రెవిన్యూ శాఖలో పనిచేసే అందరికీ ఆదర్శంగా నిలిచిన వారిని వక్తలు అభినందించారు వారు విశ్రాంతి జీవితం ఆనందంగా గడపాలని వారు తెలియజేశారు ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నర్సీపట్నం ఇంచార్జ్ రాజాన వీర సూర్య చంద్ర తాండవ ప్రాజెక్టు చైర్మన్ కరక సత్యనారాయణ ఎస్సీ కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ కొంద్రు మరిడియా తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు నందిపల్లి వెంకటరమణ మాజీ ఎంపీపీలు పారుపల్లి కొండబాబు నేతలు విజయ్ కుమార్ మాజీ ఎంపిటిసి బంగారు సూరిబాబు అప్పిరెడ్డి మాణిక్యం సింగంపల్లి సన్యాసి దేముడు డిటి వీఎల్ అండ్ రాజు విఆర్వోల సంఘం అధ్యక్షులు బొడ్డు శేషు రెవిన్యూ ఇన్స్పెక్టర్ నాగరాజు మండల సర్వేలు గ్రామ వార్డు సచివాలయ సర్వేలు గ్రామపంచాయతీ కార్యదర్శులు వివిధ డిపార్ట్మెంట్ ఉద్యోగులు కూటమి నాయకులు రైతులు మహిళలు అది సంఖ్యలు పాల్గొన్నారు

అఖండ భూమి



# దళిత నాయకుల హత్యలకు కారకులు ఎవరు

ఎన్ని చట్టాలు ఉన్నా ఈ హత్యలు ఎం దుకు ఆగడం లేదు.

దళితలు రాజకీయంగా ఎదిగితే హత్య లు చంపేస్తారా.

దళిత సంఘాల నాయకులు



**పత్తికొండ జనవరి 31 (అఖండ భూమి న్యూస్):** పత్తికొండ నియోజకవర్గ పరిధిలోని బొందిమడుగుల గ్రామంలో శుక్రవారం సాయంత్రం ఎమ్మార్పీఎస్ఎస్ రాష్ట్ర వర్కింగ్ కమిటీ మెంబర్ టిఎం.ర మేశ్ వాకింగ్ చేస్తుండగా.దుండగులు ట్రాక్టర్తో ఢీ కోట్టి అతి దారుణంగా చంప డం చాలా బాధాకరమైన విషయం అని దళిత సంఘాల నాయకులు టీడీపీ ఎస్సీఎల్ రాష్ట్ర అధ్యక్షులు ముత్యాల తిరుపాల్.మాజీ నక్సలైట్ పందికోన వెంకటేశ్వర్లు,ఎంఎస్పి జిల్లా అధ్యక్షులు సుభాష్ చంద్ర ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కో కన్వీనర్ రామకొండ వెంకటేశ్వర్లులు అన్నారు,ఈ సందర్భంగా కర్నూల్ కలెక్ట ర్ ఆఫీస్ ముందు రోడ్డుపై బేటాయించి ఆందోళన వ్యక్తం చేశారు.అనంతరం వా రు మాట్లాడుతూదళితులపై హత్యలు దాడులు,అణచివేతలపై మరోసారి ప్రశ్న లు మొదలయ్యాయి స్వాతంత్ర్యం వ చ్చి 77సంవత్సరాలైన తరువాత కూడా దళితులు ఇంకా సమానత్వం కోసం పో రాడుతూనే ఉన్నామన్నారు ఇకపై దళితుల జోలికి వస్తే దాడులకు ప్రతి దాడు లకు తెగపడక తప్పదని హెచ్చరించారు అగ్రవర్ణాల కుల దురహంకారానికి ఈ సంఘటన సాక్ష్యం అని,దళితులపక్షాన పోరాడే నాయకులు,దళితుల హక్కుల కోసం,దళితుల ఆస్తుల రక్షణ కోసం మా ట్లాడే నేతలను లక్ష్యంగా దాడులు చేసి ప్రాణాలు తీస్తున్నారని ధ్వజం ఎత్తారు. జిల్లాలో దళితుల గొంతుకగా అణగారిన వర్గాల హక్కుల గురించి మాట్లాడే నేత గా ముందు వరుసలో ఉండే బొందిమ డుగుల టిఎం రమేష్ మాదిగ హత్య ద ళిత సమాజంపై అగ్రవర్ణాల గొడ్డలిపోటు అని పేర్కొన్నారు.దళితులపై దాడులు చేస్తూ ప్రాణాలు తీస్తుంటే పోలీసు యం త్రాంగం నిర్లక్ష్యంగా వహించడం సిగ్గుచే టని అన్నారు.ఈ విషయంపై జాతీయ ఎస్సీ కమిషన్,రాష్ట్ర ఎస్సీ కమిషన్ చై ర్మన్ జిల్లాలో పర్యటించి దళితులపై దా డులు జరిగిన హత్యలపై విచారణ స మీక్షా సమావేశాలు నిర్వహించాలని డి మాండ్ చేశారు.హత్య చేసిన వారిని కఠినంగా శిక్షించాలని లేని పక్షంలో రా ష్ట్ర వ్యాప్త ఆందోళనలు చేస్తామని హె చ్చరించారు

# వైసిపి మాజీ మంత్రులపై టిడిపి మూకలు దాడులను తీవ్రంగా ఖండించిన మాజీమంత్రి ముద్రగడ



**ప్రత్తిపాడు జనవరి 31 (అఖండ భూమి న్యూస్):** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో లో గత 24 గంటల్లో ఇద్దరు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మాజీ మంత్రులపై తెలుగుదేశం మూకలు దాడులు చేయడం హేయమైన చర్య అని మాజీ మంత్రి,వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర పొలిటికల్ అడ్వయిజరీ కమిటీ సభ్యులు ముద్రగడ పద్మనాభం తీవ్రంగా మండిపడ్డారు.ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ శుక్రవారం మాజీ మంత్రి,బీసీ నాయకురాలు విడదల రజనిపైనా,శనివారం మాజీమంత్రి అంబటి రాంబాబుపైనా తెలుగుదేశం రౌడీ మూకలు దాడికి ప్రయత్నించడం అత్యంత దుర్మార్గమైన చర్యలని ముద్రగడ అన్నారు.ప్రజాస్వామ్యంలో ప్రజలు ఓటు వేసి గెలిపించింది ప్రతిపక్షాలను,అమాయక ప్రజలను దండించమని,దాడులు చేయమని కాదన్నారు.ఈ వాస్తవాన్ని అధికారంలో ఉన్న ప్రభుత్వ పెద్దలు గమనించుకోవాలని ముద్రగడ హెచ్చరించారు.సుదీర్ఘ రాజకీయ అనుభవం ఉందని పదే పదే చెప్పుకుంటున్న సీఎం చంద్రబాబు నాయుడు ఈరోజు తమకు అధికారం ఉందని ప్రతిపక్ష నాయకులపై దాడులు చేయిస్తున్నారు.అధికారం శాశ్వతం కాదు రాబోయే రోజుల్లో ముఖ్యమంత్రి పీఠం మారినప్పుడు ఇప్పుడు దాడులు చేస్తున్న తెలుగుదేశం పార్టీ కార్యకర్తలను భవిష్యత్తులో మా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టి తిరిగి దాడులు జరిపితే అప్పుడు తమ కార్యకర్తల గతి ఏంటి అనే ఆలోచన సీనియర్ ముఖ్యమంత్రిగా మీరు ఎందుకు ఆలోచన చేయరని ముద్రగడ చంద్రబాబును ప్రశ్నించారు.అధికార పార్టీ పాలన సవ్యంగా లేనప్పుడు ప్రజాస్వామ్య పద్ధతిలో ప్రజలు,నాయకులు,సమస్యలపై ఆందోళనలు చేసి నిరసన తెలియజేసుకునే హక్కు భారత రాజ్యాంగం కల్పించిందన్నారు.తమరు ప్రతిపక్షంలో ఉన్నప్పుడు కూడా ఇటువంటి కార్యక్రమాలు చేయలేదా అని చంద్రబాబును ప్రశ్నించారు.రాష్ట్రం మీ ఎస్టేట్ కాదు,ప్రజలు మీ బానిసలు కాదన్నారు.మిమ్మల్ని మీ పార్టీని నమ్ముకున్న వారిని మీరు ఎల్లప్పుడూ కాపాడగలరా అని ప్రశ్నించారు రాక్షస పాలన మీరు జరిపితే అదే తరహా పాలన మీతో పాటు మీ పార్టీ నాయకులు కార్యకర్తలు చవి చూడవలసి వస్తుందన్నారు.బ్రిటిష్ పాలనలో కూడా ఇప్పుడు మీరు చేస్తున్న పరిపాలన తీరు జరిగిన దాఖలాలు లేవన్నారు.ఇప్పటికైనా ప్రజాస్వామ్య పద్ధతిగా పరిపాలన సాగించండి.లేనిపక్షంలో ప్రజలు తిరగబడితే పరిస్థితి ఏంటో ఆలోచన చేయండని ముద్రగడ పద్మనాభం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి హితవు పలికారు.

# శ్రీవారి లడ్డుపై కూటమి నేతలు చేస్తున్న విష ప్రచారం ఇకనైనా ఆపాలి-ముద్రగడ గిరిబాబు


శ్రీవారి భక్తుల మనోభావాలకు చంద్రబాబు పవన్ కళ్యాణ్ క్షమాపణ చెప్పాలి

ఒక అబద్ధాన్ని నిజం చేయడానికి ఎన్నో అబద్ధాలు ఆడుతున్న కూటమి నేతలు

జగనన్న మీటింగులకు వచ్చే జన సునామీని చూసి ఓర్వలేక దుష్ప్రచారం

కూటమి నేతలకు మంచి బుద్ధి ప్రసాదించాలంటూ అన్నవరంలో ప్రత్యేక పూజలు

ప్రత్తిపాడు వైసీపీ ఇంచార్జి ముద్రగడ గిరిబాబు





**ప్రత్తిపాడు, జనవరి 31 (అఖండ భూమి న్యూస్):** వైసీపీ అధినేత వైయస్ జగన్మోహన్రెడ్డి ఆదేశాలతో ప్రత్తిపాడు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ముద్రగడ గిరిబాబు పార్టీ శ్రేణులతో కలిసి తిరుమల లడ్డుపై కూటమి ప్రభుత్వం చేస్తున్న అసత్య ప్రచారాలను ఖండిస్తూ ప్రముఖ పుణ్యక్షేత్రం అన్నవరం శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామి వారి తొలి పావంచా వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ముద్రగడ గిరిబాబు మీడియాతో మాట్లాడుతూ కలియుగ దైవం ?తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామి వారి పవిత్ర లడ్డూ ప్రసాదంపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మరియు కూటమి నేతలు చేస్తున్నవి పూర్తిగా రాజకీయ ప్రేరేపిత అసత్యాలని మరోసారి స్పష్టమైందని ముద్రగడ గిరిబాబు అన్నారు.లడ్డూలో జంతువుల కొవ్వు కలిసిందనే ప్రచారంలో వాస్తవం లేదని కోర్టులో సమర్పించిన చార్జీషీట్ ద్వారా స్పష్టమవుతున్నా,కూటమి నేతలు ఇంకా విష ప్రచారాన్ని కొనసాగించడం దురదృష్టకరమన్నారు.కోట్లాది మంది భక్తుల మనోభావాలతో ఆడుకుంటూ,రాజకీయ లబ్ధి కోసం అబద్ధాలు ఆడుతున్న కూటమి నేతలకు ఆ సత్యదేవుడు మంచి బుద్ధి ప్రసాదించాలని వేడుకున్నట్లు ముద్రగడ గిరిబాబు మీడియాకు తెలిపారు.రాజకీయాల కోసం దేవుడిని,శ్రీవారి లడ్డు ప్రసాదాన్ని అపవిత్రం చేస్తున్న వారి కుట్రలను ప్రజలందరూ గమనించాలని గిరిబాబు మీడియా ముఖంగా కోరారు.ఈ కార్యక్రమంలో రామిశెట్టి నాని,అడపా సోమేశ్, గొల్లు చిన్న దివాణం,శెట్టిబత్తుల కుమార్ రాజా,కొండపల్లి అప్పారావు,గణేశుల బాబ్జి తదితర వైసీపీ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఫిబ్రవరి 12వ తేదీన దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె ను జయప్రదం చేయండి




సిఐటియు జిల్లా అధ్యక్షులు పి.ఎస్ రాధాకృష్ణ

**దేవనకొండ జనవరి 31 (అఖండ భూమి న్యూస్):** ఫిబ్రవరి నెల 12వ తేదీన లేబర్ కోడ్ ల కు వ్యతిరేకంగా, ప్రభుత్వ రంగ సంస్థల పరిరక్షణ, ఉపాధి హామీ పథకం నిర్వీర్యం కు వ్యతిరేకంగా జరుగుతున్న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె ను కార్మిక వర్గం జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు పిఎస్ రాధాకృష్ణ ,వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు బి వీరశేఖర్ లు కార్మిక వర్గాన్ని కోరారు శనివారం నాడు స్థానిక సీఐటీయూ కార్యాలయం నందు సంఘం మండల కార్యదర్శి అశోక్ అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పి.ఎస్ రాధాకృష్ణ, వీర శేఖర్ లు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకు వచ్చిన నాలుగు లేబర్ కోడ్ ల వలన కార్మిక వర్గానికి తీరని అన్యాయం జరుగుతుందని వారు పేర్కొన్నారు ఇప్పటికే కార్మికులు పని భద్రత, కనీస వేతనాలు ఈఎస్ఐ,పిఎఫ్, ఇన్సూరెన్స్ లాంటి చట్టాలు అమలు కాకుండా కార్మికుల పట్ల ప్రభుత్వాలు వివక్ష చూపుతున్నారని తెలిపారు ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన లేబర్ కోడ్ల వల్ల కార్మికులకు ఉన్న హక్కులన్నీ కూడా హరించి వేసే ప్రమాదం ఉందని వారు తెలిపారు కనీస వేతనాలు చట్టం బోనస్ చట్టం, ఈఎస్ఐ, పీఎఫ్ చట్టం కోల్పోయే ప్రమాదం ఉందని వారు తెలిపారు కోట్ల సంఖ్యలో ఉన్న అసంఘటితరంగా కార్మికులకు ప్రభుత్వం సమగ్రమైన కార్మిక చట్టం తీసుకురావడం ద్వారా వారికి చేయూతనివ్వాలని వారు డిమాండ్ చేశారు, ప్రభుత్వ రంగ సంస్థలను ప్రభుత్వం కాపాడుకోవాలి కానీ కార్పొరేట్ సంస్థలకు కారు చౌకగా అమ్మకూడదని ఇది దేశ సంపదను నాశనం చేస్తుందని వారు పేర్కొన్నారు ప్రభుత్వం అనుసరించే విధానాల వల్ల నిత్యావసర వస్తువుల ధరలు విపరీతంగా పెరిగి చాలీచాలని వేతనాలతో వారి కుటుంబాలను గడుపుకుంటున్నారని ఇలాంటి పరిస్థితుల్లో కార్మికులకు అండగా నిలవాలని అలా కాకుండా కార్పొరేట్ సంస్థల సేవలో ప్రభుత్వాలు తరిస్తున్నాయని పేర్కొన్నారు అలాగే 2005 లో అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకువచ్చిన మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి చట్టానికి తూట్లు పొడిచి వికసిత్ భారత్ రాంజీ పేర్లతో ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేయడానికి ప్రయత్నం సాగిస్తుందని దీనివల్ల గ్రామీణ ప్రాంతంలో ఎంతో కొంత ఉపాధి పనులు చేసు కుంటున్న పేద ప్రజలకి ఈ చట్టం వల్ల తీరని అన్యాయం జరుగుతుంద ని వారు తెలిపారు , మహాత్మా గాంధీ ఉపాధి హామీ చట్టాన్ని పాత పద్ధతిలోని కొనసాగించాలని కార్మికుల హక్కులు చట్టాలను కాపాడాలని వారు డిమాండ్ చేశారు ఫిబ్రవరి 12వ తేదీన జరుగు సమ్మెలో కార్మికులందరూ పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని వారు కోరారు కార్యక్రమంలో సిఐటియు నాయకులు నాగేష్ ,రంగన్న, మరియు మహేంద్ర ,రంగడు, మహేష్ ,రాము ,కాంతయ్య, సోమశేఖర్, రాయుడు, రాముడు, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రశ్నించే గొంతులకు మరణమే శరణ్యమా... ?

దళితులపై దాడులు హత్యలు ఆగకపోతే ఉద్యమ కార్య చరణ అరుపుదారుస్తాం.

ముక్తకంఠంతో ఖండించిన జిల్లా ఎమ్మార్పీఎస్ నాయకులు



**తుగ్గలి జనవరి 31 (అఖండ భూమి న్యూస్) :** దళితులపై దాడులు, హత్యలు ఆపకపోతే కర్నూలు జిల్లావ్యాప్తంగా ఉద్యమ కార్యచరణ రూపుదారుస్తామని ఎమ్మార్పీఎస్ జిల్లా మరియు రాష్ట్ర నాయకులు హెచ్చరించారు. ఈ సందర్భంగా దళిత నాయకులు మాజీ నక్సలైట్లు మాట్లాడుతూ దళితుల హత్యలకు కారకులు ఎవరు ఎన్ని చట్టాలు ఉన్నా ఈ హత్యలు ఎందుకు ఆగడం లేదు? లోపం చట్టాలదా? వ్యక్తులదా? దళితలు రాజకీయంగా ఎదిగితే హత్యలు చేస్తారా ప్రశ్నించే గొంతులను చంపేస్తారా పత్తికొండ నియోజకవర్గంలోని బొందిమడుగుల గ్రామంలో శుక్రవారం సాయంత్రం రమేశ్ వాకింగ్ చేస్తుండగా.. దుండగులు ట్రాక్టర్తో ఢీ కోట్టి అతి దారుణంగా చంపడం చాలా బాధాకరమైన విషయం అని మాజీ నక్సలైట్ పందికొన్న వెంకటేశ్వర్లు ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యదర్శి ముత్యాల తిరుపాల్ అన్నారు ఈ సందర్భంగా కర్నూల్ కలెక్టర్ ఆఫీస్ ముందు రోడ్డుపై బేటాయించి ఆందోళన వ్యక్తం చేశారు అనంతరం వారు మాట్లాడుతూ ఈ ఘటన తర్వాత దళితులపై హత్యలు దాడులు, అణచివేతలపై మరోసారి ప్రశ్నలు మొదలయ్యాయి అని స్వాతంత్ర్యం వచ్చి 77 సంవత్సరాలైన తరువాత కూడా దళితులు ఇంకా సమానత్వం కోసం పోరాడుతూనే ఉన్నామన్నారు ఇకపై దళితుల జోలికి వస్తే దాడులకు ప్రతి దాడులకు తేగపడక తప్పదని హెచ్చరించారు అగ్రవర్ణాల కుల దురహంకారానికి ఈ సంఘటన సాక్ష్యం అని, దళితులపక్షంగా పోరాడే నాయకులు, దళితుల హక్కుల కోసం, దళితుల ఆస్తుల రక్షణ కోసం మాట్లాడే నేతలను లక్ష్యంగా దళితేతరులు దాడులు చేస్తున్నారని ప్రాణాలు తీస్తున్నారని ధ్వజం ఎత్తారు. జిల్లాలో దళితుల గొంతుకగా అణగారిన వర్గాల హక్కుల గురించి మాట్లాడే నేతగా ముందు వరసలో ఉండే బొందిమడుగుల టిఎం రమేష్ మాదిగ హత్య దళిత సమాజంపై అగ్రవర్ణాల గొడ్డలిపోటు అని పేర్కొన్నారు. బలమైన నాయకులను హత్య చేస్తూ దళితులను భయభ్రాంతులకు గురిచేయాలని అణగారిన వర్గాల హక్కులను హరించాలని చూస్తే సహించేది లేదని ఒక్క బొందిమడుగుల రమేష్ మాదిగను చంపితే వందమంది బొందిమడుగుల రమేష్ మాదిగలు పుట్టుకొస్తారని హెచ్చరించారు. దళితులపై దాడులు చేస్తూ ప్రాణాలు తీస్తుంటే పోలీసు యంత్రాంగం నిర్లక్ష్యంగా ఉదాసీనంగా వ్యవహరిస్తుందని విమర్శించారు. ఎస్సీ లపై దాడులు జరిగితే కేసులు పెట్టడానికి ఆలోచించే పోలీసులు దళితులపై జరుగుతున్న దాడులు హత్యలకు పరోక్షంగా కారకులవుతున్నారని ఆరోపించారు. దళితులపై వరుస దాడులతో బలమైన నాయకత్వం ప్రాణాలు పోతున్నాయని ఈ విషయంపై జాతీయ ఎస్సీ కమిషన్, రాష్ట్ర ఎస్సీ కమిషన్ చైర్మన్ జిల్లాలో పర్యటించి దళితులపై దాడులు జరిగిన హత్యలపై విచారణ సమీక్షా సమావేశాలు నిర్వహించాలని డిమాండ్ చేశారు.హత్య చేసిన కుల అహంకార మృగాలను కఠినంగా శిక్షించాలని లేని పక్షంలో రాష్ట్ర వ్యాప్త ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు.

## శివమాలదరులకు అన్నదానం....



**డోన్ ప్రతినిధి, గణేష్ జనవరి 31 (అఖండ భూమి న్యూస్):** డోన్ పట్టణంలోని స్థానిక వైస్సార్ నగర్ లో ఉన్నారు శివాలయం నందు లడ్డు మద్దిలేటి , ధర్మపత్ని రాధిక దంపతులు శివమలదారులకు మధ్యాహ్నం బిక్ష ఏర్పాటు చేశారు, అర్చకులు మాట్లాడుతూ వారి కుటుంబ సభ్యులకు హ శ్రీశైల మల్లికార్జున భ్రమరాంబ సామెత దేవత అనుగృహ కటాక్షలు ఎల్లవేళలా ఉండాలని అశ్వరధించారు...

## ప్రకృతి వ్యవసాయ విభాగం ఆధ్వర్యంలో మట్టి నమూనాల సేకరణకు శ్రీకారం

జిల్లా వ్యవసాయ అధికారి ఎం. జగ్గారావు



**చిలకలూరిపేట జనవరి 31 (అఖండ భూమి న్యూస్):** నేషనల్ మిషన్ ఆన్ నాచురల్ ఫామింగ్ పథకంలో భాగంగా వ్యవసాయ శాఖ, ప్రకృతి వ్యవసాయ విభాగం ఆధ్వర్యంలో పల్నాడు జిల్లాలోని అన్ని మండలాల పరిధిలో భూసార పరీక్షల నిమిత్తం మట్టి నమూనాల సేకరణ, పరీక్ష కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు జిల్లా వ్యవసాయ అధికారి ఎం. జగ్గారావు తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా చిలకలూరిపేట నియోజకవర్గంలోని యడ్లపాడు మండలం చంగిస్ఖాన్పేట గ్రామానికి చెందిన రైతు ఫరూక్ పొలంలో మట్టి నమూనాల సేకరణ విధానాన్ని ఆయన పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జిల్లాలో 20 వేల రైతుల పొలాల్లో మట్టి నమూనాల సేకరణకు ప్రణాళిక రూపొందించినట్లు తెలిపారు. ఇందులో భాగంగా యడ్ల పాడు మండలంలో మొత్తం 358 మట్టి నమూనాలు సేకరించనున్నట్లు వెల్లడించారు. గ్రామ వ్యవసాయ సహాయకులు, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది సమన్వయంతో ఈ నమూనాలను సేకరించాలని సూచించారు. ప్రకృతి వ్యవసాయం కోసం గుర్తించిన పొలాల నుంచే మట్టి నమూనాలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రకృతి వ్యవసాయ ప్రాజెక్టు మేనేజర్ అమల కుమారి మాట్లాడుతూ, భూసార పరీక్ష చేయించుకోవడం ద్వారా భూమి ఆరోగ్య స్థితి స్పష్టంగా తెలుస్తుందని తెలిపారు. ప్రకృతి వ్యవసాయ విధానంలో సాగు చేస్తున్న భూముల్లో కార్బన్ శాతం ఏ విధంగా పెరుగుతోందో తెలుసుకునేందుకు ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి మట్టి పరీక్ష చేయించుకోవడం ద్వారా మార్పులను గమనించవచ్చని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ఏ. హరి ప్రసాద్, గ్రామ వ్యవసాయ సహాయకులు జ్యోష్ణ, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది, గ్రామ రైతులు పాల్గొన్నారు.

## ముద్దాయిలు సత్ప్రవర్తనతో మెలగా




**పత్తికొండ జనవరి 31 (అఖండ భూమి న్యూస్):** కారాగారంలో వివిధ అభియో గాలపై జైలులో ఉన్న ముద్దాయిలు స త్ప్రవరనతో మెలగాలని పత్తికొండ జూ నియర్ సివిల్ జడ్జి కోర్టు జడ్జి టీ.జోష్ణ దేవి అన్నారు. శనివారం కర్నూలు జిల్లా పత్తికొండ సబ్ జైలు ను ఆమె ఆకస్మిక తానికి నిర్వహించారు.ఈ సందర్భంగా కారాగారంలో ముద్దాయిలకు చట్టాలపై అవగాహన కల్పించారు.కోర్టు కేసుల్లో లాయర్లను ఏర్పాటు చేసుకునే స్తోమత లేని వారికి, ఉచితంగా న్యాయవాదిని ఏర్పాటు చేస్తామన్నారు.అలాగే ముద్దా యిలకు అందిస్తున్న ఆహారం,వారి ఆ రోగ్య విషయాలను అడిగి తెలుసుకు న్నారు.వారికి అందిస్తున్న ఆహారాన్ని స్వయంగా పరిశీలించారు.ఈ కార్యక్ర మంలో పానెల్ లాయర్ సూరజ్ నబి, లోక్ అదాలత్ క్లర్క్ రాఘవేంద్ర,సబ్జైల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## శనిత్రయోదశి సందర్బంగా శని భగవానుడికి ప్రత్యేక పూజలు



**డోన్ ప్రతినిధి, గణేష్ జనవరి 31 (అఖండ భూమి న్యూస్):** డోన్ పట్టణంలోని స్థానిక తత్వమసి అయ్యప్ప స్వామి ఆలయం నందు శని త్రయోదశి సందర్భంగా శని భగవానునికి ఆలయ ప్రధాన అర్చకులు ప్రహ్లాదశర్మ ఆధ్వర్యంలో నల్ల నువ్వులు మరియు నువ్వుల నూనెతో అభిషేకించి, ప్రత్యేక పూజలు నిర్వహించారు.శని భగవానుడిని పూజించడం వలన, ఏలినటి శని దోషములు, రుణ భాదలు, అప్పులు అనారోగ్య భాదలు ఇలా అన్ని తిరుతయని అన్నారు, ఈ కార్యక్రమం లో ప్రధాన అర్చకులు ప్రహ్లాద శర్మ, బాలసుబ్బయ్య మరియు భక్తులు పాల్గొన్నారు.

## లేబర్ కోడ్లను రద్దుచేసి 29 చట్టాలను పునరుద్ధరించాలి.సిఐటియు మండల కార్యదర్శి ఎం.రవిచంద్ర



**పత్తికొండ జనవరి 31 (అఖండ భూమి న్యూస్):** లేబర్ కోడ్లను రద్దుచేసి 29 చ ట్టాలను పునరుద్ధరించాలని పత్తికొండ పట్టణంలోని స్థానిక సాయిబాబా ఆల యం సమీపంలో ఉన్న ముక్కెళ్ల.మారె ళ్ళ.ఆర్ఎస్ పెండేకల్ స్టేషన్ ఆటో యూ నియన్ నాయకులకు సిఐటియు మం డల కార్యదర్శి ఎం.రవిచంద్ర సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో మారె ళ్ళ ఆటో కార్మిక సంఘం నాయకుడు జై ప్రకాష్,అధ్యక్షత వహించగా సిఐటియు మండల కార్యదర్శి ఎం.రవిచంద్ర మా ట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నాలుగు లేబర్ కోడ్ల నిర్ణయాన్ని వెంటనే వెనక్కి తీసుకొని 29 చట్టాలను పునరు ద్ధరించాలని ఆయన డిమాండ్ చేశారు ఫిబ్రవరి 12న దేశవ్యాప్తంగా జరుగే స మ్మెలో ఆటో కార్మిక సంఘం అత్యధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చే యాలని పిలుపునిచ్చారు.ఈ సమావే శంలో మర్చంట్ అసోసియేషన్ నాయ కులు రంగస్వామి,ఆటో కార్మికులు శి వ,శీను,శ్రీధర్,అంజి, రఘు,రంగా,జయప్రకాష్,అక్బర్ తదితరులు పాల్గొన్నా రు.

## హత్యకు గురైన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోండి

ఎమ్మార్పీఎస్ నవీన్ మాదిగ

హత్యకు గురైన కుటుంబాన్ని ప్రభుత్వమే ఆదుకోవాలి..



**వెల్దుర్తి జనవరి 31 (అఖండ భూమి న్యూస్) :** బొంది మడుగుల ఎమ్మార్పీఎస్ టి.రమేష్ మాదిగపై దాడి చేసి చంపడం ఖండిస్తున్నామని ఏపీ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దాదిపోగు నవీన్ మాదిగ అన్నారు వెల్దుర్తిలో ఆయన మాట్లాడుతూ తుగ్గలి మండలం బొందిమడుగుల గ్రామంలో వాకింగ్ కు వెళ్లిన సమయంలో ఆధిపత్య కులాలు కాపు కాసి ట్రాక్టర్ తో ఢీ కొట్టి ఇనుపు రాడ్లతో దాడి చేయడం ఇది కేవలం ఆధిపత్య కులాల వారి వర్గ పోరని ఆగ్రహం వ్యక్తం చేశారు, దాడి చేసి చంపిన వారిని వెంటనే పోలీసులు చట్టపకారం కఠినంగా శిక్షించాలని, ప్రభుత్వం తరఫున అన్ని రకాలుగా ఆర్థిక సహాయం ఆ కుటుంబానికి అందించి అండగా నిలవాలని, రాష్ట్రంలో మాదిగలపై దళిత సంఘాల నాయకులపై హత్యలు హత్యాయత్నాలు ఎక్కువగా జరుగుతున్నాయని వీటిపై ప్రభుత్వం పూర్తిస్థాయిలో విచారణ జరిపి నాయకులకు రక్షణ కల్పించి అండగా నిలబడాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు, కిరణ్, ట్రైలర్ రాముడు, ప్రకాష్, వినోద్ ,ఇజ్రాయిల్ తదితరులు పాల్గొన్నారు.

## అంబటి రాంబాబు పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి

వెల్దుర్తి టిడిపి మండల అధ్యక్షులు టి బలరాం గౌడ్...



**వెల్దుర్తి జనవరి 31 (అఖండ భూమి న్యూస్) :** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును ఆసభ్యకరమైన పదజాలాలతో మాట్లాడి అవమానంగా దూషించినటువంటి అంబటి రాంబాబును చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వెల్దుర్తి మండల టిడిపి టీ బలరాం గౌడ్, సింగిల్ విండో చైర్మన్ బొమ్మన రమాకాంతరెడ్డిలు ముక్తకంఠంతో ఖండించారు. శనివారం స్థానిక టిడిపి కార్యాలయం నుండి వెల్దుర్తి పాత బస్టాండ్ వరకు అంబటి రాంబాబు దిష్టిబొమ్మతో ర్యాలీగా వచ్చి దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రిని అవహేళనగా మాట్లాడి ముఖ్యమంత్రి అన్న గౌరవం లేకుండా మాట్లాడినందుకు వెల్దుర్తి టిడిపి నాయకులు అంబటి రాంబాబు చిత్రపటానికి చెప్పుల దండలు వేసి విమర్శించడం జరిగింది. వైసిపి నాయకులు దురుసుగా మాట్లాడడం తగదన్నారు. నోరు అదుపులో ఉంచుకోకపోతే తగిన మూల్యం చెల్లించుకుంటారని హెచ్చరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు మాసపోగు బజారు, రామల్లకోట రామకృష్ణ ఆచారి, వెల్దుర్తి రాంబాబు, చిన్న గోపాలు, టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

Editor, Printed, Published and Owned by"MASAPOGU ESWARAIAH ,"H.No - 77/1361-E-2-2-E, Faruk Nagar, (Srinivasa Nagar), Aditya Nagar, Kallur Estate, Kallur(M), Kurnool Dist-518003, Andhra Pradesh, R N I , APTEL 2 0 2 2 / 8 4 0 4 2"Printed at SK PUBLICATIONS, S.NO-46-683-A, BUDHAWARA PETA, KURNOOL DIST-518002, AP. E-mail : akhandabhoomitelugudaily@gmail.com, Cell : +91 9440912389, 9490315559

అఖండ భూమి

ఆదివారం 01-02-2026

## ఘనంగా అభయాంజనేయ స్వామి దేవాలయ వార్షికోత్సవం





**రంగారెడ్డి జనవరి 31 (అఖండ భూమి న్యూస్):** నియోజకవర్గ పరిధిలోని గుల్మోహన్ పార్క్ నేతాజీ నగర్ లో శ్రీశ్రీ అభయ ఆంజనేయ స్వామి దేవాలయం రెండవ వార్షికోత్సవం వైభవంగా జరిగింది. శనివారం ఆలయ కమిటీ అధ్యక్షులు డాక్టర్ ఉప్పరి శేఖర్ సగర ఆధ్వర్యంలో ఆలయ రెండవ వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. కాలనీలో తెల్లవారుజామున బొడ్రాయికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం శ్రీ భగవతి రేణుక ఎల్లమ్మ నల్ల పోచమ్మ శివ నాగేంద్ర స్వామి దేవాలయంలో అర్చనలు నిర్వహించిన అనంతరం హనుమాన్ దేవాలయంలో ప్రత్యేక పూజలు ప్రారంభమయ్యాయి. ఉదయం విగ్నేశ్వర పూజలతో ప్రారంభమై హనుమాన్ విగ్రహానికి అభిషేకం నిర్వహించిన వేద బ్రాహ్మణులు హోమం నిర్వహించారు. కాలనీవాసులు పరిసర ప్రాంతాల్లో ఉన్న భక్తులు వేలాదిమంది హాజరై ప్రత్యేక పూజలు తమ మొక్కులను తీర్చుకున్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. దేవాలయ కమిటీ అధ్యక్షులు ఉప్పరి శేఖర్ సగర ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో కార్పొరేటర్, కాంగ్రెస్ పార్టీ శేరిలింగంపల్లి నియోజకవర్గం ఇంచార్జి వి.జగదీశ్వర్ గౌడ్, స్థానిక కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి,సీనియర్ కాంగ్రెస్ నాయకులు మారబోయిన అనిల్ కుమార్ యాదవ్, ఉరిటి వెంకటరావు, రాగం మల్లికార్జున్ యాదవ్, శ్రీనివాస్ రాజ్ ముదిరాజ్, సురేందర్, ఆలయ కమిటీ ప్రధాన కార్యదర్శి ఆశనోళ్ళ వెంకటేష్ గౌడ్, కోశాధికారి రామేశ్వరం రెడ్డి, ఆలయ కమిటీ ఉపాధ్యక్షులు ఏ. మల్లేష్ ముదిరాజ్, ఎం. సంతోష్ కురుమ, ఆర్ రమేష్ బాబు, సంయుక్త కార్యదర్శులు ఎం మహేష్ కురుమ, బుచ్చన్న, ఉప్పరి దయాసాగర్, కార్యనిర్వాహక కార్యదర్శులు లావాచారి, యాదగిరి సాగర్, ఎం.శ్రీను కురుమ, సాంబరాజు, కార్యవర్గ సభ్యులు పి. నర్సిరెడ్డి, సోమేశ్ రెడ్డి,డి. కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## చౌడాపూర్‌లో సీ.ఎం. కప్ మండల స్థాయి క్రీడా పోటీలు

పల్లెల నుంచే అంతర్జాతీయ క్రీడాకారుల ఎదుగుదల లక్ష్యం



**చౌడాపూర్, జనవరి 31 (అఖండ భూమి న్యూస్):** చౌడాపూర్ మండల కేంద్రంలో శనివారం సీ.ఎం. కప్ మండల స్థాయి క్రీడా పోటీలు ఉత్సాహంగా నిర్వహించారు. ఈ పోటీలను మండల ఎంపీడీవో సోమలింగం ప్రారంభించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంఈఓ రామచంద్రర్, డీటీ మేడం, పి.ఎం. శ్రీ, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు మల్లికార్జున్ హాజరయ్యారు. ఈ సందర్భంగా గ్రామ ప్రథమ పౌరుడు పరిగి నవీన్ కుమార్, పిటిలు ఇసాక్, బాలమణి, చౌడాపూర్ గ్రామపంచాయతీ సెక్రటరీ రాజిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఉమాపతి రెడ్డి, చౌడాపూర్ మండల అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు పరిగి అశోక్, కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులు గోపాల్, యువ నాయకులు ప్రభువు, మహేష్, మణికంఠ, బాలు సాయి, నర్సింలు, రాజరత్నం తదితరులు పాల్గొన్నారు. వివిధ గ్రామాల నుంచి వచ్చిన విద్యార్థులు క్రీడా పోటీల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు.

క్రీడా పోటీల ఫలితాలు ఇలా ఉన్నాయి...

కబడ్డీ: మొదటి బహుమతి -- చౌడాపూర్, రెండో బహుమతి -- మరికల్

వాలీబాల్: విజేత -- చౌడాపూర్, రెండో బహుమతి -- మందిపాల్

కోకో: మొదటి బహుమతి -- లింగంపల్లి, రెండో బహుమతి -- చౌడాపూర్

ఈ సందర్భంగా పలువురు ప్రజాప్రతినిధులు మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల నుంచి క్రీడాకారులు జాతీయ, అంతర్జాతీయ స్థాయికి ఎదగాలనే ఉద్దేశంతో ప్రభుత్వం సీ.ఎం. కప్‌ను నిర్వహిస్తున్నదని తెలిపారు. ఇలాంటి పోటీలు విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీస్తాయని, క్రీడల ద్వారా క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం పెరుగుతాయని పేర్కొన్నారు.

## మానవ హక్కుల -ఎస్సీ,ఎస్టీ కమిషన్ లకు ఫిర్యాదు

-నిందితులపై చర్యలు తీసుకోవడం లేదని నిరసిస్తూ..

-బాధితుడు మాజీ ఎంపీపీ పస్క నరసయ్య..



**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి మనోహర్ జనవరి: 31 (అఖండ భూమి న్యూస్)** ఆర్మూర్, గత సంవత్సరం డిసెంబర్ 13న అర్థరాత్రి పార్కింగ్ చేసిన టీఎస్ 16 ఈడబ్ల్యూ 2890 కారును గుర్తుతెలియని దుండగులు నిప్పు పెట్టి తగలబెట్టారని పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేస్తే ఎఫ్ ఐ ఆర్ నమోదైన ఇంతవరకు నిందితులను పట్టుకోవడంలో పోలీసులు జాప్యం చేస్తున్నారని ఆరోపిస్తూ నిజామాబాద్ జిల్లా ఆలూరు మండలం మచ్చర్ల గ్రామానికి చెందిన బాధితుడు మాజీ ఎంపీపీ పస్క నరసయ్య మానవ హక్కుల కమిషన్, ఎస్సీ ఎస్టీ కమిషన్ లకు ఫిర్యాదు చేసినట్లు ఆయన శనివారం తెలిపారు. ఒక దళిత వ్యక్తి ఆస్తికి నష్టం జరిగిన సంఘటనలో పోలీసులు న్యాయం చేయడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కారుకు ఇన్సూరెన్స్ లేకపోవడంతో తీవ్ర ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నానని, ప్రభుత్వం నుండి రావలసిన నష్టపరిహారం అందేలా చూడాలని ఆయన కోరారు. ఘటనపై ఉన్నతాధికారులు జోక్యం చేసుకొని పోలీసులు విచారణ వేగవంతం చేసి నిందితులను పట్టుకొని కఠినంగా శిక్షించి తనకు న్యాయం చేయాలని బాధితుడు పస్క నరసయ్య కోరారు.

## సైబరాబాద్ లో పోలీస్ అధికారుల పదవీ విరమణ.. కార్యక్రమం



**సైబరాబాద్ జనవరి 31 (అఖండ భూమి న్యూస్):** గచ్చిబౌలిలోని సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ ఆడిటోరియంలో శనివారం 31 తేదీన నలుగురు పోలీసు సిబ్బంది పదవీ విరమణ చేశారు. ఈ సందర్భంగా వారిని ఘనంగా సన్మానించారు.సైబరాబాద్ పోలీస్ కమీషనర్ డాక్టర్ ఎం. రమేష్, ఐపీఎస్., అడ్మిన్ డీసీపీ టి. అన్నపూర్ణ, ఐపీఎస్., పూలమాలలేసి శాలువతో ఘనంగా సన్మానించి ఆత్మీయ వీడ్కోలు తెలిపారు. అనంతరం పదవీ విరమణ చేసిన సిబ్బందికి పెన్షన్ పత్రాలను అందజేశారు. పదవీ విరమణ చేసిన వారిలోరాజేంద్రనగర్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఎస్ఐ విట్టల్ జాదవ్, కెపిహెచ్‌బీ పోలీస్ స్టేషన్ ఎస్ఐ సయ్యద్ నజీర్ మియా, చందానగర్ పోలీస్ స్టేషన్ ఎస్ఐ ఎన్. కిష్టయ్య, మైలార్దేవ్‌పల్లి పోలీస్ స్టేషన్ ఏఎస్ఐ మహమ్మద్ అయూబ్ ఖాన్ లు ఉన్నారు. పదవీ విరమణ పొందిన అధికారుల కుటుంబ సభ్యులు, సహచరులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని ఆత్మీయ వేడుకలా మార్చారు. రిటైర్ అయిన సిబ్బంది డిపార్ట్మెంట్ తో తమ అమూల్యమైన అనుభవాలను పంచుకున్నారు.ఈ సందర్భంగా సైబరాబాద్ సీపీ మాట్లాడుతూ పదవీ విరమణ చేస్తున్న అధికారులు ఇకపై తమ కుటుంబ సభ్యులు, స్నేహితులతో కలిసి సంతోషంగా గడపాలని సూచించారు. విధి నిర్వహణలో వారికి వెన్నుదన్నుగా నిలిచిన పోలీసు కుటుంబసభ్యుల త్యాగాలను ఈ సందర్భంగా ఆయన ప్రత్యేకంగా అభినందించారు. పోలీస్ శాఖలో సుదీర్ఘకాలం సేవలందించి, ఎంతో మందికి న్యాయం చేశామన్న సంతృప్తితో పదవీ విరమణ పొందుతున్న అధికారులందరికీ శుభాకాంక్షలు తెలిపారు. విరమణ తర్వాత కూడా సమాజ సేవలో భాగస్వాములు కావాలని, అలాగే పోలీస్ శాఖకు ఎప్పుడు అవసరమైతే తమ విలువైన అనుభవాలను పంచుకోవాలని సీపీ కోరారు.ఈ కార్యక్రమంలో అడ్మిన్ డీసీపీ టి. అన్నపూర్ణ, ఐపీఎస్., సీఏఆర్ హెడ్ క్వార్టర్స్ డీసీపీ సంజీవ్, సీఏఆర్ హెడ్ క్వార్టర్స్ ఏడీసీపీ షమీర్, ఏఓ అడ్మిన్ జ్యోతి మణి, ఏఏఓ అకౌంట్స్ శ్రీనివాసరావు , ఎస్టేట్ ఆఫీసర్ ఆర్ఐ హిమాకర్, సైబరాబాద్ పోలీస్ సహకార సంఘం ఇన్ చార్జ్ జి. మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

## బీఎస్పీ బి ఫారం అందుకున్న కురిమెళ్ల శంకర్

25వ జనరల్ డివిజన్‌లో భారీ మెజార్టీతో గెలిపించాలి - బీఎస్పీ నేతల పిలుపు



**కొత్తగూడెం,జనవరి 31 (అఖండ భూమి న్యూస్):** కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల నేపథ్యంలో బహుజన్ సమాజ్ పార్టీ (బీఎస్పీ) అభ్యర్థిగా 25వ జనరల్ డివిజన్ నుంచి పోటీ చేస్తున్న కురిమెళ్ల శంకర్‌కు పార్టీ అధికారిక బి--ఫారం అందజేశారు. బీఎస్పీ జోనల్ ఇంచార్జ్ కదిరే కృష్ణ చేతుల మీదుగా కురిమెళ్ల శంకర్ బి--ఫారం స్వీకరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇంచార్జ్ తాండ్ర వెంకటేశ్వర్లు,జిల్లా ప్రధాన కార్యదర్శి సిద్ధార్థ పూలే తదితర పార్టీ నాయకులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ...ప్రస్తుత తరుణంలో జరుగుతున్న కొత్తగూడెం కార్పొరేషన్ ఎన్నికల్లో 25వ జనరల్ డివిజన్ నుంచి కురిమెళ్ల శంకరయ్యను భారీ మెజార్టీతో గెలిపించి బీఎస్పీ బలాన్ని చాటాలని ప్రజలను కోరారు. బహుజనుల హక్కులు, సమానత్వం,సామాజిక న్యాయం కోసం నిరంతరం పోరాటం చేస్తున్న పార్టీగా బీఎస్పీ ప్రజల విశ్వాసాన్ని సంపాదించిందని,కురిమెళ్ల శంకర్ విజయం ద్వారా కార్పొరేషన్‌లో బహుజన స్వరం మరింత బలపడుతుందని వారు తెలిపారు.

# చేనేత కార్మికులకు రుణమాఫీ విడుదల చేయాలి



చేనేత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు శాంతికుమార్ డిమాండ్...

**మోత్కూర్ జనవరి 31. (అఖండభూమి న్యూస్):** చేనేత కార్మికులకు రుణమాఫీని తక్షణమే విడుదల చేయాలని తెలంగాణ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు వనం శాంతి కుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూర్ పట్టణ కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ చేనేత కార్మికుల పోరాట ఫలితంగా ప్రభుత్వం 33 కోట్ల రూపాయలను విడుదల చేసిందని గుర్తు చేశారు. మిగిలిన 16 కోట్ల 27 లక్షల రూపాయలను మంజూరు జీవో ఇచ్చి ఆర్థిక శాఖ నుండి నిధుల విడుదల చేయడం మర్చిపోయారని ఆరోపించారు. మున్సిపాలిటీ ఎన్నికలలో లబ్ది పొందేందుకు, పార్టీ పరిధిలోని చేనేత కార్మికులకు రుణ మాఫీ చేయడం అత్యంత దుర్మార్గమైన చర్యగా అభివర్ణించారు. కేవలం 48 కోట్ల రూపాయలను రుణమాఫీ చేయడానికి ముఖ్యమంత్రి ఇచ్చిన హామీ ఏడాదిన్నర కాలంగా అమలుకు నోచుకోకపోవడం బాధాకరమని అన్నారు. ఇటీవల ప్రకటించిన రుణమాఫీ సైతం ఎన్నికల స్థాయిలాలు లాగా విడుదల చేయడం సిగ్గుచేటని చెప్పారు. చేనేత కార్మికులందరికీ రుణమాఫీ చేయకుండా, కేవలం మున్సిపాలిటీలలో ఓట్లను కొనుగోలు చేయడం కోసం మున్సిపాలిటీ పరిధిలోని రుణమాఫీ చేసినట్లుగా ఉందని ఆరోపించారు. ఆర్థిక శాఖ నుండి 16 కోట్ల నిధులు విడుదల చేసి, గ్రామీణ ప్రాంతం చేనేత కార్మికులకు తక్షణమే రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు. చేనేత సహకారం సంఘాలకు గ్యాస్ క్రెడిట్ లోన్ మాఫీ సైతం చేసి, నూతన రుణాలను మంజూరు చేసి, చేనేత సహకార సంఘాలను పునరుద్ధరించాలని సందర్భంగా ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గత 12 సంవత్సరాల నుండి చేనేత సహకార సంఘాలకు ఎన్నికలు నిర్వహించకుండా నిర్వీర్యం చేసేందుకు కుట్రలు జరుగుతున్నాయని అనుమానం వ్యక్తం చేశారు. చేనేత సహకార సంఘాల ఎన్నికల నిర్వహించి, గాలను పటిష్టం చేసేందుకు కృషి చేయాలని కోరారు. జియో టాగ్ ఉన్న ప్రతి చేనేత కార్మికునికి 2000 రూపాయలు, అనుబంధ కార్మికులకు వెయ్యి రూపాయలను చేనేత కార్మికుల ఖాతాలలో జమ చేసి, చేనేత భరోసా పథకాన్ని అమలు చేయాలని అన్నారు. త్రిఫ్ట్ పథకంలో చేనేత కార్మికులకు రెండు నెలలు జమ చేసి, ఆరు నెలల నుండి జమ చేయాల్సిన నిధులను వెంటనే విడుదల చేసి, వారి ఖాతాలలో జమ చేయాలని డిమాండ్ చేశారు. చేనేత భీమా పథకంలో నెలల తరబడి ఇవ్వకుండా, పెండింగ్ లో ఉన్న చేనేత బీమా పథకానికి తక్షణమే జమ చేయాలని సూచించారు. చేనేత కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం ముందుకు రాకుంటే పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో చేనేత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గుండు వెంకట నర్సు, రాష్ట్ర ఉపాధ్యక్షులు కూరపాటి రాములు, పసునూరి యాదయ్య, నాయకుడు వంగరి బుగ్గ రాములు, వేముల నరసయ్య, తదితరులు పాల్గొన్నారు...

# నాకు డై శ్రీను 54 లక్షల డబ్బులు ఇవ్వలేదు

-తప్పుడు ప్రచారం చేస్తూ -నాపై దాడి చేయించాడు..

-ఆస్తులమ్మి నలుగురికి 2 కోట్లు చెల్లించిన..

-మేము పారిపోలేదు-అనవసర దుష్ప్రచారం చేస్తున్నాడు..

-మీడియా సమావేశంలో కత్రోజి విష్ణు కుమార్ ఆరోపణలు..



**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి మనోహర్ జనవరి 31 (అఖండ భూమి న్యూస్):** ఆర్మూర్, తాను అక్రమ బంగారు వ్యాపారం చేశానని, రూ. 54 లక్షలు ఇవ్వవలసి ఉందని తనపై బంగారు వ్యాపారి డై శ్రీను అలియాస్ కోమన్ పల్లి శ్రీనివాస్ తప్పుడు ప్రచారం చేస్తున్నారని కత్రోజీ విష్ణుకుమార్ చెప్పారు. ఆర్మూర్ లోని ప్రెస్ క్లబ్ లో శనివారం విలేకరుల సమావేశాన్ని ఏర్పాటుచేసి మాట్లాడుతూ ఈ వ్యవహారం జరిగినప్పుడు మా నాన్న కత్రోజీ శ్రీనివాస్ బ్యాక్ బోన్ ఆపరేషన్ జరిగి హైదరాబాద్ లోని యశోద ఆసుపత్రిలో ఉన్నారనీ, తమ ప్రమేయం ఏమీ లేకున్నా నాపై మా నాన్న పై డై శ్రీనివాస్ అనవసరంగా తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు. తప్పుడు ఫిర్యాదు చేస్తున్న డై శ్రీనివాస్ పై ఈడి, సిబిఐ, డిజీపీ, సిపికి ఫిర్యాదు చేశానని, అక్రమ బంగారం వ్యాపారంలో తమకు భాగస్వామ్యం చేయవద్దని స్పష్టంగా చెప్పినట్లు వివరించారు. రూ 54 లక్షలు బంగారం ఇవ్వాలని నిజామాబాద్ లో నాపై డై శ్రీను దాడి చేయించడంతో పోలీసులకు ఫిర్యాదు చేశానన్నారు. తాను ఆర్మూర్ లో స్టోన్స్ వ్యాపారం చేసేవాణ్ణి అన్నారు. అక్రమ బంగారం వ్యాపారంలో డై శ్రీను కోట్లు సంపాదించాడన్నారు. ఏడాది క్రిందట బొంబాయి నుంచి బంగారం తీసుకొని రావడానికి వెళ్లగా నికుంజ్ అనే వ్యాపారి మోసం చేశాడని పేర్కొన్నారు. డై శ్రీను తో పాటు మరికొందరు పంపించగా బొంబాయికి వెళ్లిన తనకు మోసం జరిగిందని అక్కడి పోలీసులకు ఫిర్యాదు చేశానని ఈ విషయాన్ని వీరికి వివరించిన తమకు డబ్బులు చెల్లించాలని ఒత్తిడి తెచ్చి వేధించారన్నారు. ఈ కేసులో మాకు ఎటువంటి సంబంధం లేకుండా ఇన్వెస్ట్ చేసిన నలుగురు వ్యక్తులకు మా ఆస్తులమ్మి రూ రెండు కోట్లు చెల్లించామన్నారు. డై శ్రీనుకు డబ్బులు ఇచ్చేది లేదు కాబట్టి ఇవ్వలేదన్నారు. తమకు వేధించడంతో తాము కోర్టులో కేసు వేసినట్లు చెప్పారు. తమ ఆస్తులను పోలీస్ కమిషనర్ అటాచ్ చేసి డబ్బులు ఇవ్వాలని డై శ్రీను తప్పుడు ప్రచారం చేస్తున్నాడని చెప్పారు. ఈ అంశాలపై తాను డీజీపీ, డిఐజి, సిపికి ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.

## తెల్లాపూర్ లో ప్రజా యుద్ధనౌక గద్దర్ జయంతి ఉత్సవాలు





**రంగారెడ్డి జనవరి 31 (అఖండ భూమి న్యూస్):** విప్లవకారుడు ఉద్యమ గొంతుక గద్దరన్న జయంతి పురస్కరించుకొని యువ నాయకుడు భరత్ ఆధ్వర్యంలో జరిగిన5 జయంతి ఉత్సవంలో ముఖ్య అతిథి తెలంగాణ సంస్కృత చైర్మన్ వెన్నెల ఎంబీసీ చైర్మన్ జైపాల్ అనేకమంది పెద్దలతో పాటు బీసీ ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్ బీసీ ఫెడరేషన్ అధ్యక్షులు సాయన్న ముదిరాజ్ హాజరయ్యారు. ప్రజా యుద్ధనౌక గద్దర్ జయంతి కార్యక్రమంలో భాగంగా తెలంగాణ తెల్లాపూర్ లో స్థాపించిన గద్దర్ విగ్రహ ప్రాంగణంలో ధూంధాంగా జయంతి వేడుకలు జరిగాయి. ఈ కార్యక్రమంలో చుట్టుపక్కల గ్రామాల పెద్దలు గద్దర్ అన్న అభిమానులు మాజీ సర్పంచులు మాజీ కౌన్సిలర్లు. చైర్మన్లు.పెద్దలు పాల్గొని గద్దర్ విగ్రహం వద్ద శ్రద్ధాంజలి ఘటించి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంకు ముఖ్య అతిథిగా ఎంబీసీ చైర్మన్ జైపాల్ పాల్గొని శ్రద్ధాంజలి ఘటించారు. అస్క్ చైర్మన్ సత్తయ్య సంగారెడ్డి జిల్లా బీసీ ఐక్యవేదిక అధ్యక్షులు వడ్డే నరసింహులు, అనేకమంది పాల్గొనడం ప్రసంగించడం జరిగింది. బిసి ఐక్యవేదిక అధ్యక్షులు బేరి రామ్ చందర్ యాదవ్ పాల్గొని ఘనంగా శ్రద్ధాంజలి ఘటించి నివాళులు అర్పించారు. రామ్ చందర్ యాదవ్ మాట్లాడుతూ బీసీ ఎస్సీ ఎస్టీ బహుజనులందరికి రాజ్యాధికారమే ముఖ్యమని గద్దర్ చూపిన బాటలో పయనిస్తే రాజ్యాధికార సాధన ముఖ్య భూమిక కోసం అందరూ కలిసి రావాలని, శూద్రజాతి బహుజనులు అధికారం సాధించాలని అధికారమే మాస్టర్ కీ అని పేర్కొనడం జరిగిందన్నారు. విద్య వైద్యం ఉద్యోగం అన్నింటి కోసం సర్పంచ్ నుండి పార్లమెంట్ వరకు పోటీ చేసి గెలవాలని అధికారం సాధించాలని పిలుపునివ్వడం జరిగింది.

## లక్ష్మా రెడ్డి జన్మదిన వేడుకలను విజయవంతం చేయాలి

నవాబుపేటలో బీఆర్ఎస్ ముఖ్య నాయకుల సమావేశం



**నవాబుపేట. జనవరి 31 (అఖండ భూమి న్యూస్):** నవాబుపేట మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకుల సమావేశం శనివారం నిర్వహించారు. ఈ సమావేశానికి పార్టీ మండల అధ్యక్షులు మాడెమోని నర్సిములు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫిబ్రవరి 3న జడ్చెర్లలోని ప్రేమ్‌రంగా గార్డెన్‌లో నిర్వహించనున్న మాజీ మంత్రి వర్యులు డా. సి. లక్ష్మా రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించాలని కోరారు. అదే రోజు ఉదయం 9 గంటలకు నవాబుపేట పాత బస్టాండ్ అంబేద్కర్ చౌరస్తాలో జన్మదిన వేడుకలు నిర్వహించనున్నట్లు తెలిపారు. అనంతరం జడ్చెర్లలో జరిగే ప్రధాన కార్యక్రమానికి మండలంలోని ప్రతి గ్రామం నుంచి బీఆర్ఎస్ కార్యకర్తలు, లక్ష్మా రెడ్డి అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు. ప్రతి సంవత్సరం నవాబుపేట మండలం నుంచి డా. లక్ష్మా రెడ్డి జన్మదిన వేడుకల సందర్భంగా పెద్ద ఎత్తున రక్తదానం చేస్తున్నామని, ఈసారి కూడా అదే విధంగా విస్తృత స్థాయిలో రక్తదాన కార్యక్రమాలు నిర్వహించాలని కార్యకర్తలకు సూచించారు. ఈ సమావేశంలో పార్టీ ప్రధాన కార్యదర్శి కారణం ప్రతాప్, మాజీ ఎంపీపీ కర్రోళ్ల శ్రీనయ్య, ఎస్టీ సెల్ నాయకుడు విస్లావత్ చందర్ నాయక్, కో-ఆప్షన్ సభ్యుడు తహర్, నూతన సర్పంచులు రంజిత్, బాలయ్య, సేవ్య నాయక్, రాములు, పల్లెగడ్డ బాలు, యాదయ్య యాదవ్, కన్నయ్య, కూచూర్ రవి, మాజీ సర్పంచులు రఘు, అబ్దుల్లా, యాదయ్య, ముంత యాదయ్య, గోపాల్ గౌడ్, కృష్ణయ్య గౌడ్, నెత్తికొప్పుల నర్సిములు తదితరులు పాల్గొన్నారు. అలాగే పార్టీ నాయకులు వినోద్, రాజు నాయక్, మెండే అంజయ్య పలువురు కార్యకర్తలు సమావేశంలో పాల్గొన్నారు.

## తెలంగాణ ఉద్యమ దిక్సూచి గద్దర్ జయంతి వేడుకలు ఘనంగా



**మహబూబ్ నగర్. జనవరి 31 (అఖండ భూమి న్యూస్):** పాలమూరు జిల్లా కేంద్రంలోని గద్దర్ అన్న చౌరస్తా వద్ద ప్రజా యుద్ధ నౌకగా పేరుగాంచిన తెలంగాణ ఉద్యమ దిక్సూచి గద్దర్ అన్న 78వ జయంతి సందర్భంగా జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గద్దర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమ కారుల సంఘం జిల్లా అధ్యక్షుడు, తెలంగాణ రజక రిజర్వేషన్స్ సమితి మహబూబ్‌నగర్ జిల్లా అధ్యక్షుడు కే.శివన్న మాట్లాడుతూ.. గద్దర్ అన్న తెలంగాణ ఉద్యమానికి ఊపిరి పోసిన ప్రజా కవి అని, అణగారిన వర్గాల గొంతుకగా ఆయన చేసిన పోరాటం ఎప్పటికీ చిరస్మరణీయమని అన్నారు. గద్దర్ ఆశయాలను యువత ముందుకు తీసుకెళ్లాల్సిన బాధ్యత ప్రతి ఉద్యమకారుడిపై ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారులు జక్కా గోపాల్, పాలమూరు లేబర్ సంఘం కన్వీనర్ గోపాల్, మాజీ ఎంపిటిసి, ఉద్యమ నాయకుడు వన్నాడ అంజన్న, కవి గాయకులు విస్లావత్ రవి నాయక్, కాంగ్రెస్ నాయకులు మైత్రి యాదయ్య, రాచాల మురళి, బాల గోపి, జర్నలిస్ట్ చందు, కవి గాయకులు ఎర్ర నరసింహ, కొండన్న, కోస్గి కృష్ణ, మా ఉద్యమ సహచరుడు నిత్యానంద తదితరులు పాల్గొన్నారు. గద్దర్ రచించిన విప్లవ గీతాలను ఈ సందర్భంగా స్మరించుకుంటూ, ఆయన ఆశయాలను కొనసాగించాలని పాల్గొన్న నాయకులు పిలుపునిచ్చారు

## కాస్త సమయం ఇవ్వండి సార్ స్వయంగా మేమే తొలగించుకుంటాం... ఐలాపూర్ మాణిక్ యాదవ్: శాంతించిన జిహెచ్ఎంసి సిబ్బంది



**రంగారెడ్డి జనవరి 31 (అఖండ భూమి న్యూస్):** బీరంగూడ నుండి కిష్టారెడ్డిపేట్ వెళ్లే ప్రధాన రహదారిపై చిన్నపాటి షెడ్లు వేసుకుని జీవనం సాగిస్తున్న చిరు వ్యాపారులకు తెరాస నాయకులు ఐలాపూర్ మాణిక్ యాదవ్ అండగా నిలిచారు.?అసలేం జరిగిందంటే? రోడ్డు విస్తరణలో భాగంగా లేదా ఆక్రమణల తొలగింపులో భాగంగా శనివారం జిహెచ్ఎంసి అధికారులు అక్కడ ఉన్న చిన్న సన్న షెడ్లను తొలగించేందుకు సిద్ధమయ్యారు. తమ బతుకుదెరువు కోల్పోతామని ఆవేదనలో ఉన్న వ్యాపారుల విషయం తెలుసుకున్న మాణిక్ యాదవ్ వెంటనే అక్కడికి చేరుకున్నారు.సమన్వయంతో అధికారులతో మాట్లాడి, పేదలు తమ జీవనాధారం కోసం వీటిపైనే ఆధారపడి ఉన్నారని, వారికి కొంత సమయం ఇవ్వాలని కోరారు.?ట్రాఫిక్‌కు లేదా రోడ్డుకు అడ్డంగా ఉన్న భాగాలను స్వచ్ఛందంగా తొలగిస్తామని అధికారులకు నచ్చజెప్పారు.అధికారులతో సమన్వయం చేసి, ప్రస్తుతానికి ఆ షెడ్ల కూల్చివేతను ఆపించి వ్యాపారులకు ఊరటనిచ్చారు. "పేదవాడి కడుపు కొట్టవద్దని, వారికి ప్రత్యామ్నాయం చూపే వరకు సమయం ఇవ్వాలని అధికారులను కోరడం జరిగింది. బతుకుదెరువు కోసం పోరాడే సామాన్యులకు ఎప్పుడూ అండగా ఉంటాం.

**ఐలాపూర్ మాణిక్ యాదవ్ కృతజ్ఞతలు..**

సమయానికి స్పందించి తమ గూడు కూలిపోకుండా అడ్డుకున్నందుకు, తమ జీవనోపాధిని కాపాడినందుకు స్థానిక నాయకులు చిన్న వ్యాపారులు మాణిక్ యాదవ్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఆయన చేసిన ఈ పని పట్ల స్థానికంగా హర్షం వ్యక్తమవుతోంది.

## ప్రజల సమస్యల పరిష్కారానికే తొలి ప్రాధాన్యం : జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా



**వికారాబాద్. జనవరి 31 (అఖండ భూమి న్యూస్):** జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా, ఐపీఎస్ ఫిర్యాదుదారులతో ముఖాముఖి సమావేశం నిర్వహించారు. జిల్లా నలుమూలల నుంచి వచ్చిన బాధితుల సమస్యలను ఆమె ఓపికగా విన్నారు. జనవరి నెలలో ఇప్పటివరకు మొత్తం 52 ఫిర్యాదులు అందినట్లు ఎస్పీ తెలిపారు. బాధితులు సమర్పించిన అర్జీలను క్షుణ్ణంగా పరిశీలించి, ప్రతి ఫిర్యాదుకు త్వరితగతిన న్యాయం అందించడమే పోలీస్ శాఖ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. వివిధ అంశాలపై వచ్చిన ఫిర్యాదులను సంబంధిత పోలీస్ స్టేషన్ అధికారులకు బదిలీ చేస్తూ, నిర్దేశిత గడువులోగా విచారణ పూర్తి చేసి నివేదికలు సమర్పించాలి అని ఆదేశించారు. ఫిర్యాదుల పరిష్కారంలో ఎలాంటి నిర్లక్ష్యం లేదా జాప్యం ఉండరాదని స్పష్టమైన సూచనలు చేశారు. ప్రజల సౌకర్యార్థం జిల్లా పోలీస్ కార్యాలయంలో ప్రతి మంగళవారం, గురువారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమం ద్వారా క్లిష్టమైన ఫిర్యాదులను నేరుగా తన దృష్టికి తీసుకురావచ్చని ఎస్పీ తెలిపారు. ప్రజల కోసం జిల్లా పోలీస్ అధికారులు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటారని భరోసా ఇచ్చారు. అనంతరం పోలీస్ అధికారులతో సమావేశమై, క్షేత్రస్థాయిలో పనిచేసే అధికారులు ప్రజలకు సులభంగా అందుబాటులో ఉండాలని, కార్యాలయానికి వచ్చే ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని ఆదేశించారు. ప్రతి ఫిర్యాదుపై తక్షణ స్పందనతో విచారణ చేపట్టాలని, ముఖ్యంగా మహిళలు, వృద్ధులు, బలహీన వర్గాల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. ప్రజలకు పోలీసు వ్యవస్థపై నమ్మకం పెరిగేలా పారదర్శకంగా, బాధ్యతాయుతంగా సేవలు అందించాలని, శాంతిభద్రతల పరిరక్షణలో ప్రజల భాగస్వామ్యం కీలకమని జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా పేర్కొన్నారు

## 9 వ వర్డ్ కాంగ్రెస్ పార్టీ డివిజన్ కార్పొరేటర్ మల్లీశ్వరి వరుణ్ గౌడ్

మహబూబ్నగర్ మున్సిపాలిటీ 9వ డివిజన్ కార్పొరేట్ అభ్యర్థి మల్లేశ్వరివరుణ్ గౌడ్

ఒక్కసారి అవకాశం ఇవ్వండి అభివృద్ధి చేసి చూపిస్తాశీ



**మహబూబ్ నగర్ ఉమ్మడి జిల్లా జనవరి 31 (అఖండ భూమి న్యూస్):** కాంగ్రెస్ పార్టీ తరపున పట్టణంలో 9వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థిగా సీనియర్ కాంగ్రెస్ నాయకురాలు బి మల్లేశ్వరి శనివారం ప్రచారం జోరుగా నడిచింది మహబూబ్నగర్ మున్సిపల్ కార్పొరేషన్ అభివృద్ధి ప్రజాపాలనలో అన్ని వర్గాలలో సంక్షమానికి కృషి చేస్తున్నట్టు తెలిపారు ఈ ఒక్కసారి మాకు అవకాశం ఇవ్వండి క్రిస్టియన్ పల్లి డబల్ బెడ్ బంజారా కాలనీ రూపురేఖలు మారుస్తానని బి మల్లేశ్వరి అన్నారు ప్రధాన రహదారులు మీదుగా పెద్ద ఎత్తున ర్యాలీ జరగడం పట్టణవాసులను అకౌంటుకుంది కాంగ్రెస్ యువ నేత పార్టీలో ప్రస్తుతం చురుకైన పాత్ర నిర్వహిస్తున్న బి మల్లేశ్వరి వెంట పెద్ద ఎత్తున యువత మహిళలు తరలి రావడం విశేషం భారీ ఎత్తున జనంతో ఎన్నికల ప్రచారం జరిగింది భారీ ఎత్తున కాంగ్రెస్ గెలుపు ఖాయం (చేయి) గుర్తుకే ఓటు వేసి గెలిపించగలరని మహబూబ్నగర్ మున్సిపాలిటీ ఎన్నికల్లో అన్ని వార్డులలోనూ కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధిస్తుందని యువ నాయకురాలు బి మల్లీశ్వరి అనంతరం మీడియాతో మాట్లాడుతూ తనకు సహకారంగా గెలిపించేందుకు ముందుకు వచ్చిన యువకులను మహిళలను ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు అధికార పార్టీకి ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు చేసి మున్సిపాలిటీ ప్రతి వార్డును అభివృద్ధి చేస్తూ ముందుకు సాగుతానని కాంగ్రెస్ పార్టీ ఎన్నికలు ఘనవిజయం సాధించడం ఖాయమని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్న ఇక్కడ కూడా చైర్మన్ స్థానం కాంగ్రెస్దే పాటికే కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందని ఆయన అన్నారు

అఖండ భూమి

ఆదివారం 01-02-2026

# సిజెఐ రాజ్యాంగ హక్కులను పరిరక్షించాలి

గృహ కార్మికుల కేసులో న్యాయస్థానా వ్యాఖ్యలు కనీస వేతనాల హక్కుపై దాడి....

ఐఎఫ్టియు రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ ఆరోపణ...



**ఆలేరు జనవరి 31. (అఖండభూమి న్యూస్):** భారతం ప్రధాన న్యాయమూర్తి (సిజెఐ) భారతదేశంలో కార్పొరేట్ అనుకూల, కార్మిక వ్యతిరేక ప్రభుత్వాలు, మూలధన వర్గాలు చేస్తున్న ఆధార రహిత వాదనలను పునరావృతం చేయడంపై ఐఎఫ్టియు తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం శ్రీనివాస్ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. శనివారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలోని రైల్వే గేట్ సమీపంలో ఐఎఫ్టియు కార్యాలయంలో నిర్వహించిన ఐఎఫ్టియు జిల్లా కమిటీ సమావేశానికి పద్మ సుదర్శన్ అధ్యక్షత వహించగా ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ పరిశ్రమల అభివృద్ధికి, మందగమనానికి కార్మిక సంఘాలే కారణమన్న ప్రచారాన్ని సిజెఐ స్వయంగా ప్రస్తావించడం తీవ్రమైన విషయంగా ఐఎఫ్టియు భావిస్తుందని చెప్పారు. నిరుద్యోగాన్ని కారణంగా చూపుతూ కనీస వేతనాలను అవసరం లేనివిధంగా పరిగణించడం మరింత ఆందోళనకరమైన విషయంగా ఆయన అభివర్ణించారు. కార్మిక సంఘాల ఆధ్వర్యంలో భారత కార్మిక వర్గాలు సాగించిన పోరాటల వల్లనే రాజ్యాంగంలో పొందుపరిచిన మౌలిక హక్కులలో ఒకటైన సంఘటితమయ్యే హక్కు వంటి హక్కులు సాధ్యమయ్యాయని ఈ సందర్భంగా గుర్తు చేశారు. రాజ్యాంగాన్ని రక్షించి, అమలు చేయాల్సిన బాధ్యత సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి, సుప్రీంకోర్టుకు ఉందని స్పష్టం చేశారు. కార్మిక ఉద్యమాలు, పోరాటాల వత్తిడితోనే చట్టబద్ధమైన వేతనాలు, సంక్షేమ హక్కులు సాధించుకున్నామని చెప్పారు. నేడు కార్పొరేట్ వర్గాలు, పెట్టుబడుదారులు ఈ చట్టాలన్నింటినీ నిర్లక్ష్యం చేస్తూ, ఉల్లంఘిస్తున్నాయని ఆరోపించారు. భద్రత నిబంధనలను ఒక విదేశీ బహుళ జాతి సంస్థ ఉల్లంఘించిన ఫలితంగా, ఫ్యాక్టరీ ఇన్స్పెక్టర్ నివేదికను ఉద్దేశపూర్వకంగా పెట్టడం వల్లనే భోపాల్ లో ప్రపంచంలోనే అతిపెద్ద పారిశ్రామిక విపత్తు చోటు చేసుకుందని ఈ సందర్భంగా గుర్తు చేశారు. విపత్తులు ప్రతిరోజు జరుగుతున్నాయనేది వాస్తవం అని, అందులో వందలాది, వేలాది కార్మికుల ప్రాణాలు కోల్పోతున్న విషయాన్ని ఈ సందర్భంగా ప్రస్తావించారు. కేంద్ర ప్రభుత్వం 4 కార్మిక చట్టాల (నూతన లేబర్ కోడ్లు) ద్వారా కష్టపడి సాధించుకున్న హక్కులపై దాడి చేస్తుందని ఈ సందర్భంగా ఆయన కేంద్ర ప్రభుత్వ వైఖరిపై మండిపడ్డారు. భారత దేశ పాలన మొత్తం కార్పొరేట్, మూలధన వర్గాల వైపే నిలిచిందని స్పష్టం చేశారు. ఇలాంటి పరిస్థితులలో సుప్రీంకోర్టు అదే వైఖరిని తీసుకుంటే అదే అత్యంత విచారకరమని అన్నారు. ఈ విషయంలో తన స్థితిని పున:పరిశీలించి, వ్యాఖ్యలను ఉపసంహరించుకోవాలని కోరారు. ఫిబ్రవరి 12న దేశవ్యాప్తంగా కార్మిక వర్గం నిర్వహించే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్టియు రాష్ట్ర ఉపాధ్యక్షులు రాచకొండ జనార్ధన్, జిల్లా ప్రధాన కార్యదర్శి గడ్డం నాగరాజు, నాయకులు కళ్లెపు చంద్రయ్య, ఎలగందుల సిద్దులు, ఉరాడి రామచంద్, బుషె శ్రీశైలం, కుర్రి మార్కండేయ, తదితరులు పాల్గొన్నారు....

## సీ ఆర్ ఫౌండేషన్ ను సందర్శించిన ఆశ్రమ వాసులు



**రంగారెడ్డి జనవరి 31 (అఖండ భూమి న్యూస్):** సిపిఐ తెలంగాణ శాసనమండలి సభ్యులు నెల్లికంటి సత్యం శనివారం కుటుంబ సభ్యులతో సిఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నడుస్తున్న వృద్ధాశ్రమాన్ని సందర్శించి పెద్దలను పరామర్శించారు. ఫౌండేషన్ ట్రెజరర్, వృద్ధాశ్రమం డైరెక్టర్ వి. చెన్నకేశవరావు వారికి స్వాగతం పలికి వృద్ధాశ్రమంలోని సదుపాయాలు చూపించారు.ఆశ్రమంలో నివసిస్తున్న సిపిఐ సీనియర్ నాయకులు ఐవిస్ రాజు, ఝాన్సీ దంపతులు చెన్నమనేని వెంకటేశ్వరరావు, ఐదుకల్లు అరుణ కుమారి, ఎర్నేని సత్యం,స్వాతంత్ర్య సమరయోధుడు రామిరెడ్డి, తమ్మారెడ్డి తాన్య కుమారి, టి. రాజేందర్ రావు, తదితర ఆశ్రమ వాసులను నెల్లికంటి సత్యం సతీమణి. అన్నపూర్ణ, కుమార్తె చైతన్యలతో కలిసి పరామర్శించారు. అనంతరం సి ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నడుస్తున్న నీలం రాజశేఖర్ రెడ్డి రీసెర్చ్ సెంటర్, సురవరం సుధాకర్ రెడ్డి లైబ్రరీ.చిల్డ్రన్స్ లైబ్రరీ, సి ఆర్ పాలిక్లినిక్. డయాగ్నోస్టిక్ కేంద్రాలను, మహిళ సంక్షేమ కేంద్రాన్ని సందర్శించారు. సంక్షేమ కేంద్రం కమిటీ సభ్యులు లలిత నిర్వహిస్తున్న కోర్సులను వివరించారు.

## మునిసిపల్ ఎన్నికలు నిష్పక్షపాతంగా నిర్వహించాలి

పోలీస్ అధికారులకు జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా ఆదేశం




**వికారాబాద్, జనవరి 31 (అఖండ భూమి న్యూస్):** జిల్లాలో జరగనున్న మునిసిపల్ ఎన్నికలను నిష్పక్షపాతంగా, పారదర్శకంగా, శాంతియుత వాతావరణంలో నిర్వహించేందుకు పోలీసు యంత్రాంగం పూర్తి స్థాయిలో సన్నద్ధంగా ఉండాలని జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా, ఐపీఎస్ ఆదేశించారు. శుక్రవారం జిల్లా పోలీస్ కార్యాలయం నుంచి పోలీస్ అధికారులతో ఆన్లైన్ విధానంలో నిర్వహించిన ప్రత్యేక ఓరియంటేషన్ సమావేశంలో ఆమె మాట్లాడారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, ఎన్నికల ప్రవర్తనా నియమావళి (మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్)ను తు.చ. తప్పకుండా అమలు చేయాలని స్పష్టం చేశారు. ప్రతి పోలింగ్ బూత్ పరిధిలో అత్యంత సున్నితమైన, సున్నిత ప్రాంతాలను ముందుగానే గుర్తించి, అక్కడ అదనపు బలగాలను మోహరించేందుకు స్పష్టమైన ప్రణాళికలు సిద్ధం చేయాలని సూచించారు. గత ఎన్నికల అనుభవాలు, భౌగోళిక పరిస్థితులు, ఓటర్ల వివరాలను పరిగణనలోకి తీసుకుని ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఎన్నికల సమయంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించే నేరచరిత్ర కలిగిన వ్యక్తులు, రౌడీషీటర్లు, అనుమానితులపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అవసరమైన చోట బైండోవర్ చర్యలు వెంటనే చేపట్టాలని తెలిపారు. అక్రమ మద్యం రవాణా, నగదు పంపిణీ, ఉచితాల పంపిణీ వంటి అక్రమ కార్యకలాపాలను కట్టడి చేయాలని స్పష్టం చేశారు. లైసెన్స్ ఆయుధాలను తప్పనిసరిగా డిపాజిట్ చేయించడంతో పాటు అక్రమ ఆయుధాల విక్రయాలు, వినియోగంపై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ప్రజలు భయాందోళనలకు గురికాకుండా స్వేచ్ఛగా ఓటు హక్కును వినియోగించుకునేలా పోలీస్ ఫ్లాగ్ మార్చ్‌లు నిర్వహించి భరోసా కల్పించాలని చెప్పారు. అధికారులు, సిబ్బంది అందరూ సమన్వయంతో పనిచేసి ఎన్నికలను విజయవంతం చేయాలని జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా పేర్కొన్నారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు ఎస్పీ బి. రాములు నాయక్, డీఎస్పీలు, సీఐలు, ఆర్ఐలు, ఎస్ఐలు, ఆర్ఎస్ఐలు తదితరులు పాల్గొన్నారు.

# దత్తక్రియయోగతో సంపూర్ణ ఆరోగ్యం

జయలక్ష్మి పురం, అమ్మ పత్తిలో ముగిసిన దత్తక్రియ యోగా తరగతులు...

దత్త క్రియ యోగ సర్టిఫికెట్ల ప్రధానం....

నేడు బొమ్మపర్తి లో జయలక్ష్మి మాత ఆరాధనోద్యమం....

దత్త పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ గణపతి సచ్చిదానంద స్వామీజీ....



**ఆలేరు జనవరి 31.(అఖండభూమి న్యూస్):** ఆధునిక ప్రపంచంలో ప్రజలందరూ క్షేమంగా, ఆరోగ్యంగా ఉండాలంటే దత్తాత్రేయ యోగ చేయడం ద్వారానే సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటారని దత్త పీఠాధిపతి శ్రీ శ్రీ గణపతి సచ్చిదానంద స్వామి అన్నారు. ప్రతి మనిషి, ప్రతిరోజు, ప్రతినిత్యం యోగా సాధన ద్వారా మంచి జరుగుతుందని చెప్పారు. ప్రతి ఒక్కరూ యోగా ద్వారా ఆరోగ్యంగా ఉంటారని, జరగాలన్న లక్ష్యంతో దత్తపీఠం ఆధ్వర్యంలో జయలక్ష్మి పురంలో దత్తక్రియ యోగా తరగతులను మూడు రోజులు పాటు నిర్వహించి, ముగింపు సందర్భంగా పాల్గొన్న ప్రతి ఒక్కరికి ధ్రువీకరణ పత్రాలను అందజేశారు. అనంతరం స్వామీజీ దత్తాత్రేయ యోగా తరగతులలో పాల్గొన్న ప్రతి ఒక్కరిని ఆశీర్వదించి, ప్రసాదాన్ని అందజేశారు. తన మాతృమూర్తి జయలక్ష్మి మాత ఆరాధన ఉత్సవాలను నేడు బొమ్మపరిధిలో జయలక్ష్మి పురం లో నిర్వహించడం జరుగుతుందని, కార్యక్రమానికి హాజరయ్యే వారందరికీ అన్నప్రసాద వితరణ కార్యక్రమం, వస్త్ర దానం జయలక్ష్మి మాత పేరు మీద గతంలో నిర్వహిస్తున్న విధంగానే ఈ సంవత్సరం కూడా నిర్వహించడం జరుగుతుందని వివరించారు. శ్రీశ్రీశ్రీ గణపతి సచ్చిదానంద స్వామిజీ అన్నారు. తల్లికి మించిన దైవం లేదని చెప్పారు. అమ్మ దీవెనలతోనే నేను ఈ స్థాయికి వచ్చానని తెలిపారు. అమ్మ శివ భక్తురాలని గుర్తుకు చేశారు. అమ్మ ఇచ్చిన శక్తితోనే నేను గణపతి సచ్చిదానంద స్వాజీగా అవతరించిన విషయం అందరికీ తెలేసిన విషయమే అని అన్నారు. అమ్మను నిత్యం ఆరాధించడం ద్వారా ప్రతి ఒక్క మనిషిలో మానవత్వం, సేవా గుణం అలవర్చుకోవాలని సూచించారు. ఆ లక్ష్యం కోసం దత్త పీఠం నిరంతరం కృషి చేస్తుందని అన్నారు. నేడు ఉదయం జయలక్ష్మి మాత ఆరాధన ఉత్సవాలు, సాయంత్రం రథయాత్ర, జయలక్ష్మి మాత హిపోత్సవం కార్యక్రమం మొదటిసారిగా బొమ్మ పరిధిలో ప్రారంభిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రత్యక్ష దైవం శిరిడి సాయి సినిమాలో షిరిడి సాయిబాబా పాత్రదారి మచ్చ రామలింగేశ్వర్ రెడ్డి స్వామీజీ ఆశీస్సులు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో దత్త పీఠం మైసూర్ ప్రతినిధి శ్రీనాథ్, అనంతపురం దత్త మందిరం ట్రస్ట్ సభ్యులు కాశీ నారాయణ శర్మ, నాయుడు, తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు....

# సిట్ విచారణకు హాజరుపై కెసిఆర్ సంచలన నిర్ణయం, కీలక పిలుపు..!!

ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకమేనా...!



**రంగారెడ్డి జనవరి 31 అఖండ భూమి న్యూస్ ప్రతినిధి:** మాజీ సీఎం కేసీఆర్ సిట్ విచారణకు హాజరు పై సంచలన నిర్ణయం తీసుకున్నారు. ఫోన్ ట్యాపింగ్ విషయంలో సిట్ రెండో సారి కేసీఆర్ కు నోటీసులు జారీ చేసింది. రేపు ఫిబ్రవరి 1న విచారణకు రావాలని సూచించింది. ఇందుకు సమయం.. ముహూర్తం ఖరారు చేసింది. ఇదే సమయంలో కేసీఆర్ కు నోటీసుల వేళ రాష్ట్ర వ్యాప్తంగా నిరసనలకు బీఆర్ఎస్ పిలుపు ఇచ్చింది. న్యాయ నిపుణులతో చర్చల తరువాత కేసీఆర్ నోటీసులు. విచారణ వేళ ఏ విధంగా వ్యవహరించాలో నిర్ణయం తీసుకున్నారు.మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ చీఫ్ కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు సిట్ విచారణకు హాజరు కావాలని నిర్ణయించుకున్నట్లు సమాచారం. సిట్ నోటీసుల వేళ కేసీఆర్ హాజరు పైన ఉత్కంఠ కొనసాగుతోంది. ఈ సమయంలో వరుసగా పార్టీ నేతలు.. న్యాయవాదులతో కేసీఆర్ కీలక చర్చలు చేసారు. అటు కేసీఆర్ కు నోటీసులు జారీ చేయటం పైన బీఆర్ఎస్ కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్ర వ్యాప్తంగా రేపు ఆదివారం నిరసనలకు పిలుపు ఇచ్చింది. నల్లబ్యాడ్జీలు ధరించి మండల స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు నిరసనల్లో పాల్గొనాలని నిర్దేశించింది. ఇటు కేసీఆర్ విచారణకు హాజరు కానుండటం.. ఇటు నిరసనలకు పిలుపు ఇవ్వటంతో రాజకీయంగా ఉత్కంఠ కొనసాగు తోంది. ఇక, ప్రస్తుతం ఎర్రవల్లిలోని తన ఫాంహౌస్‌లో ఉంటున్న కేసీఆర్.. రేపు ఆదివారం ఉదయమే హైదరాబాద్‌లోని బంజారాహిల్స్ నందినగర్‌లోని తన నివాసానికి చేరుకోనున్నారు.

**నిరసనలకు బీఆర్ఎస్ పిలుపు....**

కేసీఆర్ పార్టీ ముఖ్య నేతలతో సమావేశం అయ్యారు. న్యాయవాదులతో చర్చించారు. నిబంధనల ప్రకారం 65 ఏళ్ల దాటిన వారిని.. ఇంటి వద్దే విచారించాలన్న నిబంధనను దృష్టిలో ఉంచుకుని.. కేసీఆర్ తన ఇంట్లోనే అధికారులకు అందుబాటులో ఉండనున్నారు. మాజీ మంత్రులు కేటీఆర్, హరీశ్‌రావు, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నేతలతో కలిసి రాజకీయంగా ఎలా ముందుకు వెళ్లాలనే అంశంపై చర్చించనున్నట్లు సమాచారం. న్యాయవాదుల బృందంతో సమావేశమై, అధికారుల ప్రశ్నలకు ఎలా సమాధానం ఇవ్వాలి, చట్టపరంగా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై చర్చించిన తర్వాత.. మధ్యాహ్నం 3 గంటలకు అధికారులకు అందుబాటులోకి రానున్నారు. దీంతో, కేసీఆర్ స్వయంగా విచారణకు సహకరించడం ద్వారా ప్రభుత్వానికి, పోలీసులకు ధీటైన సమాధానం ఇవ్వాలని భావిస్తున్నట్లు తెలుస్తోంది.

# విద్యార్థులకు కంటి పరీక్షలు



**రాజపేట జనవరి 31. (అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా రాజపేట మండలంలోని నేమిల గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం నాడు రాష్ట్రీయ బాలా సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులకు కంటి పరీక్షలను నిర్వహించారు. విద్యార్థుల కంటి ఆరోగ్యాన్ని పరిరక్షించాలని సదుద్దేశంతో ప్రభుత్వ పాఠశాలలో ఉచిత కంటి ఆరోగ్య శిబిరం ఏర్పాటు చేసి, కంటి చూపు లోకాలు ఉన్న విద్యార్థులను గుర్తించి, తగు సూచనలు ఇచ్చారు. అనంతరం ఉచితంగా కంటి అద్దాలను పంపించేశారు. ఈ సందర్భంగా కంటివైద్యులు పిఎంఓఓ గాయత్రి, డాక్టర్ ప్రశాంత్, అనితలు మాట్లాడుతూ విద్యార్థులు ఎక్కువ సేపు మొబైల్, టీవీ చూస్తే కలిగే కంటి సమస్యలపై అవగాహన కల్పించారు. చదివే సమయంలో సరైన వెలుతురు దూరం పాటించాలని సూచించారు. కంటి చూపుకు విటమిన్ ఏ పోషక విలువలు కలిగిన అవసరాన్ని తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు శ్రీనివాస్, శ్రీనివాస్ రెడ్డి, మహిపాల్ రెడ్డి, మధుసూదన్, వీరస్వామి, ఆశా కార్యకర్త కవిత, తదితరులు పాల్గొన్నారు.....

## కాలనీ ముఖద్వారం ప్రారంభించిన గూడెం



**రంగారెడ్డి జనవరి 31 (అఖండ భూమి న్యూస్):** పటాన్చెరు నియోజకవర్గం బీరంగూడ డివిజన్ పరిధిలోని శ్రీ కృష్ణా నగర్ కాలనీలో నూతనంగా నిర్మించిన కాలనీ ముఖద్వారాన్ని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డితో కలిసి అమీన్పూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి ప్రారంభించారు.హాజరైన మాజీ ఎంపీపీ దేవానందం, మాజీ జెడ్పిటిసి సుధాకర్ రెడ్డి,మాజీ వైస్ చైర్మన్ నందారం నరసింహా గౌడ్, మాజీ ప్రజా ప్రతినిధులు సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

## కాంగ్రెస్ నుండి బిఆర్ఎస్ లో చేరిన విజయలక్ష్మి



**ఆలేరు జనవరి 31. (అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మున్సిపల్ కేంద్రానికి చెందిన జిల్లా మహిళా కాంగ్రెస్ యాట విజయలక్ష్మి శనివారం నాడు ఆలేరు మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి సమక్షంలో గులాబీ గూటికి చేరారు. ఈ సందర్భంగా ఆమె పార్టీ కండువాలు మెడలో కప్పి, పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల ఇంచార్జి పసుల ప్రభాకర్ రెడ్డి, మేకల శ్రీనివాసులు, మాజీ మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్య, మాజీ ఎంపీపీ కసగళ్ళ అనసూర్య, పట్టణ అధ్యక్షులు పుట్ట మల్లేష్ గౌడ్, నాయకులు కొలుపుల హరినాథ్, మాదాని ఫిలిప్స్, ఆడెపు బాలస్వామి, మొరిగాడి వెంకటేష్, గ్యాదపాక నాగరాజు, కుండే సంపత్ కుమార్, బింగి లత రవి, యాట శివ, మొర్తాల సునీత రమణారెడ్డి, మొరిగాడి మాధవి, మోతే కనకమ్మ వెంకటేష్, చింతకింది రేణుక, రాయపురం శ్రీనివాస్, చక్కెళ్ల రవీందర్, ఐలి కృష్ణ, తదితరులు పాల్గొన్నారు...

## నిలువెత్తు బంగారాన్ని సమర్పించుకున్న ఎమ్మెల్యే పైడి

-కుటుంబ సమేతంగా వెళ్లి సమ్మక్క సారలమ్మలకు..



**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి మనోహర్ జనవరి 31 (అఖండ భూమి న్యూస్):** ఆర్మూర్, గిరిజన వన దేవతలు సమ్మక్క సారాలమ్మలకు ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి కుటుంబ సమేతంగా వెళ్లి సమ్మక్క సారక్కలకు దర్శించుకుని నిలువెత్తు బంగారాన్ని సమర్పించుకొని మొక్కులు తీర్చుకున్నారు. రాష్ట్రంలోనే అతి పెద్ద గిరిజన వన మహోత్సవ జాతర ను దర్శించుకొని మొక్కలు తీర్చుకోవడం జరిగిందని, ప్రతి ఒక్క పండగ ప్రకృతితో ముడిపడి ఉందని, సమ్మక్క సారలమ్మలను దర్శించుకుని మొక్కులు తీర్చుకోవడం సంతోషంగా ఉందన్నారు. ఎమ్మెల్యే వెంట సతీమణి రేవతి రెడ్డి, ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్ సుచరిత రెడ్డి, సంతోష్ రెడ్డిలతో పాటు సహాయక సిబ్బంది దేవా గౌడ్, సంతోష్ ఉన్నారు.

## గండీడ్‌లో గద్దర్ జయంతి వేడుకలు ఘనం



**గండీడ్. జనవరి 31 (అఖండ భూమి న్యూస్):** మహబూబ్‌నగర్ జిల్లా గండీడ్ మండల కేంద్రంలో ప్రముఖ ప్రజా యోధుడు, విప్లవ గాయకుడు గద్దర్ అన్నగారి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గద్దర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి ఆయన చేసిన సేవలను స్మరించుకున్నారు. కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు మాట్లాడుతూ... ప్రజల పక్షాన నిలబడి తన గేయాలు, రచనల ద్వారా అణగారిన వర్గాల గొంతుకగా గద్దర్ నిలిచారని పేర్కొన్నారు. సామాజిక న్యాయం, సమానత్వం కోసం ఆయన చేసిన పోరాటం చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుందని తెలిపారు. యువత గద్దర్ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని సమాజ మార్పు దిశగా ముందుకు సాగాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ర్యాగారి భగవంతు రెడ్డి, మండల ఎస్సీ సెల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ఎంపీటీసీ ఎం. ఆశన్న, ఉమ్మడి గండీడ్ మండల సొసైటీ చైర్మన్ గీరమోని లక్ష్మీనారాయణ, కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ర్యాగారి శ్రీనివాస్ రెడ్డి, రంగారెడ్డిపల్లి మాజీ ఎంపీటీసీ కుందేటి కిష్టయ్య ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. అలాగే ఉపాధ్యాయులు సల్కర్‌పేట్ రమేష్, ఉమ్మడి పాలమూరు జిల్లా అంబేద్కర్ సంఘం అధ్యక్షులు పగిడ్యాల్ బోరు కృష్ణయ్య, మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు కామి వెంకట్ రాములు, మండల అంబేద్కర్ సంఘం అధ్యక్షులు హాస్నాబాద్ వెంకటయ్య, ఎమ్మార్పీఎస్ మండల అధికార ప్రతినిధి రంగారెడ్డిపల్లి జె. వివేకానంద్ కార్యక్రమంలో పాల్గొని గద్దర్ ఆశయాలపై ప్రసంగించారు. ఇంకా పగిడ్యాల్ చెంచు ఆంజిలయ్య , గండీడ్ గ్రామ వార్డు నంబర్ సభ్యుడు హస్నాబాద్ చంద్రయ్య, వేపూరి నర్సింలు, బాట్రీ, సల్కర్‌పేట్ చిన్నయ్య, మహిపాల్, కొప్పుల మాసయ్య, అడివయ్య, చెన్నప్ప తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొని గద్దర్‌కు ఘన నివాళులు అర్పించారు.

## గోదావరి హారతి నిర్వాహకులకు దిశా నిర్దేశం చేస్తున్న

జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్



**భద్రాచలం, జనవరి 31 (అఖండ భూమి న్యూస్):** మాఘ పౌర్ణమి (వ్యాస పౌర్ణమి) ఆదివారం ఫిబ్రవరి 01వ తేదీన భద్రాద్రి దివ్య క్షేత్రం గోదావరి స్నాన ఘట్టాల వద్ద నిర్వహిస్తున్న గోదావరి హారతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. శనివారం గోదావరి కరకట్టల దగ్గర నదీ హారతి నిర్వాహకులతో ఆయన ప్రత్యేక సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ముక్కోటి ఏకాదశి పూర్తి అయిపోయిన తర్వాత ప్రతి ఆదివారం గోదావరి ఘాట్ లో అర్చక స్వాములు మరియు భక్తుల సమక్షంలో నదిహారతి కార్యక్రమం నిర్వహిస్తున్నందున భక్తుల నుంచి మరియు ప్రజలనుంచి మంచి స్పందన వచ్చిందని అన్నారు. మాఘ పౌర్ణమి ఆదివారం నిర్వహించే గోదావరి హారతి కార్యక్రమాన్ని సాయంత్రం ఐదు గంటల నుండి 5:30 వరకు చిన్నారులతో మంచి భజన కార్యక్రమము మరియు భక్తి గీతాలతో భక్తులకు అలరించే విధంగా ఏర్పాట్లు చేస్తున్నామని, అనంతరం అర్చక స్వాములు గోదావరి నది హారతి ఘనంగా నిర్వహించడం జరుగుతుందని, కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. ఈ సమావేశంలో పంచాయతీ సర్పంచ్ పూనెం కృష్ణ,గ్రామ పంచాయితీ ఈవో శ్రీనివాసరావు, దేవస్థానం ఈఈ రవీందర్, పురోహితులు రామావఝుల రవికుమార్,పవన్ కుమార్ శర్మ, అశోక్ కుమార్ శర్మ,సరస్వతి శిశు మందిర్ ఉపాధ్యాయులు,భద్రాద్రి క్లాత్ మరియు రెడీమేడ్ అసోసియేషన్ సభ్యులు,భద్రాద్రి కా మహారాజ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## హోప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 169వ శనివారం అన్నదానం






**రంగారెడ్డి జనవరి 31 అఖండ భూమి న్యూస్ ప్రతినిధి:** హోప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 169వ శనివారం అన్నదాన కార్యక్రమంలో భాగంగా గంగారంలోని హోప్ కార్యాలయం వద్ద ఘనంగా నిర్వహించారు. ఈ అన్నదాన కార్యక్రమంలో హోప్ సభ్యులతో పాటు చైర్మన్ కొండ విజయ్కుమార్, కొండా ప్రియాంక పాల్గొని ప్రజలకు అన్న ప్రసాదాలు వడ్డించారు. ఈ వారం అన్నదాన కార్యక్రమానికి సుమారు 2.900 మంది పాల్గొని అన్న ప్రసాదాలు స్వీకరించారు. హోప్ చైర్మన్ విజయ్కుమార్ అభిమానూలు అన్నదాన కార్యక్రమంలొ పాల్గొన్నారు. హోప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రతి శనివారం చేపడుతున్న అన్నదానం కార్యక్రమం పట్ల స్థానికులు సంతోషం వ్యక్తం చేశారు. నిత్యం పనులు చేసుకుంటూ జీవనం గడిపే తమకు ప్రతి వారం ఉచిత భోజనం అందజేయడం పట్ల హోప్ ఫౌండేషన్ చైర్మెన్ కొండ విజయ్ కుమార్ కు ప్రత్యేక దన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో హోప్ సభ్యులు అపర్ణ తదితరులు పాల్గొన్నారు.

## కళను ఆయుధంగా మలచి చైతన్యం నింపిన ప్రజా యుద్ధనౌక గద్దర్.



**కాగజ్ నగర్ జనవరి 31 (అఖండ భూమి న్యూస్):** కొమురంభీం జిల్లా, కాగజ్ నగర్ లోని స్థానిక బాలభారతి ఉన్నత పాఠశాలలో ప్రజాకవి, ప్రజ ా యుద్ధ నౌక, విప్లవ గాయకుడు, ప్రజాసంఘర్షణల స్వరం గద్దర్ జయంతి సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్‌సిఎస్‌టిటిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మేడి చరణ్‌దాస్, మోక్షిత డ్యాన్స్ అకాడమీ సేవా సమితి వ్యవస్థాపకులు డోంగ్రి సంతోష్, ఉద్యమ నిరుద్యోగ కళాకారుల జిల్లా అధ్యక్షులు మేడి కార్తిక్ మాట్లాడుతూ కళను ఆయుధంగా మలచి చైతన్యం నింపిన ప్రజా యుద్ధనౌక గద్దర్ అని, గద్దర్ తన పాటలు, నాటకాలు, మాటల ద్వారా అణగారిన వర్గాల ఆశలు, ఆకాంక్షలు, బాధలను సమాజానికి వినిపించిన మహనీయులని, ప్రజల హక్కుల కోసం, సామాజిక న్యాయం కోసం ఆయన చేసిన పోరాటం తరతరాలకు ప్రేరణగా నిలుస్తోందని, గద్దర్ ఆశయాలను ఆచరణలో పెట్టుకోవాలని అందరినీ కోరుతున్నామని, గద్దర్ విప్లవ స్ఫూర్తి ఎప్పటికీ జీవిస్తుందని, ఆయన స్మృతి ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టిఎస్‌యూటిఎఫ్ జిల్లా కార్యదర్శి యం రాజకమలాకర్‌రెడ్డి, ఐద్వా జిల్లా అధ్యక్షురాలు మాచర్ల వినోద, మోక్షిత, సానియా, శివాణి, లితిక, భవాని తదితరులు పాల్గొన్నారు.

## బంగారు గొలుసు అప్పగింత....




**సైబరాబాద్ జనవరి 31 అఖండ భూమి న్యూస్ ప్రతినిధి:** ఓ మహిళ పోగొట్టుకున్న మూడు తులాల బంగారు గొలుసు ఆచూకీని బాలానగర్ పోలీసులు గుర్తించి శనివారం తిరిగి ఆమెకు అప్పగించారు. బాలానగర్ ఎస్‌హెచ్ఓ టి. నరసింహరాజు తెలిపిన వివరాల ప్రకారం. చింతల్ ప్రాంతానికి చెందిన మహిళ తన 3 తులాల బంగారు గొలుసు పోయిందని బాలనగర్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. చింతల్ ప్రాంతానికి చెందిన మహిళ తన కుమారుడిని వైద్య పరీక్షల నిమిత్తం కూకట్‌పల్లిలోని ఓ దయాగ్నస్టిక్ సెంటర్‌కు ఈ నెల 30న తీసుకువచ్చారు. వైద్య పరిక్షలు చేసే క్రమంలో తన కుమారుడు మెడలోని బంగారు గొలుసును తీసి తన తల్లికి ఇవ్వగా తిరిగి ఇంటికి వెళ్తున్న క్రమంలో కూకట్‌పల్లి ఐడిపిఎల్ ఫ్యాక్టరీ సమీపంలోని హోటల్ వద్ద భోజనం చేయడానికి కారు దిగారు. భోజనం చేసిన తర్వాత ఇంటికి వెళ్లే దారిలో చూసుకోగా ఆ బంగారు గొలుసు కనిపించకపోవడంతో పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు అందిన వెంటనే బాలానగర్ క్రైమ్ టీం సాంకేతికత సాయంతో గంటల వ్యవధిలోనే గుర్తించి శనివారం తిరిగి బంగారు చైన్ ను అప్పగించారు. పోయిందనుకున్న తన బంగారు గొలుసు అతి తక్కువ సమయంలోనే వెతికి పట్టుకున్న బాలానగర్ పోలీసులకు అభినందనలు తెలిపారు.

## మున్సిపల్ ఎన్నికలలో ఎన్నికలలో బిఆర్ఎస్ అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేయాలి...







**జనగామ జనవరి 31.(అఖండభూమి న్యూస్):** ఫిబ్రవరి 11న జరగనున్న మున్సిపల్ ఎన్నికలలో జనగామ జిల్లా కేంద్రంలోని మున్సిపాలిటీలో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థుల విజయమే లక్ష్యంగా పార్టీ శ్రేణులు పనిచేయాలని జనగామ మున్సిపల్ ఎన్నికల ఇంచార్జి క్యామ మల్లేశం పార్టీ శ్రేణులకు దశాదిశా నిర్దేశం చేశారు. శనివారం నాడు జిల్లా కార్యాలయంలో జనగామ మున్సిపాలిటీ బీఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వరరెడ్డితో కలిసి మాట్లాడుతూ జనగామ మున్సిపల్ కార్యాలయం పై బిఆర్ఎస్ జండా ఎగరవేసేందుకు పార్టీ శ్రేణులు సన్నద్ధం కావాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా వైఫల్యం చెందిందని ఆరోపించారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం గులాబీ దళం ప్రజాక్షేత్రంలోకి వెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభ్యర్థులు, తదితరులు పాల్గొన్నారు...